జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 14 జూలై 2025 | సంపుటి: 18 | సంచిక: 128 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , ఆషాఢ మాసము , ఉత్తరాయణము , గ్రీష్మ ఋతువు , సూర్యోదయం : 05:59 AM , సూర్యాస్తమయం : 06:51 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు నలుగురు నామినేట్

**నామినేట్ చేసిన రాష్ట్రపతి ద్రౌపదిముర్ము**

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము మాజీ విదేశాంగ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్ శ్రింగ్లా, ప్రముఖ న్యాయవాది ఉజ్వల్ నికంతో సహా నలుగురిని రాజ్యసభకు నామినేట్ చేశారు. ఈ

మిగతా1 2లో..

## నేడు వ్యోమగాములు భూమికి తిరుగు పయనం

యాక్సియం-4 మిషన్‌లో భాగంగా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా, మరో ముగ్గురు వ్యోమగాములు ఈనెల 14న భూమికి తిరుగు పయనం కానున్నారు. ఈ నెల 15న కాలిఫోర్నియా తీరంలో వ్యోమగాముల క్రూ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ ల్యాండ్ కానుంది. వెంటనే వ్యోమగాములను ఏడు రోజుల పాటు క్వారంటైన్‌కు తరలించనున్నట్లు

మిగతా 2లో..

# విలక్షణ నటుడు కోటా కన్నుమూత



- ప్రేక్షకుల హృదయాల్లో చెదరని 'కోట'..
- సినీ పరిశ్రమలో మరో విషాదం..
- 750 కు పైగా చిత్రాల్లో నటించిన కోటా
- గత నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణం
- రాజకీయాల్లోనూ కోటా చెరగని ముద్ర..
- కోటా శ్రీనివాస్ మృతికి సంతాపం

తెలుగు చలన చిత్ర పరిశ్రమలో మరో విషాదం నెలకొంది. ప్రముఖ సీనియర్ నటుడు కోటా శ్రీనివాసరావు (83) ఆదివారం తెల్లవారుజామున కన్నుమూశారు. గత కొన్నిరోజులుగా తీవ్ర అస్వస్థత తో భాధపడుతున్న ఆయన ఫిల్మ్ నగర్లోని తన స్వగృహంలో మరణించారు. వయసు మీద పడటంతో నడవలేని స్థితిలో ఉన్నా రెండేళ్ళ క్రితం వరకూ సినిమాల్లో నటించారు. ఆయనా చివరి సినిమా 2023లో రిలీజైన 'సువర్ణ సుందరి'.గత నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో ఎన్నో విలక్షణ పాత్రలను పోషించారు కోటా శ్రీనివాసరావు. 750 కు పైగా చిత్రాల్లో నటించారు. కోట మృతిలో చిత్ర పరిశ్రమలో విషాదం నెలకొంది. ఆయన మృతిపై సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నేతలు కూడా సంతాపం వ్యక్తం చేస్తున్నారు.కోట శ్రీనివాసరావు ఉమ్మడి కృష్ణా జిల్లా కృష్ణాజిల్లా కంకిపాడులో 1942 జూలై 10 న జన్మించారు. కోటా శ్రీనివాస్ తండ్రి సీతారామాంజనేయులు డాక్టర్. తండ్రిలా డాక్టర్ కావాలని చిన్నతనంలో అనుకున్నా.. చదువుకునే రోజుల్లో నాటక రంగంలో అడుగు పెట్టారు. దీంతో ఆయనకు నటనపై ఆసక్తి పెరిగి.. డిగ్రీ తర్వాత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఉద్యోగం వచ్చినా నటననే వృత్తిగా చేసుకున్నారు. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళం సినిమాల్లో నటించారు.



కోట శ్రీనివాసరావుది తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేకమైన శకం అని చెప్పవచ్చు. ఆయన ఎంచుకున్న పాత్రలో నటించేవారు కాదు జీవించేవారు అని చెప్పడంతో ఎటువంటి అతిశయోక్తి లేదు. అహనా పెళ్ళంట లో పిసినారిగా, గణేష్ సినిమాలో రాజకీయ వేత్తగా ఇలా ఏ పాత్రలో నైనా తనదైనశైలితో నటించేవారు. అవును ఆయన నటనలో పండించిన హాస్యం, ప్రదర్శించిన విలనిజం

మిగతా 2 లో..

## అంగరంగ వైభవంగా సికింద్రాబాద్ బోనాల ఉత్సవాలు

### పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి

సికింద్రాబాద్ బోనాల జాతర అట్టహాసంగా జరుగుతోంది. భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఈ సందర్భంగా ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకున్నారు. ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారికి రేవంత్ పట్టువస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించుకున్న సీఎం ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రి కొండా సురేఖ అమ్మవారికి బోనం సమర్పించారు. ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ తల్లిని కోరుకున్నట్లు సీఎం తెలిపారు. సీఎంతో పాటు పలువురు ప్రముఖులు అమ్మవారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బంగారు దత్తాత్రేయతోపాటు పలువురు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. లష్కర్ బోనాల సందర్భంగా ఇప్పటికే ఆలయ పరిసరాలు భక్తులతో కిటికటలాడు తున్నాయి. ఆషాడమాసంలో జరిగే బోనాల జాతరకు చాలా ప్రత్యకత ఉంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు ఉ ట్టిపడే ఈ పండుగ సందర్భంగా జరుపుకుంటు న్నారు. ఈ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయానికి 200 ఏళ్ల చరిత్ర ఉంది. తెలంగాణ వచ్చిన తర్వాత ప్రభుత్వం ఈ జాతరను ప్రతిష్టాత్మకంగా తీసుకుని వైభవంగా నిర్వహిస్తోంది. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి బోనాల జాతర ఘనంగా ప్రారంభమయ్యే సందర్భంగా అమ్మవారికి తెల్లవారుజామునే మహా మంగళ హారతి ఇచ్చారు. అమ్మవారిని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు దర్శించుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు, తొలి బోనం సమర్పించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## లండన్‌లో మరో ఘోర విమాన ప్రమాదం

### టేకాఫ్ అయిన కొద్దిసేపటికే ప్రమాదం

అహ్మదాబాద్ విమాన ప్రమాద దుర్ఘటన మరవక ముందే.. మరో ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదం లండన్‌లో చోటు చేసుకుంది. లండన్‌లోని సౌత్ఎండ్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం కుప్పకూలింది. ఎయిర్‌పోర్ట్ నుంచి టేకాఫ్ అయిన కాసేపటికే బీ200 అనే విమానం కూలిపోయింది. విమానం కూలిన వెంటనే పెద్ద ఎత్తున పేలుడు, మంటలు సంభవించాయి. ఈ ప్రమాదంలో ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో, ఎన్ని మంది గాయపడ్డారో ఇంకా తెలియరాలేదు.



## విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి

మిగతా 12 లో..

## ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు..



# ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు..

### నిరసనగా జాగృతి నాయకులు ఆగ్రహం

### తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి

### గాల్లోకి కాల్పులు జరిపిన గన్‌మెన్



ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న) కార్యాలయంపై దాడి జరిగింది. జాగృతి కార్యకర్తలు మేడిపల్లిలోని తీన్మార్ మల్లన్న కార్యాలయంపై శనివారం దాడి చేశారు. బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి నాయకులు దాడి చేశారు. ఈ క్రమంలో మల్లన్న గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్లు కాల్పులు జరిపారు.. జాగృతి కార్యకర్తల దాడిలో మల్లన్న ఆఫీసులో ఫర్నిచర్ ధ్వంసం అయింది. మాజీ కార్పొరేటర్ల ఆధ్వర్యంలో దాడి జరిగినట్లు పేర్కొంటున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలను బయటకు పంపిస్తున్నారు. అయితే.. జాగృతి నేతల దాడి సమయంలో మల్లన్న ఆఫీస్ లోనే ఉ న్నారు.కాగా.. శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో మల్లన్న కవితపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.. బీసీ రిజర్వేషన్ల ఆర్డినెన్స్‌తో కవితకు

మిగతా 12 లో..

## మాన ప్రమాదంపై ప్రాథమిక రిపోర్ట్ విడుదలపై దుమారం

### రిపోర్ట్‌పై పైలట్ల సంఘం అభ్యంతరం

జూన్ 12న జరిగిన అహ్మదాబాద్ ప్రమాదంపై ప్రాథమిక నివేదిక వచ్చింది. విచారణ నివేదిక ప్రకారం, టేకాఫ్ తర్వాత రెండు ఇంజిన్‌ల ఫ్యూయల్ కంట్రోల్ స్విచ్‌లు రన్ నుంచి కటాఫ్ స్థితికి చేరుకోవడంతో, ఇంజిన్‌లకు ఇంధన సరఫరా ఆగిపోయింది. దీంతో రెండు ఇంజిన్లు సెకన్ వ్యవధిలో ఆగిపోవడంతో విమానం కూలిపోయిందని నివేదిక

మిగతా 2 లో..

## భారత్‌లో మరో 'బ్రహ్మోస్' పరీక్షా కేంద్రం

**రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడి**

లఖ్‌నవూలో కొత్తగా ఏర్పాటైన బ్రహ్మోస్ ఏరోస్పేస్ పరీక్షా కేంద్రంతో రక్షణ రంగంలో భారత్ ఆత్మ నిర్భరత మరింత బలోపేతం అవుతుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. దాని వల్ల ఎంతో మందికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. ఆదివారం లఖ్‌నవూలోని నేషనల్ పీజీ కాలేజీలో ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత కాంగ్రెస్ సీనియర్ నేత చంద్రభాను గుప్తా విగ్రహాన్ని, స్మారక పోస్టల్ స్టాంపును

మిగతా 12 లో..

**నేడు తెలంగాణ ప్రభుత్వం కొత్తగా 3,58,187 రేషన్‌కార్డులను జారీ చేయనుంది. వాటి ద్వారా కొత్తగా 11,11,223 మందికి లబ్ధి చేకూరుతుంది. పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యులు 4,41,851 మందిని సైతం చేరుస్తున్నాం. దాంతో కొత్తగా 15,53,074 మందికి ఆహార భద్రత కింద రేషన్ ప్రయోజనం కలుగుతుంది. మొదటిదశగా నారాయణపేట జిల్లాలో నిర్వహించిన సభ ద్వారా 2 లక్షల 3 వేల కొత్త కార్డులు మంజూరుచేశాం. ఆ కార్డుల జారీతో కొత్తగా 5,90,488 మందికి లబ్ధి చేకూరింది. పాతకార్డుల్లో కొత్తగా 6,39,784 మందిని చేర్చడంతో మొత్తం 12,30,272 మంది కొత్తగా రేషన్ ప్రయోజనాలు పొందుతున్నారు.**

## నేడు కొత్త రేషన్ కార్డుల

# పంపిణీ

- రాష్ట్రంలో 95.56 లక్షలకు చేరిన రేషన్ కార్డులు
- 3.09 కోట్ల మంది లబ్ధిదారులు
- తిరుమలగిరిలో పంపిణీ చేయనున్న సీఎం



ఎన్నో ఎళ్ల ఎదురు చూపులు తీరినట్లే. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అర్హులైన ప్రతి ఒక్కరికీ తెల్ల రేషన్ కార్డ్ ఇస్తామని చెప్పిన విషయం అందరికీ తెలిసిందే. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలలుగా రేషన్ కార్డులను అర్హులైన పేదలకు అందిస్తుంది. అయితే ఈ రేషన్ కార్డు ప్రక్రియ ఈ నెలతో గడువు ముగుస్తుందని ప్రచారం జరుగుతోంది. అయితే దీనిపై స్పందించడం మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి కొత్త రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందన్నారు. శుక్రవారం తిరుమలగిరి నందు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతన రేషన్ కార్డులు పంపిణీ చేయనున్నారు. 5 లక్షల కార్డులు నూతనంగా ఇవ్వబోతున్నామని, అదనంగా కుటుంబ సభ్యులను రేషన్ కార్డులలో చేర్చుతున్నామని తెలిపారు. దీంతో తెలంగాణలో రేషన్ కార్డుల సంఖ్య 94.72 లక్షలకు చేరనుందని అన్నారు. 13000 కోట్ల రూపాయల ద్వారా 3.10 కోట్ల మందికి 6 కేజీల

మిగతా 2 లో..

# సంపాదకీయం

## సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి

ఇరు రాష్ట్రాల మధ్య నదీజలాల విషయంలో స్పష్టమైన అవగాహనకు రావాల్సి ఉంది. నదీజలాలు ఏటా సముద్రంలో కలుస్తున్నాయి. వాటిని సద్వినియోగం చేసుకునేందుకు ఉమ్మడిగా ప్రాజెక్టుకులను నిర్మించుకోవడం, నిర్వహించుకోవడం అవసరం.అలాగే వాన నీటిని ఒడిసి పట్టుకోవడంలో ఇరు ప్రభుత్వాలు శ్రద్ధ చూపాలి. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు వాననీటిని వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రణాళికలు సిద్దంచేయాలి. ఇటీవల కృష్ణా,గోదావరి బోర్డుల్లో పరస్పర ఫిర్యాదులతో నీటి పంచాయితీలను కొనసాగించారు. తాజాగా బనకచర్ల పేరుతో పంచాయితీ మొదలయ్యింది. ఇలా ఎవరిక వారు కాకుండా, కలసి నదీజలాల సద్వినియోగంపై ఇరు రాష్ట్రాలు చర్చించాలి. ఉమ్మడి ప్రయోజనాలు ఆశించాలి. పరస్పర నిందలతో లాభం లేదని గుర్తించాలి కృష్ణ, గోదావరిల నుంచిచుక్కనీరు సముద్రంలో కలవకుండా చూసుకోవాలి. అంతేత్ప రాజకీయప్రయోజనాల కోసం పరస్పరం దుమ్మెత్తి పోసుకోవడం తగదు. ఇది వాంఛనీయం కూడా కాదు. ఇటీవల మరోమారు తెలుగు రాష్ట్రాల సిఎంలు కూర్చుని విభజన సమస్యలను ప్రస్తావించారు. పరస్పర అవగాహనతో ముందుకు పోతామని ప్రకటించారు. అదే సందర్భంలో జలవనరుల విసయంలో పరస్పర అవగాహన అవసరం. సున్నితమైన సాగునీటి ప్రాజెక్టుల విషయంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సుహృద్భావం ఉండాలే తప్ప రెచ్చగొట్టే విధానాలు సరికాదు. విపక్షాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకునే పరిస్థితి రాకుండా చూడాలి. ఉభయ ప్రభుత్వాలు వీలున్నంత త్వరగా సామరస్యంగా జల వివాదాలను పరిష్కరించుకుని ఇటు రాయలసీమ అటు తెలంగాణలోని కరువు ప్రాంతాలకు నీటిని తరలించే ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి. ఇందులో ప్రదానంగా గోదావరి, కృష్ణాల నుంచి వృధాగా సముద్రంలో కలుస్తున్న నీటిని వినియోగించడంపై నిపుణులతో చర్చించాలి. విభజనకు ముందువరకు కలసి వున్న మనం ఇప్పుడు జగడాలు పడడం తగనిపనిగా పాలకులు,రాజకీయ పార్టీలు,నేతలు గుర్తించాలి. సమస్యలను ఎగదోసే రాజకీయ పార్టీల నేతల తీరును ఎండగట్టాలి. పొరుగు రాష్ట్రాలతో గొడవలు వద్దనుకుంటున్న ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు ఈ విషయంలో హుందాగానే ఉంటున్నందున సమిష్టిగా సమస్యలను పంచుకోవాలి. తెలంగాణ మంత్రులు కూడా సంయమనంతో సమస్యలను చర్చించాలి. ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో మన బంధాలు బలపడాలి. ప్రభుత్వాలు తమ వాటా నికర జలాలకు కట్టుబడి ఉంటూ, మిగులు జలాలను ఇచ్చిపుచ్చుకునే ధోరణిలో సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్ప భావోద్వేగాలు రెచ్చ గొట్టడం వాంఛనీయం కాదు. నిజానికి కృష్ణా,గోదావరి చివరి బేసిన్‌లో ఉన్నవి తెలుగు రాష్ట్రాలే. ఈ రెండు రాష్ట్రాలు ఈ నీటిని ఎలా ఉపయోగించుకోవాల అన్నది నిర్ణయించుకోవాలి. దీనిద్వారా ఇరు రాష్ట్రాల రైతాంగం బాగుపడుద్ది. సముద్రంలోకి నీరు వృధాగా పోకుండా ఉమ్మడిగా ప్రాజెక్టులను నిర్మించకునే అవకాశాలను పరిశీలించాలి. ఘర్షణల వల్ల నష్టపోయేది రెండు రాష్ట్రాల్లోని తెలుగు ప్రజలే అని గమనించాలి.కేంద్రం కూడా బోర్డులు ఏర్పాటు చేసినా ఫలితం కానరావడం లేదు. సమస్యలను పెద్దవిగా చేయకుండా పరిష్కరించే మార్గాలను చూపుతూ శాశ్వతంగా సమస్యలకు చెక్ పెట్టగలగాలి. ఆల్మట్టి,నారాయణపూర్ ప్రాజెక్టుల కారణంగా కృష్ణా నది కిందనున్న ప్రాజెక్టులకు ఇప్పటికే నీరు సక్రమంగా అందడం లేదు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ కర్ణాటక, మహారాష్ట్రలకు కేటాయించిన అదనపు జలాలను వారు వినియోగించుకుంటే ఉభయ తెలుగు రాష్ట్రాలకు మిగులు జలాలు కాదుకదా బచావత్ ట్రిబ్యునల్ కేటాయించిన నికర జలాలకు కూడా గ్యారంటీ ఉండదు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి కృష్ణాజలాల్లో తమ వాటాగా ఉన్న నికరజలాలకు గ్యారంటీని పొందడంతో పాటు బచావత్ ట్రిబ్యునల్ చెప్పిన పద్ధతిలో మిగులు జలాలను వినియోగించుకునే హక్కును తెలుగు రాష్ట్రాలు కాపాడు కోవాలి. ఇందుకోసం ముందుగా ఉభయ తెలుగు రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసం, అవగాహన ఉండాలి. ఇరు రాష్ట్రాలు ఉమ్మడిగా కేంద్ర పెత్తనాన్ని ఎదుర్కోవలసి ఉంది. ఎవరివాటాలను వారు వాడుకునే విధంగా నడుచుకోవాలి. వివాదాన్ని కేంద్రమే పరిష్కరించాలని కోరడమనేది శతృవుకు జుట్టు ఇచ్చినట్లు అవుతుంది. నీటి సమస్యలు భావోద్వేగాలను తీవ్రతరం చేయడం సరికాదు. అనేక సమస్యలను పరిష్కరించ లేని కేంద్రం ఇక జల వివాదాలను సరిదిద్దుతుందన్న నమ్మకం లేదు. అందువల్ల ఉన్న ఒప్పందాల మేరకు నడుచుకునే విధంగా తెలుగు రాష్ట్రాల సిఎంలు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలు కూర్చుని మాట్లాడి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలి. పోతిరెడ్డిపాడు నుంచి కిందకు పూర్తిస్థాయిలో నీరు రావాలంటే శ్రీశైలంలో 881 అడుగులు నీళ్లు ఉండాలి. శ్రీశైలంలో పూర్తి నీటి మట్టం 885 అడుగుల నీళ్లు ఉన్న రోజులు గత 20 ఏళ్లలో ఏడాదిలో 20 నుంచి 25 రోజులు కూడా లేవు. ఇలాంటి సమయంలో పోతిరెడ్డిపాడుకు పూర్తి స్థాయిలో నీటిని తీసుకెళ్లలేని పరిస్థితి. మరోవైపు పాలమూరు రంగారెడ్డి, డిండి ప్రాజెక్టు, కల్వకుర్తి సామర్థ్యం పెంచి 800 అడుగులలోపే నీటిని తీసుకునే వెసులుబాటు తెలంగాణకు ఉందంటున్నారు. 796 అడుగుల వద్దే తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. 800 అడుగుల్లోపు లోనే మాకు కేటాయించిన నీటిని వాడుకుంటే తప్పులేనప్పుడు.. 881 అడుగులు ఉంటే తప్ప నీళ్లు వాడుకోలేని పరిస్థితి మాకున్నప్పుడు.. మేం 800 అడుగుల వద్దే మాకు కేటాయించిన నీటిని తీసుకోవడంలో తప్పేముందని ఏపి అధికారులు ప్రశ్నిస్తున్నారు. నిజానికి ఈ విషయాలపై స్పష్టత రావాలి. అలాగే రాజకీయంగా మరిన్ని చర్చలు చేయాలి. ఈ క్రమంలో నదీ జలాల పంపిణీ, నీటి పారుదల ప్రాజెక్టుల నిర్వహణ విషయమై రెండు తెలుగు రాష్ట్రాల మధ్య మరింత లోతుగా చర్చలు సాగాలి. నిజానికి సమస్య ఎక్కడుందో ఆలోచించాలి. ప్రజలకు తాగునీరు, సాగు అవసరాలు, జల విద్యుత్తు, పారిశ్రామిక అవసరాలు... ఇలా నీటి వినియోగ ప్రాధాన్యతలు అంతర్జాతీయ సూత్రాలకు అనుగుణంగా నిర్ణయించబడి ఉన్నాయి. ఆయా నియమాలను పాటిస్తూ, ఏవైనా ప్రత్యేక పరిస్థితులు ఏర్పడితే సర్దుబాటు చేసుకొని పరస్పరంగీకారంతో ఉమ్మడి ప్రాజెక్టులను నిర్వహించుకోవాలి. అప్పుడు కృష్ణా, గోదావరుల్లో మనకు ఉన్నంత నీరును సద్వినియోగం చేసుకోవచ్చు.

## పార్లమెంటరీ ఇన్నింగ్స్ అద్భుతంగా సాగాలి

### రాజ్యసభకు ఎంపికైన నలుగురికి మోదీ శుభాకాంక్షలు

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నలుగురు ప్రముఖులను రాజ్యసభకు నామినేట్ చేశారు. గతంలో వారు చేసిన సేవలు.. వారికున్న అనుభవాన్ని దృష్టిలో వారిని ఎంపిక చేశారు. కసబ్ కేసు ప్రాసిక్యూటర్.. ఉజ్వల్ దేవరావ్ నిగమ్, కేరళకు చెందిన సామాజిక కార్యకర్త, విద్యావేత్త సదానందన్ మాస్టర్, మాజీ విదేశాంగ కార్యదర్శి.. హర్షవర్ధన్ ష్రింగ్లా, చరిత్రకారులు, రాజకీయ శాస్త్రవేత్త డా.మీనాక్షి జైన్.. రాష్ట్రపతి నామినేట్ చేసినవారిలో ఉన్నారు. గతంలో నామినేట్ చేసిన సభ్యుల పదవీ విరమణంతో మిగిలిపోయిన ఖాళీల భర్తీ సందర్భంగా వీరిని ఎంపిక చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80(1)(%ఖ%) ప్రకారం రాష్ట్రపతి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇక కొత్తగా రాజ్యసభకు నామినేట్ అయినవారికి మోదీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నలుగురి గురించి మోదీ ప్రత్యేక ట్వీట్లు చేశారు. న్యాయవాద వృత్తి పట్ల ఉజ్వల్ నికమ్ చూపిన ఆదర్శప్రాయమైన అంకితభావం, రాజ్యాంగ విలువల పట్ల అచంచలమైన నిబద్ధతను మోడీ ప్రశంసించారు. తన న్యాయవాద వృత్తిలో రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడంతో పాటు సాధారణ పౌరులకు అండగా నిలిచారని కొనియాడారు. ఆయన పార్లమెంటరీ ఇన్నింగ్స్ అద్భుతంగా సాగాలని ఆకాంక్షించారు.ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా సదానందన్ మాస్టర్ చేసిన కృషిని ఈ సందర్భంగా మోదీ అభినందించారు. అన్యాయానికి వ్యతిరేకంగా ఆయన ఎన్నో పోరాటాలు చేశారని గుర్తుచేసుకున్నారు. ధైర్యానికి ఆయన ప్రతిరూపం అని చెప్పారు. దేశాభివృద్ధికి ఆయన కొనసాగిస్తున్న స్ఫూర్తిని బెదిరింపులు అడ్డుకోలేకపోయాయన్నారు. రాజ్యసభకు ఎంపికైనందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.దౌత్యవేత్త, మేధావి వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా ప్రత్యేకతను చాటుకున్న వ్యక్తి హర్ష్ వర్ధన్ ష్రింగ్లా అంటూ మోదీ కొనియాడారు. ఎన్నో ఏళ్లుగా దేశ విదేశాంగ విధానానికి కీలక సాయం అందించారు. ఆయన ప్రత్యేక దృక్పథాలు పార్లమెంటరీ కార్యకలాపాలను బాగా మెరుగుపరుస్తాయని చెప్పారు.విద్యావేత్తగా, పరిశోధకురాలుగా, చరిత్రకారిణిగా తనకు తానుగా డాక్టర్ మీనాక్షి జైన్ ప్రత్యేకతను చాటుకున్నారని మోదీ. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ రంగాలలో ఆమె చేసిన కృషి విద్యారంగాన్ని సుసంపన్నం చేసిందన్నారు. ఆమెను రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉందన్నారు.



## నేడు కొత్త రేషన్ కార్డుల

# పంపిణీ

సన్నబియ్యం ఉచితంగా ఇచ్చి 95 లక్షల కుటుంబాలకు చెందిన పేదవారికి కడుపు నిండా అన్నం పెట్టి ఆకలి తీర్చడం, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం అనేవి మాకు చాలా సంతోషం, సంతృప్తిని ఇచ్చాయని పేర్కొన్నారు. ఇలాంటి పేదవారికి ఆహార భద్రత కల్పించే సంక్షేమ పథకాలు స్వతంత్ర భారతదేశంలోనే లేవని అన్నారు.గత పాలకులు 10 సంవత్సరాలలో ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు కూడా మంజూరు చేయలేదు. ఎన్నికలు ఉన్నప్పుడే రేషన్ కార్డులు విషయం తీసుకో వచ్చేవారు, కానీ ఇవ్వలేదు. కానీ మేము ప్రభుత్వంలోకి వచ్చాక 18 నెలలలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని, రేషన్ కార్డులు జారీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పాతకార్డుల్లో అదనంగా చేర్చిన సభ్యులు 6,39,784 మందని అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. మొత్తం 12,30,272 మంది రేషన్ అందుకుంటున్నారని ఆయన తెలిపారు. రెండోదశ ఈనెల 14వ తేదీ నుంచి లబ్ధిదారుల సంఖ్య 15,53,074 మందికి పెరగనుందని ఆయన వెల్లడించారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా, పారదర్శకతతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఇదని ఉత్తమ్ తెలిపారు. కొత్త రేషన్ కార్డుల జారీ, పేర్లను చేర్చడం వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.1150.68 కోట్ల ఆర్థిక భారం అదనంగా పడుతుందని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేయనుండటంతో లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పేరిట కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన లబ్ధిదారులకు ఆహార భద్రత -కొత్త రేషన్ కార్డులు అంటూ లేఖలను ముద్రించారు. ఇలా ఒక్కో లబ్ధిదారుడి పేరుతో ముద్రించిన లేఖలను ఈ నెల 15 నుంచి పంపిణీ చేయడానికి రంగం సిద్ధమైంది. పంపిణీ ప్రక్రియపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇంకా రాలేదు.రాష్ట్ర ప్రభుత్వం నూతన రేషన్ కార్డుల జారీ కోసం లబ్ధిదారుల నుంచి దరఖాస్తులను కులగణన, ప్రజాపాలన, మీ సేవ ద్వారా స్వీకరించింది. ప్రతి విభాగంలో లక్షల సంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి. నూతన సభ్యుల చేరికకోసం(మ్యూటేషన్స్) దరఖాస్తు చేసుకునేందుకు కూడా అవకాశం కల్పించారు. వీరందరికీ సీఎం పేరిట పంపిన లేఖలో లబ్ధిదారుల రేషన్‌కార్డు సంఖ్య, రేషన్ షాప్ నంబర్, కుటుంబ సభ్యుల సంఖ్య, అందించే బియ్యం పరిమాణం పేర్కొంటారు.



## విలక్షణ నటుడు కోటా

# కన్నుమూత


ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. విలన్ పాత్రల్లోనే లోనే హాస్యాన్ని పండించడంలో కోటా దిట్ట.కోటా శ్రీనివాసరావు భార్య రుక్మిణి.. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు సంతానం. కోటా శ్రీనివాస్ తనయుడు తండ్రి బాటలో సినిమాల్లో అడుగు పెట్టినా ..అదే సమయంలోనే ఒక యాక్సిడెంట్ లో ప్రాణాలు పోగొట్టుకున్నాడు. కొడుకు కోటా వెంకట ఆంజనేయ ప్రసాద్ అకాల మరణంతో ఆయన కుంగిపోయారు. కాగా కోటా తమ్ముడు శంకర్ రావు కూడా నటుడేకోటా శ్రీనివాస్ నటుడు మాత్రమే కాదు రాజకీయాల్లో కూడా అడుగు పెట్టారు. శ్రీనివాసరావు 1999 నుంచి 2004 వరకు విజయవాడ తూర్పు ఎమ్మెల్యేగా పనిచేశారు.కృష్ణాజిల్లా కంకిపాడులో 1942, జులై 10న జన్మించారు. బాల్యము నుండి కోటకు నాటకాలంటే చాలా ఆసక్తి. దీంతో చిన్న వయసు నుంచే నాటకాల్లో పాల్గొనేవారు. సినిమాలలో రాకముందు స్టేట్ బ్యాంకులో పనిచేసిన కోటా.. అదే సమయంలో నాటకాల్లో పాల్గొనేవారు. 1978 లొ ప్రాణం ఖరీదు సినిమాతో సినీ రంగ ప్రవేశం చేశారు. ఈ సినిమాతో ఆయనకు తొలి అవకాశాన్ని ఇచ్చారు దర్శక నిర్మాత క్రాంతి కుమార్. ప్రతిఘటన చిత్రంతో విలన్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నారు.నాలుగు దశాబ్దాల సినీప్రయాణంలో దాదాపు 750కి పైగా సినిమాల్లో నటించారు. ఎన్నో అవార్డులు సొంతం చేసుకున్నారు. తండ్రిగా, తాతగా, రాజకీయ నాయకుడిగా, విలన్ గా ఇలా ఎన్నో పాత్రలు పోషించి మెప్పించారు. తన నటనతో విలనిజానికి కొత్త అర్థం చెప్పారు కోట శ్రీనివాసరావు.సినీరంగంలోనే కాకుండా రాజకీయాల్లోనూ తనదైన ముద్ర వేశారు. మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ ఒత్తిడితో రాజకీయాల్లోకి వచ్చారు. స్వతహాగా వాజ్ పేయి అంటే చాలా ఇష్టం. 1990లో బీజేపీలో చేరి 1999లో విజయవాడ తూర్పు నియోజక వర్గం నుంచి శాసనసభకు ఎన్నికయ్యారు.ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఓటమి చవిచూసిన తర్వాత రాజకీయాల నుంచి విరమించుకుని మళ్లీ నటనలోనే కొనసాగారు. ఆ త్రవాత వందల సినిమాల్లో నటించి 2015లో అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మ శ్రీ పురస్కారాన్ని అందుకున్నారు. తన సినీ ప్రయాణంలో తొమ్మిది నంది పురస్కారాలు అందుకున్నారు. మరోవైపు టాలీవుడ్ విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు ఇక లేరన్న వార్తను టాలీవుడ్ ప్రముఖులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయనను కడసారి దర్శనం కోసం క్యూ కట్టారు. ఈ సందర్భంగా కోటా శ్రీనివాసరావుతో తమకుండే అనుబంధాలు, మధుర క్షణాలను మరోసారి గుర్తుకు తెచ్చుకుని ఎమోషనల్ అవుతున్నారు. ఆయన చూపించిన బాట గొప్పది. ఆయన నడిచొచ్చిన దారి ఎంతో మందికి స్ఫూర్తిదాయకం. ఇప్పుడు ఎవరిని కదిలించినా ఈ మాటలే..విలక్షణమైన నటనకు పరిపూర్ణమైన రూపం కోట అన్నది మెగాస్టార్ మాట. వారిద్దరూ కలిసి సినిమా ప్రయాణాన్ని ప్రాణం ఖరీదుతో మొదలుపెట్టారు. సెట్లో కోట ఉంటే చమత్కారాలకు కొదవ ఉండదన్నది చిరు మాట.కోట శ్రీనివాసరావు నటించిన ఆఖరి సినిమా హరిహరవీరమల్లు. ఆ సినిమా కోసమే ఆయన చివరి సారి గళం విప్పారు. ఆ సినిమాతోనే కాదు.. అంతకు ముందు కూడా చాలా సినిమాల్లో పవర్‌స్టార్‌తో కలిసి నటించారు కోట శ్రీనివాసరావు. పవన్ కల్యాణ్‌కి ఇష్టమైన నటుడు కోట. చెప్పాలనుకున్న విషయాన్ని నిర్భయంగా చెప్పడంలో కోట తర్వాతే ఎవరైనా అన్నది పవన్ కల్యాణ్ మాట.ఇండస్ట్రీలో పవన్ కల్యాణ్ ఫస్ట్ సినిమా నుంచే కాదు, వెంకటేష్ ఫస్ట్ సినిమా నుంచి కూడా అనుబంధాన్ని పెంచుకున్నారు కోట. కలియుగ పాండవుల నుంచి వెంకటేష్‌తో అనుబంధం ఉంది కోట శ్రీనివాసరావుకి. సురేష్ ప్రొడక్షన్స్ లో చాలా సినిమాల్లో నటించారు కోట. అలాంటి వెర్సటైల్ యాక్టర్ ఇవాళ లేకపోవడం తనకు వ్యక్తిగతంగా తీరని లోటంటారు వెంకటేష్. శత్రువు, గణేష్ ఆడవారి మాటలకు అర్థాలే వేరులే%ొ% ఇలా తమ కాంబినేషన్ గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే అన్నది విక్టరీ హీరో మాట.బాబాయ్ వెంకటేష్‌తో పాటు, అబ్బాయ్ రానా కూడా నివాళు లర్పించారు. సురేష్ ప్రొడక్షన్స్ తో కోటకున్న బంధం గురించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అటు దిల్‌రాజు కూడా తమ సంస్థతో కోట శ్రీనివాసరావు చేసిన సినిమాలను గుర్తుచేసుకున్నారు. వైవిధ్యమైన పాత్ర, సంక్లిష్టమైన కేరక్టర్ ఉందంటే చటుక్కున గుర్తుకొచ్చే పేర కోటదే అని మనసులోని మాటలను వ్యక్తం చేశారు దిల్‌రాజు.సిల్వర్ స్క్రీన్ మీద శ్రీకాంత్‌కి తండ్రి రోల్స్ చేసిన వారిలో ప్రేక్షకులకు బాగా గుర్తుండిపోయే పేరు కోట శ్రీనివాసరావు. రియల్ లైఫ్‌లో కోటని బాబాయ్ అని పిలుస్తారు శ్రీకాంత్. సీతారత్నంగారి అబ్బాయి నుంచి మొదలైన వారి ప్రస్థానాన్ని చెబుతూ ఎమోషనల్ అయ్యారు శ్రీకాంత్. 'బిగినింగ్ డేస్ నుంచి ఆయన దగ్గర నుంచి చాలా నేర్చుకున్నామన్నది శ్రీకాంత్ చెప్పిన మాట. ఆయన కొడుగ్గా చేయాలంటే చాలా చాలా ఛాలెంజింగ్‌గా అనిపించేదని, అయినా ఆయన దగ్గరుండి ప్రోత్సహించేవారన్నది ఆయనతో పని చేసిన ప్రతి ఒక్కరూ చెబుతున్న మాట.మనిషి ఉన్నప్పుడు నలుగురూ కలవడం, కనిపించడం వేరు. తిరిగి రాని లోకాలకు వెళ్లిన వ్యక్తి కోసం పదిమందీ అదేపనిగా తరలిరావడం వేరు. చంద్రబాబు నాయుడు, వెంకయ్యనాయుడులాంటి రాజకీయ ప్రముఖులే కాదు%ొ% అచ్చిరెడ్డి, సి.కల్యాణ్, శివాజీరాజాతో పాటు పలువురు సినీ ప్రముఖులు కడసారి చూపుల కోసం తరలి వచ్చారు.మానసిక కష్టాలను అధిగమించడానికి నటనను నమ్ముకున్న నటుడు కోట శ్రీనివాసరావు. తుది శ్వాస విడిచే వరకు నటించాలన్నదే ఆయన ధ్యేయం. ఎస్వీ రంగారావు తర్వాత అంతటి నటుడు కోట అన్నది త్రివిక్రమ్ మాట. కోట కనుమూయడంతో ఓ చరిత్ర ముగిసిందన్నది త్రివిక్రమ్ మాట. వ్యక్తిగతంగా కూడా అనుబంధం ఉన్న డైరక్టర్ త్రివిక్రమ్.తెలుగు సినిమాకు కోట సేవ ఎనలేనిది. శేఖర్ కమ్ములలాంటి యువ దర్శకులకు ఆయనంటే అమితమైన ఇష్టం. దర్శకనిర్మాతలకి ఇష్టమైన నటుడు ఆయన. తెలుగు సినిమా మనుగడకి తనవంతు సాయం చేయడానికి ముందుండే వ్యక్తి కోట అన్నది శేఖర్ కమ్ముల మాట.నిర్మాతల ఫేవరేట్ నటుడన్న మాటను శేఖర్ కమ్ముల మాత్రమే కాదు.. సి.కల్యాణ్ కూడా చెప్పారు. తన సినిమాలకు డబ్బులు తీసుకోకుండా పనిచేసిన నటుడు అంటూ భావోద్వేగానికి గురయ్యారు సి.కల్యాణ్. కోట శ్రీనివాసరావుతో పనిచేసిన వారే కాదు.. పనిచేయని వారు కూడా అనుబంధాన్ని పంచుకున్న సందర్భాలున్నాయి. నిలుచోలేకపోయినా.. కూర్చోనైనా, ఓపిక తెచ్చుకుని నటిస్తా.. ఓ కేరక్టర్ ఇవ్వు అంటూ తనతో పలు ఫంక్షన్లలో కోట చెప్పిన మాటలను గుర్తుచేసుకున్నారు అనిల్ రావిపూడి. డైరక్టర్‌గా చేయకపోయినా.. అసిస్టెంట్ డైరక్టర్‌గా ఆయనతో పనిచేసిన ఎక్స్‌పీరియన్స్ ని పంచుకున్నారు అనిల్.

కోట గురించి ఈ తరంవారే కాదు.. పాత తరం దర్శకులు కూడా చాలా విషయాలను పంచుకున్నారు. మద్రాసు నుంచి ఇండస్ట్రీ హైదరాబాద్‌కి షిఫ్ట్ అయిన కొత్తలో, దర్శకనిర్మాతలకు కోట సహకరించిన తీరు అద్భుతం అన్నది ఇండస్ట్రీలో మళ్లీ మళ్లీ వినిపించే మాట అని కోదండ రామిరెడ్డి అన్నారు. నవరసాలను అద్భుతంగా పలికించే నటుడు కోట. ఆయన ఎక్కడుంటే అక్కడ జోష్ ఉంటుంది. చుట్టూ ఉన్నవారందరూ సరదాగా ఉంటారు. నలుగురిలో ఉంటూనే.. నలుగురినీ గమనిస్తూ ఉంటారు. వారి వ్యావహారిక శైలిని అలవాటు చేసుకుంటారు. వాటిని కెమెరా ముందు అద్భుతంగా ఆవిష్కరిస్తారన్నది ఆయనతో పనిచేసిన దర్శకుల మాట అని రేలంగి నరసింహారావు అన్నారు. కోట గురించి చెప్పాలంటే రోజులు సరిపోవనే దర్శకుల సంఖ్యకూ కొదవలేదు. శివ సినిమాకు దర్శకత్వ శాఖలో పనిచేసిన శివ నాగేశ్వరరావు.. అప్పటి రోజులనే కాదు, ఆ తర్వాత కూడా ఆయనతో కొనసాగిన బంధాన్ని చెబుతుంటే, విన్నవారు కంటతడి పెట్టుకున్నారు. %-% శివనాగేశ్వరావు.

తెలుగు సినిమా ఇండస్ట్రీలో కోట శ్రీనివాసరావుకు ఉన్న ప్రత్యేకత గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రతి తెలుగు ఇంటికీ పరిచయం ఉన్న నటుడు కోట. ఆ మాటకొస్తే తెలుగే కాదు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ సినిమాల్లోనూ నటించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని గురించి సహనటులు ఆత్మీయంగా చాలా విషయాలే పంచుకున్నారు.

అహనా పెళ్లంట సినిమా చూడని తెలుగు వారు ఉండరన్నది రాజేంద్రప్రసాద్ ఇచ్చిన స్టేట్‌మెంట్. ఆ సినిమాతో మొదలైన తమ జర్నీ.. ఆ నలుగురు వరకూ కంటిన్యూ అయ్యిందని, సినిమాకు మించిన వ్యక్తిగత అనుబంధం తమ మధ్య ఉందని చెప్పారు రాజేంద్రప్రసాద్. కోట శ్రీనివాసరావుని మావా అని పిలవగల చనువున్న నటుడు రాజేంద్రప్రసాద్. అందరికీ సినిమా నటుడిగా కోట శ్రీనివాసరావు పరిచయం ఉంటే, తనకు నాటక రంగం నుంచే పరిచయం ఉందన్నారు తనికెళ్ల భరణి. కమిట్‌మెంట్, తపనతో నాటకాల్లోనూ, సినిమాల్లోనూ రాణించారని మెచ్చుకున్నారు.

కోట శ్రీనివాసరావు, బాబూ మోహన్ అనుబంధం గురించి ఎవరికీ ప్రత్యేకంచి చెప్పాల్సిన అవసరం లేదు. సిల్వర్ స్క్రీన్ మీద ఆరు పదుల సినిమాల్లో



నటించిన బంధం వారిది. సినిమాల్లోనే కాదు, బయట కూడా పాము %-% ముంగిస లాగా సరదాగా కౌంటర్లు వేసుకుంటూ ఉండేవారు ఇద్దరూ. ఒక తల్లి కడుపున పుట్టకపోయినా అన్నదమ్ములం మేం అంటారు బాబూ మోహన్. తన అగ్రజుడిని పోగొట్టుకుని విలవిలలాడుతున్నానన్నది ఆయన మాట. బాబూ మోహన్‌తోనే కాదు.. బ్రహ్మానందంతోనూ అంతటి అనుబంధమే ఉంది కోట శ్రీనివాసరావుకి. అరే.. ఒరేయ్ అనుకునే చనువు వారిది. నాలుగు దశాబ్దాలుగా రోజుకు 18 %-% 20 గంటలు కలిసి పనిచేసిన అన్యోన్యత వారిది. నటన ఉన్నంత కాలం కోట ఉంటారని, అలాంటి వ్యక్తిని కోల్పోవడం భారతదేశానికి, నటనా లోకానికి తీరని లోటంటారు బ్రహ్మానందం.

కోట సినిమాల గురించి తెలుగు నటులే కాదు%ొ% తెలుగులోకి రావాలనుకున్న నటులు కూడా చాలా తెలుసుకునేవారు. రచయిత, దర్శకులు రాసిన డైలాగుల్ని అలాగే చెప్పేయడం కోటకు ఎప్పుడూ అలవాటు లేదు. ప్రతి విషయాన్ని అర్థం చేసుకుని నటించే వారు కోట. తాను సినిమాల్లోకి రావడానికి ముందు కోట సినిమాలను చూశానని చెప్పారు ప్రకాష్‌రాజ్. పరభాషా నటుల మీద కోటకున్న అప్రోచ్ గురించి మాట్లాడారు ప్రకాష్‌రాజ్. ఎస్వీ రంగారావు, కైకాల సత్యనారాయణ తర్వాత ఆ స్థాయికి చేరిన నటుడు కోట అన్నది అందరూ చెప్పిన మాట. ఆయన్ని దగ్గర నుంచి చూసిన అనుభవం ఉన్న అలీ కూడా అదే మాటను చెబుతూ ఎమోషనల్ అయ్యారు. కోటతో తనకున్న రిలేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నది ఆలీ మాట. ఈ నెల 10న పుట్టినరోజు జరుపుకున్నారు కోట శ్రీనివాసరావు. పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పిన రెండు రోజులకే, ఇలా నివాళులు అర్పించాల్సి రావడం దురదృష్టకరమని భోరుమంటున్నారు సహ నటులు. రాజీవ్ కనకాల, కవితతో పాటు ఇంకా ఎందరెందరో ఆయన భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు.

కోట ఎవరినీ మెప్పించే ప్రయత్నం చేయలేదు. ఉన్నదున్నట్టుగా మాట్లాడేవారు. అలాగని ఆయన అందరివాడు కాకపోలేదు. భోళా మనిషిగా.. నిక్కచ్చిగల వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. తరాల మధ్య అంతరాన్ని తీర్చే వారధిగ నిలిచారు. కోట అంటే ఇప్పుడు మామూలు నటుడు కాదు.. నట విశ్వవిద్యాలయం. సినిమా ఇండస్ట్రీ ఉన్నన్నాళ్లు గుర్తుండిపోయే విలక్షణ నటనాలయం.

## రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు నలుగురు నామినేట్

మేరకు కేంద్రహోంశాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. ముంబయి ఉగ్రదాడుల కేసులో ఉగ్రవాది కసబ్‌కు ఉరిశిక్షపడేలా ప్రభుత్వం తరఫున ఉజ్వల్ నికం వాదనలు వినిపించారు. రాష్ట్రపతి నామినేట్ చేసిన మిగితా ఇద్దరిలో ప్రముఖ చరిత్రకారిణి మీనాక్షి జైన్, కేరళ ఉపాధ్యాయుడు సదానందన్ ఉన్నారు. ఆయా రంగాల్లో వారి సేవలను గుర్తించి రాష్ట్రపతి ఆ నలుగురిని పెద్దల సభలకు నామినేట్ చేశారు. కళలు, సాహిత్యం, ప్రజాసేవ సహా వివిధరంగాలకు చెందిన 12మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. వారిలో



నలుగురి పదవీకాలం ముగియటం వల్ల రాష్ట్రపతి ఆ స్థానాలను భర్తీ చేశారు. రాజ్యసభకు నామినేట్ అయిన నలుగురికీ మోదీ అభినందనలు తెలిపారు. "న్యాయ రంగం, రాజ్యాంగం పట్ల ఉజ్వల్ నికంకు ఉన్న అంకితభావం ఆదర్శప్రాయమైనది. ఆయన గొప్ప న్యాయవాది మాత్రమే కాదు, ముఖ్యమైన కేసులను వాదించడంలో ఆయన ముందు వరుసలో ఉంటారు" అని మోదీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. తన న్యాయ వృత్తిలో నికం ఎల్లప్పుడూ రాజ్యాంగ విలువలను బలోపేతం చేయడానికి విశేష కృషి చేశారన్నారు. రాష్ట్రపతి ఆయన్ని రాజ్యసభకు నామినేట్ చేయడం సంతోషంగా ఉందన్నారు.శ్రింగ్లా సహకారాన్ని మోదీ ప్రశంసించారు. ఆయన దౌత్యవేత్తగా, మేధావిగా వ్యూహాత్మక ఆలోచనాపరుడిగా రాణించారని మోదీ అన్నారు. "గత కొద్ది సంవత్సరాలుగా ఆయన భారతదేశ విదేశాంగ విధానానికి విశేష కృషి చేశారు. %+%20 అధ్యక్ష పదవికి కూడా దోహదపడ్డారు. ఆయన్ని రాజ్యసభకు నామినేట్ చేయడం ఆనందంగా ఉంది" అని మోదీ మరో పోస్ట్‌లో పేర్కొన్నారు.సదానందన్ మాస్టర్ ఉపాధ్యాయుడిగా, సామాజిక కార్యకర్తగా ఆయన ప్రయత్నాలు ప్రశంసనీయం అని మోదీ అన్నారు. యువత సాధికారత పట్ల ఆయనకు చాలా మక్కువ ఉందన్నారు.మీనాక్షి జైన్‌ను రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేయడం చాలా సంతోషకరమైన విషయం అని మోదీ అన్నారు. "ఆమె ఒక పండితురాలిగా, పరిశోధకురాలిగా, చరిత్రకారిణిగా తన ప్రత్యేకతను చాటుకున్నారు. విద్య, సాహిత్యం, చరిత్ర, రాజకీయ శాస్త్ర రంగాలలో ఆమె విశేష కృషి చేశారన్నారు. విద్యా రంగంలో ఆమె చేసిన కృషికి గానూ 2020లో పద్మశ్రీ అవార్డును అందుకున్నారన్నారు.భారత రాష్ట్రపతి రాజ్యసభకు 12 మంది సభ్యులను నామినేట్ చేసే అధికారం ఉంటుంది. కళలు, సాహిత్యం, సామాజిక సేవ వంటి రంగాలలో కృషి చేసిన వారిని ఈ స్థానాలకు నామినేట్ చేస్తారు.

## నేడు వ్యోమగాములు భూమికి తిరుగు పయనం

నాసా తెలిపింది. 18 రోజుల అంతరిక్ష యాత్రలో శుక్లా బృందం అనేక పరిశోధనలు జరిపింది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో వివిధ ప్రయోగాలు చేసిన భారత వ్యోమగామి శుభాంశు శుక్లా బృందం తిరుగు పయనం కానుంది. భారత కాలమానం ప్రకారం సోమవారం సాయంత్రం 4:35 గంటలకు అన్ డాకింగ్ ప్రక్రియ జరగనుందని నాసా తెలిపింది. పలు ఆర్బిటల్ ప్రక్రియల తర్వాత ఈనెల15 మధ్యాహ్నం 3 గంటలకు కాలిఫోర్నియాతీరంలో క్రూ డ్రాగన్ స్పేస్ క్రాఫ్ట్ దిగనుంది. శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియోస్కీ, టిబర్ కపులు అంతరిక్షంలో భారరహిత స్థితిని అనుభవించిన కారణంగా భూమిపైకి చేరగానే ఇక్కడి వాతావరణానికి వారి శరీరాలు అలవాటు పడేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఇస్రో పేర్కొంది. అందుకోసం వారంరోజులపాటు రిహాబిలిటేషన్ సెంటర్‌లో ఉంచనున్నట్లు తెలిపింది.

ఇస్రోకు చెందిన వైద్యాధికారులు వ్యోమగాముల ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను నిరంతరం పర్యవేక్షిస్తారని వివరించింది.ఐఎస్ఎస్‌లో శుక్లా మైక్రోఆల్గీ ప్రయోగంపై పని చేశారని యాక్జియం స్పేస్ సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. భవిష్యత్తులో దీర్ఘకాల అంతరిక్ష మిషన్ల కోసం ఆహారం, ఆక్సిజన్, బయో ఇంధనాలను అందించగలిగే నమూనాలను విస్తరించి, పొగు చేసినట్లు తెలిపింది. భూమి అవతల జీవనాన్ని సాగించడానికి మైక్రోఆల్గీ దోహదపడుతుందని వివరించింది. శుక్లా బృందం వాయేజర్ డిస్‌ప్లేస్ అధ్యయనం కూడా చేసినట్లు తెలిపింది. అంతరిక్ష యాత్ర వ్యోమగాముల కంటి కదలికలు, సమన్వయాన్ని ఎలా ప్రభావితం చేస్తుందో కూడా పరిశీలించింది. వ్యోమగాములు కక్ష్యలో తమ పరిసరాలను ఎలా గ్రహిస్తారు, అక్కడ ఎలా మనుగడ సాగిస్తారో కూడా అధ్యయనం చేసింది. ఇది దీర్ఘకాల మిషన్ల కోసం సహాయ పడడం సహా నివాస స్థలాలను రూపొందించడానికి కీలకమని యాక్జియం పేర్కొంది. సెరిబ్రల్ రక్త ప్రవాహంపైనా వ్యోమగాముల బృందం అధ్యయనం జరిపింది. అంతరిక్షంలో మైక్రోగ్రావిటీ, ఎక్కువ కార్బన్ డయాక్సైడ్ స్థాయిలు హృదయనాళ విధులను ఎలా ప్రభావితం చేస్తాయో పరిశోధించింది. ఇది తర్వాత అంతరిక్ష యాత్రకు వెళ్లేవారికి, భూమిపై రోగులకు కూడా ఉపయోగపడుతుందని యాక్జియం సంస్థ తెలిపింది.యాక్సియం-4 మిషన్ ద్వారా శుభాంశుతో పాటు పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్కీ-విస్నియోస్కీ, టిబర్ కపు ఫ్లోరిడాలోని కెన్నడీ అంతరిక్ష కేంద్రం నుంచి గతనెల 25న నింగిలోకి దూసుకెళ్లారు. 28 గంటల ప్రయాణం తర్వాత ఐఎస్ఎస్‌లో ప్రవేశించారు. 18 రోజులుగా ఐఎస్ఎస్‌లో ఉన్న శుభాంశు శుక్లా ఏకంగా 96.5 లక్షల కిలోమీటర్ల దూరం ప్రయాణించినట్లు యాక్సియం స్పేస్ వెల్లడించింది.

# బిఆర్ఎస్ సీనియర్ నేత మృతి

- అంతక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్ - పాడే మోసి వీడ్కోలు - చట్ల గజ్జయ్య మరణం తీరని లోటు




**బజార్ హత్నూర్ ప్రజాజ్యోతి 13 జూలై :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు తెలంగాణ ఉద్యమకారుడు చట్ల గజ్జయ్య ( 56) అనారోగ్యంతో శనివారం హైదరాబాద్ ప్రైవేట్ హాస్పిటల్లోచికిత్స పొందుతూ సాయంత్రం మృతి చెందారు. నాయకుని అంతక్రియలు ఆదివారం స్వగ్రామం బజార్హత్నూర్లో జరిగాయి. విషయం తెలుసుకున్న బోత్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్. ఎంపీ గోడం నగేష్. బజార్హత్నూరులో నిర్వహించిన ఆయన భౌతికకాయాన్ని సందర్శించి. ఈ సందర్భంగా పార్థివదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి. పాడే మోశారు. గజ్జయ్య కుటుంబ సభ్యులను అనిల్ జాదవ్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ సీనియర్ నేతగా కీలక పాత్ర పోషించారన్నారు. గజ్జయ్య గారితో వారికి ఉన్న అపూర్వ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. తమకోసం ఎంతగానో కష్టపడ్డ గజయ్య లేరన్న వార్త తనను ఎంతగానో కలిచి వేసిందన్నారు. పార్టీ తరఫున గజ్జయ్య కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. బోత్ నియోజకవర్గం నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుంది

- అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు
- ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తాం...
- విద్య, వైద్య రంగాల అభివృద్ధికి పెద్దపీట
- ప్రజలకు అందుబాటులో అధికార యంత్రాంగం
- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క





**దండేపల్లి, (మంచిర్యాల) ప్రజాజ్యోతి :** రాష్ట్రంలోని ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆదివారం జిల్లాలోని లక్సెట్టిపేట, దండేపల్లి మండలాల్లో పర్యటించారు. లక్సెట్టిపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 30 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని,గవర్నమెంట్ కాలేజ్ దండపల్లి మండలంలోని సోలార్ పవర్ ప్లాంట్ శంకుస్థాపన రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ, శాస్త్ర సాంకేతిక శాఖ మంత్రి దామోదర రాజనరసింహ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర అబ్కారీ-మద్యనిషేధ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి-జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్య తనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టిందని, ఇందులో భాగంగా లక్సెట్టిపేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధి, 1 కోటి రూపాయల సింగరేణి నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మండల కేంద్రంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి నూతన మెనూ ఖచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల నియామకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని తెలిపారు.

**ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ కృషి మరువలేనిది :** తెలంగాణా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గాను తాను ఆదిలాబాద్ జిల్లా నుండి చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రను విజయవంతం చేయడంలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు కృషి మరువలేనిదని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ విద్య, వైద్యం, ఉపాధి, సంక్షేమ రంగాల్లో అభివృద్ధి కోసం ఇందిరమ్మ ప్రజా పాలనలో అహర్నిశలు కృషి చేస్తున్నామని అన్నారు. మంచిర్యాల నియోజకవర్గంలో పాఠశాల, కళాశాల, ఆసుపత్రుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న మహిళా సాధికారత కోసం వడ్డీ లేని రుణాలు అందిస్తామని చెప్పారు. గడిచిన పది ఏళ్లలో టీఆరెస్ ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలను నిర్వీర్యం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని,ఇందు కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించామని అన్నారు.ఈ సభలో మంత్రులు జూపల్లి కృష్ణారావు,దామోదర రాజ నర్సింహా,శ్రీధర్ బాబులు పాల్గొని ఎమ్మెల్యే ప్రేం సాగర్ రావు విన్నపం మేరకు మంచిర్యాల నియోజకవర్గం అభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తామన్నారు.

# అంగరంగ వైభవంగా మహంకాళి బోనాల జాతర

- అమ్మవారికి ప్రత్యేక పూజలు - బోనాలు, పట్టు వస్త్రాలు సమర్పించుకున్న నాయకులు స్థానికులు





**కాగజ్ నగర్ రూరల్: జూలై 13(ప్రజాజ్యోతి) :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీలో ఉన్న మహంకాళి అమ్మవారి దేవాలయంలో ఈరోజు అమ్మవారి బోనాల జాతర సందర్భంగా మహంకాళి బోనాల కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ మల్లికా దంపతులు అమ్మవారికి మొదటి బోనం పట్టువస్త్రాలు సమర్పించారు అనంతరం స్థానిక ఎమ్మెల్యే పాల్వాయి హరిష్ బాబు పట్టు వస్త్రాలు బోనం సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండె విఠల్ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే కోనేరు కొనప్ప సతీమణి కోనేరు రమాదేవి మరియు జెడ్పి చెర్మెన్ కోనేరు కృష్ణా మరియు వారి కుటుంబ సభ్యులతో బోనం పట్టు వస్త్రాలు సమర్పించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు అనంతరం మున్సిపల్ కమిష్ నర్ రాజేందర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా జరిగిన అమ్మవారి బోనాల జాతరకు భక్తులు పెద్ద ఎత్తున వచ్చి అమ్మవారిని దర్శించుకొని బోనాలు మరియు మొక్కులు సమర్పించుకున్నారు. జాతర కమిటీ సభ్యులు భక్తులకు వారి సౌకర్యార్థం అవసరం అగు తగు ఏర్పాటు దగ్గర ఉండి చూసుకున్నారు ఈ కార్యక్రమంలో జాతర కమిటీ సభ్యులు ఓం ప్రకాష్, చింతల రాజుకుమారు వెంకటేష్ క్రిష్ణ వీరాస్వామి శివకుమార్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## అశోక్ నగర్ లో ఘణంగా పోచమ్మ తల్లి విగ్రహా ప్రతిష్టాపన

- హాజరైన ఆదిలాబాద్ ఎమ్మెల్యే




**ఆదిలాబాద్ బ్యూరో జులై 13, (ప్రజాజ్యోతి) :** బేల మండలం లోని అశోక్ నగర్ కాలనీలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్స వం కార్యక్రమాన్ని ఆదివారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలోఎమ్మెల్యే పాయ ల్ శంకర్ ముఖ్య అతిథిగా పా ల్గొని ఆలయంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. అనంత రం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకు ముం దు ఎమ్మెల్యేని కాలనీవాసులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ శ్రీ పోచ మ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలం తా సుఖ సంతోషాలతో, ఆ యురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. కాలనీ వాసుల కు, మండల ప్రజలకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉంటాన ని కాలనీలో అన్ని విధాలా అ భివృద్ధి చేసేందుకు తన వంతు గా కృషి చేస్తానని ఈ సందర్భం గా ఎమ్మెల్యే అన్నారు. ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షు లు ఇంద్రజిత్, నవీన్, మహేష్, గణేష్, రఘుపతి, కృష్ణ యాద వ్, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ ఎమ్మెల్యే భోజ్జు పటేల్ కలిసి వివాహ వేడుకలు పాల్గొన్న గజానంద్ నాయక్



**నార్నూర్ జూలై 13(ప్రజా జ్యోతి) :** జజూనియర్ కాలేజ్ లెక్చరర్ బాలాజీ కాంబ్లె , సమతా సైనిక్ దళ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దిగంబర్ కాంబ్లె సోదరుడు డాక్టర్ గౌతమ్ కాంబ్లె వివాహ వేడుకలో జరాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వేంకటస్వామి , ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ కలిసి సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ పాల్గొన్నారు. సందర్భంగా నూతన వధు వరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలో జకాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క, నియోజకవర్గం ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్, వక్ఫ్ బోర్డ్ మాజీ చైర్మన్ యునుస్ అక్బాన సెల్ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి చంద్రయ్య, ఝాడే ప్రజ్ఞ శీల్, మర్శకోలా తిరుపతి, షేక్ దాదే అలీ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లోఖండే దేవ్ రావ్, దళిత రత్న నర్సింగ్ మోరే డైరెక్టర్ కైలాష్, మాజీ ఎంపిటీసీలు కోలట్కార్ పరమేశ్వర్,రుక్మా బాయి, శివాజీ పటేల్, దిగంబర్ అధ్యక్షుడు వసంత్, దత్తారం, పెసా చైర్మన్ సికిందర్ మహమ్మద్, లోఖండే చంద్ర శేఖర్ మరియు బంధు మిత్రులు పాల్గొన్నారు.

## ఎస్సీ బాలుర వసతి గృహ విద్యార్థులకు ఏకరూప దుస్తులు మరియు పాఠ్య పుస్తకాలు పంపిణీ

### చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్ రూరల్: జూలై13 (ప్రజాజ్యోతి) :** కొమురం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని సందర్శించిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కాకుండా బాగా చదివి తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, ఏకరూప దుస్తులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డన్ తిరుపతి రెడ్డి, కిరణ్, సునీల్ రెడ్డి, వసతి గృహ సిబ్బంది పాల్గొన్నారు.

## సింగరేణి ప్రాంతంలోని వర్కింగ్ జర్నలిస్ట్లకు ఖాళీగా ఉన్న క్వాటర్లను కేటాయించాలి

- రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం అందజేసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**బెల్లంపల్లి, జూలై 13(ప్రజాజ్యోతి) :** సింగరేణి ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు ఆయా ప్రాంతాల్లో ఖాళీ గా ఉన్న సింగరేణి క్వార్టర్లను కేటాయించాలని కోరుతూ కార్మిక ,ఉపాధి కల్పనా, పరిశ్రమల, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి కి శనివారం రాత్రి టి డబ్ల్యూ జెఎఫ్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యూ జేఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మిట్టపల్లి మధు, గడ్డం సత్యగౌడ్లు మాట్లాడుతూ సింగరేణి ఏరియాలో వివిధ పత్రికలలో పనిచేయుచున్న జర్నలిస్టులు అద్దె నివాసాలలో జీవనాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాములో కొందరికి నివాస స్థలాలను కేటాయించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని, ప్రస్తుతం మళ్ళీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు ఆశలు చిగురించాయని అన్నారు. చాలామంది జర్నలిస్ట్లు ఎలాంటి వేతనము లేకుండా సింగరేణి సంస్థ, ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో నిరంతరము కృషి చేయుచున్నారని తెలిపారు. సింగరేణి ప్రాంతంలో చాలా కాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఆయా ఏరియాలో ఖాళీగా ఉన్న క్వార్టర్లను కేటాయించినట్లయితే వారి కుటుంబాలకు ఆర్థికంగా అద్దె భారం నుండి వారు విముక్తి చెందుతారని తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ విలేకరుల సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యాక్షుడు కామెర వెంకటస్వామి, కోశాధికారి సబ్బాని బాస్కర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుల షానగొండ శ్రీనాథ్, జాయింట్ సెక్రెటరీ లు సుమన్, సురేష్, సభ్యులు షతీష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

- ఇద్దరిపై కేసు నమోదు వాంకిడి ఎస్ఐ ప్రశాంత్



**వాంకిడి, జులై 13, (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర నుంచి కారులో అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని శనివారం రాత్రి వాంకిడి పోలీసులు పట్టుకు న్నారు. వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తెలిపిన వివరాల ప్రకారం.. రాత్రి వాంకిడి ఎస్ఐ ప్రశాంత్ తన పోలీస్ సిబ్బందితో పెట్రో లింగ్ నిర్వహిస్తున్న క్రమంలో మహారాష్ట్రలోని చంద్రపూర్ నుంచి కారులో ఆసిఫాబాద్ వైపు అనుమానాస్పదంగా వెళ్తుండగా వాంకిడి ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు కారును ఆపి తనిఖీ చేయగా మహారాష్ట్ర మద్యం లభ్యమైంది. రాయల్ స్టాక్ ఫుల్ బాటిల్ 72. ఓసీ 90 ఎంఎల్ 2000 బాటిల్ లు పట్టుకున్నారు.దాని విలువ సుమారు రూ.1 లక్ష 4 వేలు ఉంటుందని చెప్పారు. మద్యాన్ని స్వాధీనం చేసుకుని మహారాష్ట్ర గడ్చుందూర్ కు చెందిన సుదర్శన్. రాజేంద్ర పాపయ్య లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసిన ఖానాపూర్ ఎమ్మెల్యేబొజ్జు పటేల్ కుటుంబ సభ్యులు



**ఖానాపూర్ జూలై 13 (ప్రజాజ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు ద్రుపద బొజ్జు పటేల్ దంపతులు కుటుంబ సభ్యులతో ఉట్నూర్ మండల కేంద్రంలోని తన నివాసానికి విచ్చేసిన రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ని మర్యాదపూర్వకంగా కలిసారు. భవిష్యత్తులో ఖానాపూర్ నియోజకవర్గా నికి ప్రజా సంక్షేమ పథకాలకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

## బిసి రిజర్వేషన్లపై కేబినెట్ ఆమోదంపట్ల కాంగ్రెస్ శ్రేణుల పాలాభిషేకం



**ఖానాపూర్ జూలై 13 (ప్రజాజ్యోతి) :** బీసీలకు 42% రిజర్వేషన్ల అమలకు క్యాబినెట్ ఆమోదం పట్ల ఖానాపూర్ పట్టణంలో ఆదివారం ఎన్టీఆర్ చౌరస్తాలో కాంగ్రెస్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు ఖానాపూర్ శాసనసభ్యులు బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యంల ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో బీసీ సామాజిక వర్గాలకు 42% రిజర్వేషన్లను బీసీల సంక్షేమానికి దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల అంశంపై ఈ నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలో బిసి లకు పెద్ద పీట వేశరన్నారు ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ కావాలి సంతోష్, పార్టీ కార్యదర్శి షబ్బీర్ పాషా, పీ ఏసి ఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ మండల పట్టణ అధ్యక్షులు సలీమ్ ఖాన్, షౌకత్ పాషా, నాయకులూ శ్యామ్ మోహన్ రావ్, జన్నారపు శంకర్, మణిచరణ్, తారక్క కంటం రవి, మిర్జా బేగ్ శేషాద్రి, కొండ నారాయణ, సజ్జు, షారు, లాండేరి రమేష్, గౌర్రె గంగధర్, తదితరులు పాల్గొన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో లబ్ధి పొందుతున్న బీసీలంతా ఏకమై అధికార పార్టీకి పట్టం కట్టాలని ఈ సందర్భంగా కోరారు.

## పారిశుద్ధ్య కార్మికుని కుటుంబానికి అండగా నిలిచిన లచ్చవ్వ స్వచ్ఛంద సంస్థ



**కడెం, జులై 13 (ప్రజాజ్యోతి) :** ఇటీవల అనారోగ్యంతో మర ణించిన లింగాపూర్ గ్రామానికి చెందిన పారిశుద్ధ్య కార్మికుడు బండపెల్లి బుజ్జి బాబు కుటుంబాన్ని లచ్చవ్వ ఫౌండేషన్ చైర్మెన్ కుర్ర గంగాధర్(దజ్జుయా దవ్) పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు.బాదితకుటుంబానికి అండగా ఉంటామ ని, పిల్లల చదువులకు, ఇతర అవసరాలకు తమను సంప్ర దించాలని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫౌండె షన్ సభ్యులు దీపక్, గోపి, కిట్టు, నేదూరి రాజన్న, బొల్లేష్, మేషక్ తదితరులు పాల్గొన్నారు.

## అరువై ఏండ్ల వయసులో అపూర్వ కలయిక




**బోథ్, జూలై 13 (ప్రజా జ్యోతి) :** బోథ్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1982-84 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు ఆదివారం 45 సంవత్సరాల అనంతరం 60 సంవత్సరాల వయసులో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనాడు చదువుకున్న విద్యార్థులంతా ఒక్కచోట చేరి ఆ పాత మధురాలను నెమరు వేసుకున్నారు. ఒకరికొకరు అలింగణాలను చేసుకుని మంచి చెడులను తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నేడు 60 సంవత్సరాల వయసులో ఒక్క చోట చేరి ఇలా కలుసుకోవడం జీవితంలో మర్చిపోలేని మరపురాని మధురానుభూతిగా ఈ వయసులో మిగిలిపోతుందని హర్షాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ఆనాటి గురువులైన ఏ,నర్సింగ్ రెడ్డి 95, నర్సారెడ్డి (76), రమేష్ (72) లను ఆ కార్యక్రమానికి సాధారంగా ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ముఖ్యంగా ఆనాటి గురువులు మాట్లాడుతూ ఈ వయసులో మా సేవకు దక్కిన గొప్ప ప్రతిఫలమని ఇంతకంటే ఆనందం మరేది ఉండదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు భూమారెడ్డి, విజయ్,కాశీనాథ్, రమాకాంత్, దేవిదాస్,సదానందం, రమేష్, విలాస్,సునీల్, అనూరాధ, పద్మ, సునీత, ఎస్ ఎస్ ఖాన్,మహేంద్ర, శివాజీ, శంకర్ తదితరులుపాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై దాడి సరైంది కాదు..

– చట్టపరంగా వెళ్లాలి కానీ ఇలా దాడులు చేయడం ఏంటి..?
– దాడిని తీవ్రంగా ఖండించిన జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి



జడ్చర్ల : జూలై 13 (ప్రజా జ్యోతి) తెలంగాణలో మునుపెన్నడు ఇలాంటి రాజకీయ దాడుల సంస్కృతి లేకుండేనని తెలంగాణ జాగృతి పేరుతో కవిత అనుచరులు తీన్మార్ మల్లన్న పై కార్యాలయం పై దాడి చేసి నూతన సంస్కృతిని తెలంగాణ రాష్ట్రంలో ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పైన నేరుగా దాడి చేయడంతో పాటు ఆయన గాయపరచడం అక్కడా కార్యాలయంలో పలువురికి గాయాలు రక్తపు మరకలు పడడం తనను తీవ్రంగా కలచి వేసిందని రాజకీయపరంగా ఏమైనా ఉంటే చట్టపరంగా ముందుకెళ్లాలి గాని ఇలా దాడులు చేపట్టడం హేయమైన చర్య అని రాష్ట్రంలో లేని సంస్కృతిని తీసుకురావద్దని ఇలానే ప్రవర్తిస్తే తెలంగాణ ప్రజలు ఎవరు కూడా సహించరని జాగ్రత్తగా ఉండాలని జాగృతి కార్యకర్తలకు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి హెచ్చరించారు.

### గ్రామదేవ తల ఉత్సవాలు
## మొక్కులు తీర్చుకున్న బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి




నర్వ జులై 13 (ప్రజా జ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రంలో ఆదివారం గ్రామ దేవత కర్రెమ్మ. కంచమ్మ మైసమ్మల బోనాల పండగ ఉత్స వాళ్లు జరిగాయి,. ఈ ఉత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, తన కుటుంబ సభ్యులతో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా లక్ష్మీకాంతారెడ్డిని దళిత సంఘ నాయకులు డాక్టర్ కృష్ణయ్య, నరసింహులు,కురుమూర్తి, హనుమంతు. శాలువాతో ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు, గ్రామస్తులు గ్రామదేవతలకు నైవేద్యాలను ప్రసాదాల తో మొక్కులు తీర్చుకున్నారు,

## అంబేద్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి




నర్వ జులై 13( ప్రజా జ్యోతి ) అంబేద్కర్ ఆశయ సాధనకు మనమంతా కలిసికట్టుగా ఉండి ఆయన అడుగుజాడల్లో నడుద్దాం అని తెలంగాణ రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు, ఆదివారం ఆత్మకూరు మండలం గోపాల్పేట గ్రామములో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో తనతోపాటు విగ్రదాత దండు అయ్యప్ప పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు, నారాయణపేట జిల్లా నర్వ మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులుగా 15 ఏళ్లుగా కొనసాగిస్తూ ఇప్పటికీ ఉమ్మడి జిల్లాలో 70 గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు , విగ్రహ దాత దండు అయ్యప్ప అని అక్కడి నాయకులు తెలపడంతో మంత్రి వాకిటి శ్రీహరి దండు అయ్యప్పకు, గజమాలవేసి, అభినందించారు, అనంతరం కార్యక్రమాన్ని కొనసాగించారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఆ గ్రామంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారని ఎం ఎస్ పి నారాయణపేట జిల్లా అధ్యక్షులు గుడిసె వెంకటయ్య తెలిపారు, అంబేద్కర్ యువజన సంఘ నాయకులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### గ్రామదేవ తల ఉత్సవాలు
## మొక్కులు తీర్చుకున్న బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి




నర్వ జులై 13 (ప్రజా జ్యోతి ) నారాయణపేట జిల్లా నర్వ మండలం కేంద్రంలో ఆదివారం గ్రామ దేవత కర్రెమ్మ. కంచమ్మ మైసమ్మల బోనాల పండగ ఉత్స వాళ్లు జరిగాయి,. ఈ ఉత్సవాలలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, తన కుటుంబ సభ్యులతో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు, ఈ సందర్భంగా లక్ష్మీకాంతారెడ్డిని దళిత సంఘ నాయకులు డాక్టర్ కృష్ణయ్య, నరసింహులు, కురుమూర్తి, హనుమంతు. శాలువాతో ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు, గ్రామస్తులు గ్రామదేవతలకు నైవేద్యాలను ప్రసాదాల తో మొక్కులు తీర్చుకున్నారు,

## శ్రీశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం నూతన కమిటీ ఎన్నిక



మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజాజ్యోతి) జూన్ 13: ఆషాడ మాస బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని హనుమాన్ నగర్ కొత్త గంజిలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పోచమ్మహాదేవాలయ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పడాకుల రమేష్. కోశాధికారిగా మడుగు శివశంకర్ ను ఎన్నిక నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 15/ 7/2025 నాడు పోచమ్మ బోనాలు నిర్వహించడం జరుగుతుందని ఈ పోచమ్మ బోనాలు ఉదయం 6 గంటలకు అభిషేకం. 8 గంటలకు అలంకరణ విశేషా అర్చన మహా నైవేద్యం మంగళ హారతి సాయంత్రం నాలుగు గంటలకు అమ్మవారికి బోనాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా కేంద్రంలోని భక్తులు కాలనీవాసులు వివిధ గ్రామాల నుండి భక్తులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనిహా అమ్మవారి పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలుహా తీసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సభ్యులు ప్రధాన కార్యదర్శి మడుగు నాగరాజు. వెంకటేష్. చందు యాదవ్. వెంకటస్వామి. క్రిష్టయ్య. భూషణ్. దాసు.గౌరవ అధ్యక్షులు. తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



కల్వకుర్తి జులై 13 (ప్రజా జ్యోతి): కల్వకుర్తి మండల పరిధిలోని మార్చాల గ్రామానికి చెందిన అల్లాజమ్మ, చెన్నమ్మ ఇటీవలే అనారోగ్యంతో బాధపడుతూ చనిపోయారు ఈ విషయం గ్రామస్తుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మృతుల కుటుంబ సభ్యులను ఫోన్లో పరామర్శించారు అనంతరం తన వ్యక్తిగతంగా ఒక్కొక్క కుటుంబానికి 5000/- రూపాయల చొప్పున పదివేల రూపాయలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేతుల మీదుగా అందజేశారు ఈ కార్యక్రమంలో. మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు తలసాని కృష్ణారెడ్డి, మాజీ సర్పంచులు దేశం వెంకట్ రెడ్డి, కృష్ణయ్య, మాజీ ఎంపీటీసీ మల్లేష్, విజయ డైరీ చైర్మన్ కంకల శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ మదన్ మోహన్ రావు, మాజీ స్కూల్ చైర్మన్ వెంకటయ్య, మాజీ వార్డు సభ్యులు డొక్కా లింగం,నరేష్ గౌడ్, సత్యపాల్, గొడుగు శేఖర్, యూత్ అధ్యక్షులు కిషోర్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తిరుపతయ్య, విజయ్, రవి, రమేష్, గణేష్, బాలరాజ్,పురుషోత్తం, రామస్వామి, చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోట శ్రీనివాసరావుమృతి పట్ల బ్రాహ్మణ సంఘం సంతాపం



దేవరకద్ర జులై 13 ప్రజా జ్యోతి సినీ రంగ కళాకారుడు బ్రాహ్మణ సంఘం నాయకుడు బిజెపి నాయకుడు కోట శ్రీనివాసరావు ఆదివారం మృతి పట్ల బ్రాహ్మణ సంఘం నాయకులు సంతాపం ప్రకటించారు. సినీ రంగంలో ఒక మంచి నాయకుని కోల్పోవడం జరగడం చాలా దురదృష్టకరమని బ్రాహ్మణ సంఘం నాయకులు అన్నారు. ఆయన మృతి సినీ రంగానికి తీరని లోటు అని సంఘం నాయకులు అన్నారు. సంతానం తెలిపిన వారిలో ప్రాణేష్ చారి, సంజీవ చారి, కృష్ణాచారి శ్రీనివాస్ చారి బీమా చారి లక్ష్మీ కాంతారావు రాఘవేంద్ర చారి గురజాచారి ప్రహ్లాద చారి తదితరులు ఉన్నారు.

### ఆది శిలాక్షేత్రం
## మల్దకల్‌లో పవమాన హెూమం




మల్దకల్ జూలై 13(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం పవమాన హెూమం నిర్వహించారు.గట్టు మండలం చాగదోన గ్రామానికి చెందిన రాధాకిషన్ రావు,గురురాజు రావు ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చారణలతో శ్రీ పవమాన హెూమంను వేద పండితులు ప్రదీప్ నిర్వహించారు. అంతకుముందు శ్రీ తిమ్మప్ప స్వామికి,శ్రీ శేష దాసులకు ప్రత్యేక పూజలు, పంచామృతాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దీరేంద్ర దాస్, శశాంక దాస్, రమేష్, రవి, ముకుందరావు, సురేందర్ రావు కోయిలదిన్నె పురందరు రావు, అనిల్ కుమార్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంలో బాలిక సజీవ దహనం





మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జులై 13 (ప్రజా జ్యోతి): ప్రమాదవశాత్తు ఓ ఇంట్లో షార్ట్ సర్క్యూట్ తో అంధ బాలిక సజీవ దహనమైన ఘోర సంఘటన ఆదివారం మక్తల్ పట్టణ కేంద్రంలో చోటుచేసుకుంది. నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణ కేంద్రంలోని నందిని నగర్ కాలనీకి చెందిన కిష్టప్ప అనే వ్యక్తి ఇంట్లో ప్రమాదవశాత్తు వంట గదిలో హీటర్ ద్వారా షార్ట్ సర్క్యూట్ కావడంతో ఇంట్లో ఉన్న సామాన్లు మొత్తం అంటుకొని పెద్ద ఎత్తున మంటలతో పాటు దట్టమైన పొగ వ్యాపించడంతో ఇంట్లో ఒంటరిగా ఉన్న కళ్ళు కనిపించని,మతిస్థిమితం లేని అందురాలైన 13 సంవత్సరాల భానుప్రియ అనే బాలిక మంటల్లో చిక్కుకొని సజీవ దహనమైంది. అయితే ఇట్టి ప్రమాదం జరిగిన సమయంలో మృతురాలు భానుప్రియ తో పాటు అదే ఇంట్లో తన చెల్లెలు భవ్య శ్రీ, తమ్ముడు భాను ప్రసాద్,తన మేనత్త కొడుకు కూడా ఉన్నారు కానీ ఇంట్లో ప్రమాదం జరిగిందని గుర్తించి ఇంట్లో నుంచి వారు బయటకు వచ్చి పక్కనే రూమ్ లో ఉన్న మృతురాలు నానమ్మకు ఇంట్లో మంటలు పొగలు వస్తున్నాయని తెలియజేశారు. అయితే మూతురాలు భానుప్రియ అందురాలు కావడంతో ఇంట్లో జరిగిన ప్రమాదాన్ని గుర్తించలేకపోవడంతో మంటల్లో చిక్కుకొని పూర్తిగా కాలిపోయిందని స్థానికులు తెలిపారు. స్థానికుల సమాచారంతో ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి సహాయక చర్యలు చప్పటారు. మక్తల్ పట్టణంలోని నందిని నగర్ కాలనీకి చెందిన ఈసరి కిష్టప్ప,సుజాత దంపతులకు ఇద్దరు కూతురులు భానుప్రియ,భవ్యశ్రీ ,ఒక కుమారుడు భాను ప్రసాద్ అయితే అందురాలైన భానుప్రియను చిన్న కూతురు కొడుకుతో వదిలేసి భార్యభర్త ఇద్దరు రోజువారీగా పనులకు వెళ్ళిపోయారు. వెళ్లగా మృతురాలు భానుప్రియ ఉదయం నుండి అందరితో పాటు కలిసి ఆడుకుంటూ ఉంది మధ్యాహ్నం మూడు గంటల ప్రాంతంలో ఇంట్లో ప్రమాదవశాత్తు జరిగిన ప్రమాదాన్ని పసిగట్టి చెల్లెలు తమ్ముడు తన మేనత్త కొడుకు పరుగులు తీశారు. భానుప్రియకు మతిస్థిమితం,కళ్ళు కనిపించకపోవడంతో వంటగదిలో షార్ట్ సర్క్యూట్ ద్వారా జరిగిన ప్రమాదాన్ని పసికట్ట లేక దట్టమైన పొగ మంటల్లో సజీవ దహనం కావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. సమాచారం తెలుసుకున్న సీఐ రాంలాల్ రాథోడ్,ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి తన పోలీస్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

# సమాజ సేవలో ప్రతిఒక్కరూ భాగ్య స్వాములు కావాలి

– ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి
– విజయవంతంగా ముగిసిన ఉచిత కంటి వైద్య శిభిరం





కల్వకుర్తి జులై 13 (ప్రజా జ్యోతి): సమాజ సేవలో ప్రతి ఒక్కరు భాగ్య స్వాములు కావాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సికేఆర్ ఫంక్షన్‌లో గత తొమ్మిదిరోజులుగా నియోజకవర్గ నిరుపేదలకు నిర్విరామ సేవలు అందిస్తూ విజయవంతంగా ముగిసిందన్నారు. గతతొమ్మిది రోజులుగా 6000 మందికిపైగా శిబిరాన్ని సందర్శించారు4,400 పైగా ఉచిత కంటి పరీక్షల నిర్వహణ,3,000 మందికి ఉచిత కంటి అద్దాలు పంపిణీ,నిరుపేద కుటుంబాలకు చెందిన 153 మందికి విజయవంతంగా ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేశామన్నారు. ఐక్యత ఫౌండేషన్ శంకర నేత్రాలయ వారిచే సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గత సంవత్సర కాలంగా నియోజకవర్గంలో ఉచిత కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని...మొదటగా ఏర్పాటు చేసిన కంటి శిబిరానికి వచ్చిన ప్రజల స్పందన తెలుసుకొని నియోజకవర్గం వ్యాప్తంగా ఈ కంటి శస్త్ర చికిత్స శిబిరాల అవసరం చాలా ఉందని గమనించి మండలాల వారిగా చాలా మంది నిరుపేదలు ఆర్థిక సమస్యలతో కూడా కంటి ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని,వారికి పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తూ అవసరమైన వారికి ఉచిత అద్దాలు పంపిణీ చేస్తూ,నిరుపేదలకు ఉచిత కంటి శుక్లాల ఆపరేషన్లు చేస్తూ వారికి చూపుకి భరోసానిచ్చే విధంగ ముందుకు సాగుతున్నామని, కల్వకుర్తిలో ఏర్పాటు చేసినశిబిరానికి తొమ్మిది రోజులుగా మొత్తంగా 6000 మందికి పైగా హాజరయ్యరని,వీరిలో 4,400 పైగా కంటి పరీక్షలు నిర్వహించగా,3000 మందికి ఉచిత అద్దాలు పంపిణీ చేశామనీ, కంటి శుక్లాల సర్జరీకి 176 మంది సెలెక్ట్ అవ్వగా వారిలో 153 మంది కంటి శస్త్ర చికిత్సకు హాజరయ్యాని, వీరందరికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తయ్యాయని ఇంత పెద్ద ఎత్తున హాజరైన ప్రతి వ్యక్తికి దాదాపు కంటి సమస్యను తీర్చే ప్రయత్నం చేశామని,ఈ సేవలను ఇలాగే కొనసాగిస్తూ నియోజకవర్గంలోని మిగతా మండలాల్లో కూడా ఉచిత కంటి శిబిరాలు ఏర్పాటు చేసే ప్రయత్నం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు, నరేందర్ గౌడ్, యూసుఫ్, గణేష్, రఘు, యాదయ్య, కొండల్, శేఖర్, రమేష్ నాయక్, శ్రీపతి, రాఘవేందర్, నాగిళ్ల శివ, శ్రీను, కళ్యాణ్, మల్లేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు



మల్దకల్ జూలై13(ప్రజా జ్యోతి ప్రతినిధి): అఖిలభారత బ్రాహ్మణ మహా సంఘ గురు పురస్కారాలు ఈనెల 15వ,తారీఖున ఆంధ్ర ప్రదేశ్ లోని నరసారావు పేట లో జరుగుతాయని సంఘ నిర్వాహకులు తెలిపారు. ఇట్టి గురు పురస్కారానికి మల్దకల్ మండల కేంద్రానికి చెందిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రాహ్మణ ప్రధాన అర్చకులు సహస్రాధిక (1050) విగ్రహ ప్రతిష్టాపన రమేషాచారి ఎంపికైనట్లు రాష్ట్ర అధ్యక్షులు బ్రహ్మశ్రీ ఇంద్రకంటి ప్రసాద శర్మ సిద్ధాంతి,టెక్నికల్ డైరెక్టర్ బ్రహ్మశ్రీ లంకా ప్రసన్న కుమార్ లు తెలిపారు. ఈనెల 15న, నరసరావుపేటలోని కాసు కళ్యాణ మండపంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందని వారు తెలిపారు. పంచాంగం ఈనెల 13,14వ తేదీలో అఖిలభారత పంచాంగ కర్తల నిష్ణాతుల సమావేశం జరుగుతుందన్నారు. రమేషాచారి సన్మానం పట్ల దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు, ఈవో సత్య చంద్రారెడ్డి బ్రాహ్మణ సంఘం నాయకులు దీరేంద్ర దాస్,పట్వారి అరవిందరావు,రాఘవేంద్ర స్వామి మఠాధికారి మధుసూదనాచారి,మోహన్ రావు, భీమసేన చారి, భీమ్సేన్ రావు,మనూరు ప్రహ్లాద చారి, బాబురావు, వెంకోబరావు, ముకుందరావు, అశోక్, కైలాసరావు, చంద్రశేఖర రావు నాగరాజు శర్మ, చక్రధరచారి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఎస్సీ బాలుర హాస్టల్లో కనీస సౌకర్యాలు కరువు




- విద్యార్థులకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్ విద్యార్థులు
- హాస్టల్ వైపు కన్నెత్తి చూడని అధికార యంత్రాంగం..




**ఎల్కతుర్తి జులై 13 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎస్సి బాలుర హాస్టల్లో కనీస వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నమన్న హాస్టల్ విద్యార్థులు. హాస్టల్ మొత్తంలో 32 మంది విద్యార్థులు ఉన్నట్లు పేర్కొన్నారు. కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నామని చెప్పుకొచ్చారు,దాదాపు మూడు రోజులుగా వార్డెన్ విధులకు రాక విద్యార్థుల కనీస అవసరాలను పట్టించుకోక పోవడంతో విద్యార్థుల చదువులలో తీవ్ర అంతరాయం ఏర్పడుతుందని వేళకు పాఠశాలకు వెళ్లలేక పోతున్నామని హాస్టల్లో ఉన్న 8 టాయిలెట్సలో కేవలం ఒక్కటే పనిచేయడం మిగతావి పనిచేయకపోవడం బాత్రూంలు సరిగా లేక స్నానాలు చేయకపోవడం వల్ల పిల్లలకు చర్మ సంబంధమైన తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తున్నాయని హాస్టల్లో దోమలు కూడా విపరీతంగా పెరిగిపోతున్నాయని అసలే వర్షాకాలం సీజనల్ వ్యాధులు వచ్చే కాలం అయినందున సరైన బెడ్స్, పరుపులు, దుప్పట్లు లేనందున దోమలు కుట్టి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉందని తాము బెడ్స్ లేక క్రిందనే పడుకుంటున్నామని రాత్రి వేళల్లో విష పురుగులు, పాములు, తేళ్లు వస్తుండడం వల్ల చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఎస్సీ హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు యొక్క తీవ్ర ఆవేదనను తెలియజేశారు. హాస్టల్లో తనిఖీ చేయాల్సినటువంటి అధికారులు కనీసం హాస్టల్ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని హాస్టల్లో బాధ్యతలు నిర్వహించాల్సిన వార్డెన్స్ సరిగా పట్టించుకోవట్లేదు అని హాస్టల్లో ఉన్నటువంటి విద్యార్థులు తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి మాకు కావలసినటువంటి ఏర్పాట్లు చేసి మా యొక్క ఉజ్వల భవిష్యత్తుకు ఎటువంటి ఆటంకాలు రాకుండా చక్కని విద్యను నేర్చుకునే దిశగా మమ్ములను పట్టించుకుంటారని ఎస్సీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా నూతన కమిటీ ఎన్నిక



**హసన్ పర్తి, జూలై-13 (ప్రజాజ్యోతి) :** హసన్ పర్తి మండలంలోని జయగిరి గ్రామంలో కాంగ్రెస్ మహిళా శాఖ నూతన కమిటీని ఎన్నిక చేశారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశాల మేరకు గ్రామ అధ్యక్షుడు రామంచ ప్రభాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పల్లె దయాకర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జోరిక పూల మాట్లాడుతూ గ్రామ స్థాయిలో కాంగ్రెస్ మహిళా కమిటీలు, బూత్ కమిటీలు సక్రమంగా పనిచేస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం ఖాయమని, పార్టీ ప్రభుత్వం మహిళలకు ప్రాధాన్యం ఇచ్చే విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యకర్తలంతా సైనికుల్లా కృషి చేయాలన్నారు. తరువాత నూతన కమిటీని ప్రకటించారు. గ్రామ మహిళా కమిటీ అధ్యక్షురాలిగా ఏలిమి మమత, ఉపాధ్యక్షురాలిగా జనగాని సావిత్రి, ప్రధాన కార్యదర్శిగా రేనుకుంట్ల పద్మ, కార్యదర్శిగా తోపేల రమ్య, కోశాధికారిగా కొంగొంటి కల్పన, సహాయ కార్యదర్శిగా రేనుకుంట్ల సంపూర్ణ నియమితులయ్యారు. కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి రమాదేవి, పిట్టల లావణ్య, రుద్రారాపు ఐలకోరమ్మ బాధ్యతలు స్వీకరించారు. బూత్ లీడర్లుగా పల్లె కోమల, కొత్తకొండ సమత, రేనుకుంట్ల దీపిక ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు బత్తుల స్వాతి, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు ఆలేటీ కుమారస్వామి, ఉపాధ్యక్షుడు కసరబోయిన సుభాష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి జనగాం సంతోష్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు పిట్టల రాజ్ కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు రేనుకుంట్ల ప్రవీణ్, నేతలు తోపేల రమేష్, పోగుల రాజ్ దుర్గయ్య, దండబోయిన రవి, ఏమిలి పరుశురాములు, యాటకాల ఐలయ్య, ఏలిమి కుమారస్వామి, కొంగంటి రాజు, రేనుకుంట్ల అనిల్, పంజాల సాంబరాజు గౌడ్, పంజాల పరమేశ్వర్ గౌడ్, గీకురు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధిని ఆకాంక్షిస్తూ లోకకల్యాణార్థం

- ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో చండీయాగం - ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి



**ఎల్కతుర్తి జులై 13 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని వల్లభాపూర్ గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం ఆలయ అర్చకులు ధూప దీప నైవేద్య సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్య దర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ధూప దీప నైవేద్యం అర్చక సంఘం అధ్యక్షులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, అర్చక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టువంటి పంచకుండాత్మక చండి కుబేర పాశుపత యాగము హైదరాబాద్ తుల్జా భవన్ ధర్మశాల కాచిగూడ నందు ఈనెల స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఆషాడమాసం తేదీ 14, సోమవారం రోజు గణపతి పూజతో ప్రారంభమై తేది 16, బుధవారం మహా పూర్ణాహుతి తెలంగాణ ప్రభుత్వానికి వేదమహాదా ఆశీర్వచనం పండిత సత్కారం అన్నప్రసాద వితరణతో యాగం సంపూర్ణం అవుతుందనే ఈ విష యము గురించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యంత విశిష్టమైనటువంటి యాగాన్ని నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో దూప దీప నైవేద్య అర్చకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అందరు కూడా యాగ ప్రారంభం రోజు 14వ తారీకు చేరుకోవాలని తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని పాడిపంటలు సమృద్ధిగా ఉండి రాజ్య పరిపాలన సస్యశ్యామలంగా సాగాలని లోకకళ్యాణార్థం నిర్వహించేటువంటి యాగానికి హన్మకొండ జిల్లా అర్చకులు అందరూ హాజరు అవ్వాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం హన్మకొండ జిల్లా సహాయ కార్యదర్శి ఎల్కతుర్తి మండల అధ్యక్షులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు.

# కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై పోరాడుదాం

కే, గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి



**కొత్తగూడ జులై 13 ప్రజాజ్యోతి :** కామ్రేడ్ యాదగిరి యుగంధర్ సంతాప సభను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గూడూరు డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఇడంపాక శ్రీశైలం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకుల అధ్యక్షతన కొత్తగూడ మండలంలోని యుగేందర్ స్వగృహం వద్ద సంతాపసభను నిర్వహించడం జరిగింది, ఈ యొక్క సంతాప సభకు ముందు తన చిత్రపటానికి పువ్వులువేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించి కామ్రేడ్ యుగేందర్ కు వినమ్రంగ విప్లవ జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం ఈ యొక్క సంతాప సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కామ్రేడ్ కే,గోవర్ధన్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాట్లాడుతూ కామ్రేడ్ యాదగిరి యుగంధర్ తను చిన్న వయసు నుంచే విప్లవ కమ్యూనిస్టు భావజాలాన్ని అలవర్చుకొని క్రమంగా తను సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీలో కొనసాగుతున్న గోదావరి లోయ ప్రతిఘటన పోరాటంలో పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాలలో, రైతాంగ ఉద్యమాలలో, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, వరి కూలి రేట్లు, తునికాకు, తదితర ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం నిర్వహించి, రాజ్యం ప్రయోగించిన రాజ్య హింసలో భాగంగా అనేకమైన అక్రమ కేసులు, నిర్బంధాలు, నెలల తరబడి జైలు జీవితాలు గడిపిన గుండె నిబ్బరంతో మొండిగా దండిగా విప్లవోద్యమంలో తను చివరి శ్వాస వరకు విప్లవోద్యమంలో పనిచేసి అమరుడైన కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై నేడు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ ఉద్యమకారులను అణచి వేస్తు అక్రమంగా జైల్లో బంధిస్తూ ఎన్కౌంటర్లు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని అంతిమంగా కామ్రేడ్ యాదగిరి యుగంధర్ ఆశయ సాధనకై తుది కంఠం ఉన్న వరకు పోరాడుదామని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో అఖిలభారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య, మోకాళ్ళ మురళీకృష్ణ,నందగిరి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి చిన్న చంద్రన్న, పూనెం ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు. వజ్జ సారయ్య, బూర్కా వెంకటయ్య, ఆగబోయిన నరసక్క పిఓడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు, నాయి బ్రాహ్మణ సంఘం నోపా సభ్యులు లింగంపల్లి దయానంద్, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి మిడతపల్లి యాకయ్య, గుజ్జు దేవేందర్, ఎలకంటి రాజేందర్ లు పాల్గొని ప్రసంగించారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయకేతనం ఎగుర వెయ్యాలి

మాజీ ఎంపీపీ జినుగు అనిమీ రెడ్డి



**రాయపర్తి జులై 13 ప్రజాజ్యోతి :** సన్నూరు, వెంకటేశ్వర పెల్లి, జయరాం తండా, బాల నాయక తండా, బురహాన్ పెల్లి, గ్రామాలలో ఆదివారం బి ఆర్ ఎస్ పార్టీ సన్నాహక సమావేశాలు నిర్వహించారు.

రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు ఆది వారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం ఉమ్మడి సన్నూర్ గ్రామంలోరాబోయే స్థానిక సంస్థలఎన్నికల నిర్వహణ కొరకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసిన బీ ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ నాయకులు ఈ సన్నాహక సమావేశం సన్నూర్, వెంకటేశ్వరపల్లి, జయరాం తండా, బాలు నాయక్ తండా, బురహాన్ పల్లి గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు దిశగా అందరు కలిసి పనిచేయాలి అని పిలుపు ఇచ్చిన నాయకులు రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్దర్శి పూస మధు, ఎంపీటీసీ క్లస్టర్ ఇంచార్జి బద్దం వేణుగోపాల్ రెడ్డి, మండల పార్టీ నాయకులు గజావెల్లి ప్రసాద్, సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, చిలువేరు సాయి గౌడ్, గూబ అశోక్ స్థానిక నాయకులు అయిన గ్రామ పార్టీ అధ్యక్షులు



పోతుల కొమురుమళ్ళు, సుదగాని రంజిత్, గుగులోత్ రమేష్ తాజా మాజీ సర్పంచ్‌లు గూబ ఎల్లయ్య, నలా మాష సారయ్య, బానోత్ జగన్, పార్టీ ముఖ్య నాయకులు కుందూరు రమేష్ రెడ్డి, పయ్యాల కొమురమ్మళ్ళు, అల్లోజు వేణు, చిన్నపాక శ్రీను, పొన్నం కుమార్, కాయితోజు యాకమాచారీ, ఇంతల కుమార్, సంకినేని మల్లయ్య, పొన్నం సతీష్, సామ్రాట్, సురేష్, రాంబాబు, కొనుకటి రవి, సంతోష్,తదితరులు పాల్గొన్నారు.

# దివ్యంగా నాయకుల ఆధ్వర్యంలో ముష్కమల్ల సుధాకర్ కు ఘన సన్మానం



**వరంగల్ సిటీ, జూలై 13(ప్రజాజ్యోతి) :** మున్నూరు కాపు జిల్లా సంఘం నూతనంగా అధ్యక్షునిగా నగరంలోని 33 వ డివిజన్ కరీమాబాద్ కు చెందిన ముష్కమల్ల సుధాకర్ ఇటీవల ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం నగరంలోని వికలాంగుల సంక్షేమ సంఘం నాయకులు ముష్కమల్ల సుధాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గై సతీష్, కోశాధికారి బత్తిని రాజు, సలహాదారులు బైల గోపి, బందారి మహేందర్, నీలం రాజు మొదలగువారు పాల్గొన్నారు.

# వంగపహాడ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ పాలకులకు క్షీరాభిషేకం



**హసన్ పర్తి, జులై 13(ప్రజాజ్యోతి) :** రాష్ట్రంలోని స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన నేపథ్యంలో, శనివారం వర్ధన్నపేట నియోజకవర్గం హసన్ పర్తి మండలం వంగపహాడ్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పొన్నాల రఘు, డీసీపీ మాజీ డైరెక్టర్ పూలమానిల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మార్త రవీందర్, పీఎస్ఎ చైర్మన్ రాజేష్ గౌడ్, గ్రామ అధ్యక్షుడు నలబోలు రవీందర్, బూత్ కన్వీనర్లు ఇంజపూరి రాము, అరికెల లెనిన్, మొగిలిచర్ల నందం, వాసాల వంశీ, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు పోలాడు రామ్ రెడ్డి, ములకలపల్లి రాజు, గండు అశోక్ యాదవ్, మడూర్ కుమారస్వామి, ముస్కు రమేష్, కాంగ్రెస్ ఎస్ఎస్ఎల్ అధ్యక్షులు మందజీన్, సీనియర్ నాయకులు ఎండి ఆకు పాషా, మంద కుమార్ భాష, పైన కుమారస్వామి, పీఎస్ఎస్ డైరెక్టర్ గణేష్, చింతం కార్తీక్, ఉన్నల రాకేష్, మహారాశి చింటూ, ఆదర్శ, నాగరాజు, చంద్ర సేన తదితరులు పాల్గొన్నారు.

# మిత్రుడి కుటుంబానికి తోటి స్నేహితుల ఆదరణ



**హసన్ పర్తి,జూలై-13(ప్రజాజ్యోతి) :** హసన్ పర్తికి చెందిన పదవ తరగతి 1996-97 బ్యాచ్ విద్యార్థి పోరండ్ల వెంకటేశ్వర్లు ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అతని మృతి వార్త తెలిసి స్నేహితులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వెంకటేశ్వర్లుకు మద్దతుగా, ఆయన కుటుంబానికి అండగా ఉండాలని అదే బ్యాచ్‌కు చెందిన స్నేహితులు ముందుకొచ్చారు. వారు అందరు కలసి రూ.64,000 సేకరించి మిత్రుని కుమారుని పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి చెక్కు రూపంలో మృతుని కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమం ఆదివారం ఆయన నివాసంలో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చాతల్ల వేణుగోపాల్, ఇమ్మడి రాజేందర్, పెద్దమ్మ శ్రీనివాస్, ముప్పు అశోక్, సంపత్ కుమార్, పురుషోత్తం రెడ్డి, కనక స్వామి, వంగ శ్రీనివాస్, రజనీకాంత్, యుగంధర్, శీలం వంశీ, కుమారస్వామి, బతుకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరి చంద్రమోహన్‌కు జన్మదిన శుభాకాంక్షలు



**హసన్ పర్తి, జులై-13(ప్రజాజ్యోతి) :** తెలంగాణ ఉద్యమ నాయకుడు, హనుమకొండ జిల్లా ఆత్మ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ హసన్ పర్తి మండల స్థానిక సంస్థల ఎన్నికల ఇంచార్జిగా, శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ఆలయ చైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తున్న కందుకూరి చంద్రమోహన్ జన్మదినాన్ని పురస్కరించుకొని చాతళ్ళ వేణుగోపాల్ ఆధ్వర్యంలో స్థానిక నేతలు ఆయన నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కారం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు జన్ను కిషన్, యువజన నాయకుడు జిర్ర అనిల్, పార్టీ నాయకులు గొర్రె రమేష్, మేకల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ నూతన కమిటి ఏకగ్రీవ ఎన్నిక

- అధ్యక్షులు గా గూడెల్లి రవి



**ఎల్కతుర్తి జూలై 13 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల ఆటో యూనియన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యూనియన్ అధ్యక్షులు గా గూడెల్లి రవి,ఉపాధ్యక్షులు శనిగరపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి శనిగరం సాంబరాజు, కోశాధికారి కోరే బిక్షపతి, ప్రచార కార్యదర్శి కదారి రాజు, కమిటి సభ్యులుగా ఎర్ర రాజు, అంబాల సతీష్, గొడిశాల సాంబరాజు, ఏయిత సంపత్, చిలుముల క్రాంతి, గుడాల సాయిగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా కొన్నే దేవేందర్ రెడ్డి, ముఖ్య సలహాదారులుగా ముద్దరవేన వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు. నూతనంగా ఎన్నుకున్న అధ్యక్షులు గూడెల్లి రవి మాట్లాడుతూ ఏకగ్రీవంగా ఎన్నుకునందుకు ప్రతి ఒక్క సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. యూనియన్ సభ్యులందరికి ఎలాంటి సమస్యలు వచ్చిన ముందుండి సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా తెలిపారు.

# సిపిఐ జిల్లా సమితి సభ్యుడిగా మారగాని బాలకృష్ణ ఎన్నిక



**మరిపెడ, జూలై 13 (ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ సిపిఐ జిల్లా 3 మహాసభలు ఈనెల 5,6తేదీల్లో కురవి మండల కేంద్రంలో జరిగిన జిల్లా మహాసభలో మరిపెడ మండలం నీలి కుర్తి గ్రామానికి చెందిన మారగాని బాలకృష్ణను జిల్లా సమితి సభ్యునిగా ఎన్నిక చేయడం జరిగింది.మరిపెడ మండల కార్యదర్శి కొనసాగుతున్న బాలకృష్ణను పార్టీ విస్తీర్ణ కోసం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న దానిని గుర్తించి జిల్లా సమితి సభ్యుడిగా ఎన్నిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాసరావు జిల్లా కార్యదర్శి విజయ సారథి జిల్లా సహాయ కార్యదర్శి నల్ల సుధాకర్ రెడ్డి సిపిఐ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.నాకు అప్పగించిన ఈ బాధ్యతని భవిష్యత్తులో పార్టీ విస్తీర్ణ కోసం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతం కోసం అందరిని కలుపుకొని ముందుకెళ్తానని అన్నారు.

# శ్రీనివాసరావు దశదినకర్మలో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ మంత్రి

ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కొండూరు' గ్రామంలో ఆదివారం బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపెల్లి శ్రీనివాస్ రావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, ఈ రోజు వారి దశ దిన కర్మ కార్యక్రమంలో పాల్గొని, వారి చిత్రపటానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాష్ట్ర మాజీ మంత్రి పాలకుర్తి బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సత్యనారాయణరావు, సోమేశ్వరరావు మండల పార్టీ నాయకులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కోట శ్రీనివాస్ రావు మృతి సినీ రంగానికి తీరని లోటు

మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి జూలై 13 ప్రజాజ్యోతి :** ప్రముఖ నటుడు కోట శ్రీనివాస రావు మృతికి సంతాపం తెలిపిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రముఖ సినీ నటుడు కోటా శ్రీనివాస్ రావు మరణించిన విషయం తెలుసుకొని ఆదివారం హైదరాబాద్ లోని వారి నివాసానికి వెళ్లి వారి బౌతిక దేహానికి పూలమాల వేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్ధించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు ప్రజలు, తెలుగు సినిమా రంగం గొప్ప నటుడిని కోల్పోయిందన్నారు. కోట శ్రీనివాసరావు విలక్షణ వెండితెర నటుడు అని వారితో తనకున్న ఆత్మీయా సన్నివేశాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకుంటూ కోట ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసారు.

# మృతుని కుటుంబానికి 50 కేజీల బియ్యం నూనె క్యాన్ పంపిణీ



**రాయపర్తి జూలై 13 ప్రజా జ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుబిఆదేశాల మేరకు ఆదివారము వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామంలో గాడిపెల్లి రంజిత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక క్వింటా బియ్యం, ఆయిల్ క్యాన్జ ను సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి ఫౌండేషన్ ప్రతినిధులు లేతకుల రంగా రెడ్డి, లేతకుల మధుకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు పరుపాటి రవీందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, పీ ఎ సి ఎస్ డైరెక్టర్ గబ్బేట యాకయ్య, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, గబ్బేట కొమురయ్య, గాడిపెల్లి రాములు, చిర్ర బిక్షపతి, చిర్ర దర్గయ్య, గాడపెల్లి మల్లేష్, తాటికాయల కేతమ్మ, గాడిపెల్లి రాజు, గబ్బేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థినీలకు నగదు బహుమతి

- చదువుకునే విద్యార్థినీలకు పోటీతత్వం పెరగాలి
- కేజీబీవీలో కలియతిరిగి సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే
- తన సొంత ఖర్చులతో సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే హామీ
- వంటశాలలో భోజనం సరిగా వండుతున్నారా..! లేదా అని తనిఖీ చేసిన ఎమ్మెల్యే
- 2025-2026 లో పదిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు పెంపు
- మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెల్లడి

నాంపల్లి,జులై,13(ప్రజాజ్యోతి):మర్రిగూడ మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో మొదటి స్థానం సాధించిన విద్యార్థినికి 15,000 రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థినికి 10,000 రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థినికి 7,500 రూపాయల నగదు బహుమతిని అందించి, శాలువాతో సన్మానించి మెమెంటో లను





మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి అందించారు.
నగదు బహుమతిని స్వయంగా అందజేయడానికి మర్రిగూడ కేజీబీవీకి వెళ్లిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి సిబ్బంది, విద్యార్థులు ఘన స్వాగతం పలికారు.కేజీబీవీ అంతా కలియతిరిగి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉ ఒడడం సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు లేవని సిబ్బంది విద్యార్థినులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిలో ప్రధానమైనవి బాత్రూమ్స్, డార్మిటరీ హాల్స్ సమస్య విద్యార్థినులు పడుకోవడానికి సరిపడా రూములు లేవని, ఒక్కో రూములో 60 మంది విద్యార్థినులు పడుకోవాల్సి వస్తుందని సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే తన సొంత నిధులతో ఖాళీగా ఉన్న ఫస్ట్ ఫ్లోర్ పై నాలుగు రూములు నిర్మించి ఇస్తానని బాత్రూమ్స్ కూడా సరిపడా వెంటనే నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చి, తక్షణమే తన వ్యక్తిగత ఇంజనీర్ కు ఫోన్ చేసి రేపటినుండే నిర్మాణ పనులు మొదలుకావాలని ఆదేశించారు.వంటశాలకు వెళ్లి వండిన భోజనాన్ని తనిఖీ చేసి సరిగ్గా వండుతున్నారా..! లేదా అని ఆరా తీశారు.. తరగతి గదులకు వెళ్లి డార్మెటరీ హాల్స్ ను పరిశీలించి విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను కళ్లారా చూశారు.ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినుల తరగతి గదికి వెళ్లి...ప్రభుత్వ విద్యను కాపాడడానికి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడానికి పేద విద్యార్థిని విద్యార్థులకు ఆసరాగా ఉండడానికి తాను నగదు బహుమతిని అందిస్తున్నానని, ఈ సంవత్సరం పదవ తరగతి పఠించే విద్యార్థిని, విద్యార్థులు ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా మార్కులు తెచ్చుకోవాలని సూచించారు.. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు తాను ఇచ్చే నగదు బహుమతిని కూడా పెంచుతానన్నారు. పదవ తరగతిలో మొదటి స్థానంలో ఉత్తీర్ణత సాధించిన వారికి 25 వేల రూపాయలు, ద్వితీయ స్థానం సాధించిన వారికి 15వేల రూపాయలు, తృతీయ స్థానం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పదివేల రూపాయలు అందజేస్తానన్నారు..నేను కల్పించే ఈ ఆర్థిక ఆసరాతో మీరు పై చదువులు చదవడానికి తల్లిదండ్రుల పైన ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు...తమ సమస్యను విని వెంటనే పరిష్కరిస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ షేక్ హ్యాండ్ ఇవ్వడానికి పోటీపడ్డారు విద్యార్థినులు.

## ఓపెన్ ఇంటర్ ప్రవేశాలకు ఈనెల 31 వరకు గడువు పెంపు

నాంపల్లి,జులై,13(ప్రజాజ్యోతి):
తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ (టాస్)ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓపెన్ ఇంటర్లో 2025- 2026 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు



పొందేందుకు ప్రభుత్వం గడువు పెంచిందని నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల స్టడీ సెంటర్ కోఆర్డినేటర్, ప్రిన్సిపల్ గంధం మోహన్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఈ నెల 31 వరకు ప్రవేశాలను పొందవచ్చని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన అభ్యాసకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.
పూర్తి వివరాలకు కళాశాల అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎస్ .శ్రీనివాస్ 9160389007 ను సంప్రదించాలని సూచించారు.

## ఈ నెల 15న నారపరాజు రామచంద్రరావుకు సన్మానం

కోదాడ టౌన్, జూలై 13 (ప్రజా జ్యోతి):
భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక అయిన కోదాడ ప్రాంతవాసి మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావుకు కోదాడ సర్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 15న సన్మాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు తెలిపారు. స్థానిక బ్రాహ్మణ సంఘం భవనంలో ఉదయం 9 గంటలకు ఈ సత్కార



కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రామచంద్రరావుకు ఉచితరీతిన జరిగే ఈ సన్మాన కార్యక్రమానికి కోదాడ నియోజకవర్గం లో బ్రాహ్మణ సోదరలందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఐఐటి పట్టా పొందిన సాయి సంతోష్ ...

నడిగూడెం ,జులై 13 ,ప్రజా జ్యోతి:
నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా సాయి సంతోష్ ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆదివారం పట్టా పొందారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్



నిర్వాహకులు బుస్సా మహేష్, సులోచనల కుమారుడు సాయి సంతోష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో పూర్తిచేసి 10 ఇంటర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేశారు. ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కాన్వకేషన్ లో పట్టా పొందారు. సాయి సంతోష్ ను కుటుంబ సభ్యులు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.

## మరణించిన స్నేహితుని కుటుంబానికి 30 వేల సాయం

సంస్థాన్ నారాయణపురం, జులై 13, (ప్రజాజ్యోతి) :
సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో తోటి స్నేహితుడు ఎర్ర పరమేష్ అకాల మరణం చెందడంతో అతని కుటుంబానికి 30500 రూపాయలను ఆర్థిక సాయం చేశారు. గుజ్జ



గ్రామానికి చెందిన ఎర్ర పరమేష్ ఇటీవల అకాల మరణం చెందారు. అతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. ఎర్ర పరమేశ్ తో కలిసి 2006 లో పదవ తరగతి చదువుకున్న స్నేహితులు చందాలు వేసుకున్న డబ్బులను ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎర్ర పరమేశ్ స్నేహితులు ఎర్ర శ్రీశైలం, వస్కుల పరమేష్, బంగారు చంద్రశేఖర్, మైళ్ళ చంద్రశేఖర్, మేకల సైదులు, వస్కుల సైదులు, గంగాదేవి శ్రీను, గంగాదేవి స్వామి, దోడ చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని కప్ప -కాముడు ఆట.

మునగాల జులై 13 ప్రజా జ్యోతి):-

మునగాల మండలం ఈదుల వాగు తండా గ్రామంలో గిరిజన సంప్రదాయంలో విద్యార్థులు వర్షాలు కురవాలని పాడిపంటలు బాగా పండాలని వరుణ దేవుణ్ణి ప్రార్థిస్తూ కప్ప కాముడు అనే ఆట ఆడి దేవుని ప్రార్థించారు.



## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,ఏప్రిల్ 13 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలో కుమ్మరి వాడలో,బోనాల పండుగ సందర్భంగాబి ఆర్ ఎస్ పార్టీ మాజీ కౌన్సిలర్,తాడూరి, బిక్షపతి,ఆధ్వర్యంలో కుమ్మరి సంఘం వారు,నిర్వహించిన బోనాల పండుగ ఉ త్సవాలలో పాల్గొన్న,భువనగిరి నియోజక వర్గం,మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కి కుమ్మరులు ఘన స్వాగతం పలకడం జరిగింది.అదే విధంగా,కుమ్మర్ల పోచమ్మ తల్లి ఆలయానికి విచ్చేసి పోచమ్మ తల్లి ని దర్శించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే, మాట్లాడుతూ పోచమ్మ తల్లి ఆశీర్వాదంతో భువనగిరి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు,సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ,అంతా మంచి జరగాలని ఈ బోనాల పండుగను,అందరూ భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు,ఏ వి కిరణ్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ



శ్రీనివాస్ రెడ్డి మాజీ కౌన్సిలర్ వెల్దుర్తి రఘునందన్ నాయకులు తాడెం,రాజశేఖర్,జిల్లా నాయకులు ర్యాకల శ్రీనివాస్ సుభాష్,నితీష్,సూరజ్,యాస సంతోష్,సైదులు శివ కుమార్,విక్రమ్,కుమ్మరి కుల సభ్యులు కిష్టయ్య చంద్రయ్య, బాలసతయ్య సత్య నారాయణ,తాడూరి అంజయ్య,బాలశంకర్,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులను అరికట్టాలి, వైద్య సమస్యలు పరిష్కరించడంలో విఫలం చెందిన రాష్ట్ర ప్రభుత్వం

**ప్రైవేటు వైద్య దోపిడిని నివారించాలి**

**ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి**

కోదాడ టౌన్, జూలై 13 (ప్రజా జ్యోతి):

సీజనల్ వ్యాధులు అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, ప్రైవేట్ వైద్యరంగంలో దోపిడిని అరికట్టడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) సూర్యాపేట జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్గొండ నాగయ్య, ధరావత్ రవి అన్నారు. కోదాడ పట్టణంలోని లాల్ బంగ్లాలో ఆదివారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం అయినందున గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ తదితర విష జ్వరాలు విజృంభించే ప్రమాదం ఉందన్నారు సీజనల్ వ్యాధులను అరికట్టే చర్యలను ప్రభుత్వం వెంటనే చేపట్టాలన్నారు. గ్రామాలలో పంచాయితీ పాలకవర్గాలు లేకపోవడం మూలంగా పారిశుద్ధ్య సమస్యలు తీవ్రంగా ఉన్నాయన్నారు. గ్రామాలలో పారిశుధ్య సమస్యలను పరిష్కరించాలని, బ్లీచింగ్ పౌడర్, దోమల మందు పిచికారి చేయాలన్నారు. విపరీతంగా దోమలు వ్యాప్తి చెంది రకరకాల జబ్బులు వ్యాప్తి చెందుతున్నాయన్నారు. గ్రామాలలో పల్లె దవాఖానాలు మొదలుకొని మండలాలలో పీ హెచ్ సీ సెంటర్లు అనేక సమస్యలతో నడుస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరించడం సరి




అయింది కాదని అన్నారు. మండల కేంద్రాలలోని పి హెచ్ సి లో 24 గంటల వైద్య సదుపాయం కల్పించాలన్నారు. ప్రభుత్వ వైద్య రంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి, సిబ్బంది కొరత లేకుండా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచి అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబాటులో ఉండే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సౌకర్యాలు లేకపోవడం మూలంగా ప్రజలు ప్రైవేటు వైద్యశాలలకు వెళ్తున్నారన్నారు. ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రులలో విపరీతమైన బిల్లులు వేసి ప్రజలను నిలువునా దోపిడీ చేస్తున్నారన్నారు. ప్రైవేట్ హాస్పిటల్లో దోపిడీని అరికట్టడంలో వైద్య అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. వైద్య రంగ సమస్యలు పరిష్కరించే వరకు ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) దశల వారి ఆందోళన కార్యక్రమాలను కొనసాగిస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) జిల్లా ఉపాధ్యక్షులు బొనగిరి గిరిబాబు, కోశాధికారి బండి రవి పాల్గొన్నారు.

## పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచాలి: సీఐటీయూ

నల్గొండ జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికుల కూలి రేట్లు పెంచుకోవాలని సిఐటియు జిల్లా ఉ పాధ్యక్షులు ఎండి సలీం జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. ఆదివారం తెలంగాణ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నూతన కమిటీ సమావేశం సుందరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పెయింటింగ్ కార్మికులకు ఇస్తున్న రేట్లు పె పెరగాల్సిన అవసరం ఉన్నది. ఆగస్టు 1నాటికి నూతన రేట్లు నిర్ణయించి అమలు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతినెల 1వ తేదీ పనిబందు కచ్చితంగా అమలు జరపాలని, కార్మికులంతా పని వేళలు పాటించాలని, సభ్యత్వం కలిగిన పెయింటర్ కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి యూనియన్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయాలని,



పెయింటింగ్ కార్మికులకు ఉపాధి అవకాశాలు పెంచడం కోసం యూనియన్ కృషి చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. యూనియన్ అధ్యక్షులు భీమనపల్లి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిఐటియు టౌన్ కన్వీనర్ అవుట రవీందర్, యూనియన్ గౌరవ సలహాదారులు కత్తుల జగన్, కార్యదర్శి దుప్పలపల్లి శంకర్, కోశాధికారి బైరు నరసింహ, ఉపాధ్యక్షులు బుషిపాక యాదగిరి, సహాయ కార్యదర్శి ఎస్కే జానీ, ప్రచార కార్యదర్శి ఆకారం చరణ్ , సభ్యులు కత్తుల వెంకన్న, జంజరాల శేఖర్, జంగాల యాదగిరి, గాదరి నాగరాజు, కాశీమల్ల విజయ్, ఎడ్ల రాములు, జాకటి సతీష్, కత్తుల రాములు, పిట్టల శివ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

నల్గొండ జులై 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):
బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని "%ు%" న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలిస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ లు డిమాండ్ చేశారు.



ఈ సందర్భంగా లింగంగౌడ్, దీపెందర్ లు మాట్లాడుతూ "%ు%" న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగొని వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చేయూత పింఛన్దారుల జిల్లా సదస్సును విజయవంతం చేయండి.

మునగాల జులై 13 ప్రజా జ్యోతి):-
మునగాల మండలం కాలుకోవ గ్రామంలో వికలాంగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొల్లూరి ఈదయ్య బాబు అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా ,అధికారంలోకి వచ్చినప్పుడు మరోలా ప్రవర్తిస్తూ తెలంగాణ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని, అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అధికారంలోకి వచ్చిన నెల నుంచి చేయూత పింఛన్లను అన్నింటిని పెంచుతామని ,వికలాంగులకు ఆర్టీసీలోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని, రాష్ట్రంలో వికలాంగుల బ్యాక్లాగ్ ఉద్యోగాలను భర్తీ చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల అట్రాసిటీ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేస్తామని, రాష్ట్రంలో వికలాంగుల సంక్షేమ శాఖను ,మహిళా శిశు సంక్షేమ శాఖ నుండి వేరుచేసి ప్రత్యేక శాఖగా కొనసాగిస్తామని చెప్పిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర పాలన పూర్తయిన నేటికీ వికలాంగులకు,



వృద్ధులకు , వితంతువులకు, గీత కార్మికులకు, బీడీ కార్మికులకు, పెంచుతామన్న పింఛన్లు పెంచకుండా పింఛన్దారుల పట్ల ప్రదర్శిస్తున్న వివక్షను వెంటనే విడనాడి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా చేయూత పింఛన్లను అన్నింటిని పెంచాలని ముఖ్యంగా వికలాంగులకు 6000, తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాదిరిగానే 15000 పింఛన్లు ఇవ్వాలని, వికలాంగులకు సంబంధించిన 25 డిమాండ్లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేడు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే చేయూత పింఛన్దారుల జిల్లా సదస్సును జిల్లాలోని వికలాంగులు, వృద్ధులు ,వితంతువులు, గీత కార్మికులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు, ఇతర సామాజిక పింఛనుదారులు భారీ సంఖ్యలో తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమానికి మందకృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని కావున అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాసిం ,సూర్యాపేట జిల్లా అధ్యక్షులు చింతా సతీష్ ,సంఘం మండల అధ్యక్షులు గోపిరెడ్డి మదన్మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు గోగుల శేఖర్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో ఘనంగా గురుధర్మభిక్ష




**బోధన్ జూలై 13.(ప్రజాజ్యోతి)** ఆధ్యాత్మిక సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఆషాఢ మాసం సందర్భంగా బోధన్ పట్టణంలో జంగం గల్లీలోనీ పురాణే, పౌడయ్య మఠం ఆధ్వర్యంలో గురుధర్మభిక్ష కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పురాణే, పౌడయ్య మఠం నిర్వాహకులు మాట్లాడుతూ "వీరశైవ ధర్మంలో జంగములు గురువులుగా ఉండి, శిష్యులకు ఇష్టలింగ దీక్షను ప్రసాదించటం ప్రారంభ స్థాయి ఆధ్యాత్మిక ప్రక్రియ అని ఈ సంప్రదాయాన్ని ప్రస్తుత కాలంలో కూడా పునరుద్ధరించి యువతకు పరిచయం చేయడం లక్ష్యంగా ఉందని పేర్కొన్నారు. ఈ విధంగా గురుధర్మభిక్ష కార్యక్రమం ఒక శిష్యుని జీవనంలో గురువుకలిగిన స్థానాన్ని గుర్తుచేస్తూ పౌరాణిక ధర్మాన్ని ప్రతిపాదిస్తూ ఆధ్యాత్మిక సంస్కృతిని భవిష్యత్తు తరాలకు సజీవంగా నిలవడం కొరకు ఈ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వీరశైవ లింగాయత ప్రముఖులు మాట్లాడుతూ గురువులను గౌరవించడం తమ సాంప్రదాయమని తమ పూర్వీకుల నుండి కొనసాగుతున్నదని భవిష్యత్ తరాలకు మార్గ నిర్దేశంగా నిలుస్తుందని ఇది ఇలాగే కొనసాగాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత ప్రముఖులు ఎంబెల్లి గంగారాం, కర్నే హనుమంతరావు, కర్నే శంకర్, కర్నె శ్రీను, వీరప్ప, శివలింగ, మాలింగ్ పటేల్, నవీన్, తదితర వీరశైవ శిష్యులు కార్యక్రమాన్ని ఆకట్టుకునేలా నిర్వహించారు. ఇందులో పురాణే పౌడయ్య మఠ నిర్వాహకులు పురాణే అజయ్ కుమార్, పౌడయ్య రాజేందర్ కుమార్, పురాణే దిలీప్ కుమార్, జంగమ సమాజం పట్టణ అధ్యక్షుడు నర్సింగ్ అప్ప, కార్యదర్శి శంకర్ అప్ప, జిల్లా డిడిఎన్ అధ్యక్షులు రాచప్ప, శివలింగ అప్ప తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండగ



**బోధన్ జూలై 13.(ప్రజాజ్యోతి).** ఎడపల్లి మండలంలోని ఏఆర్పీ క్యాంప్ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఇంటికొక్క బోనంతో డప్పుచప్పుళ్ల నడుమ మహిళలు బోనాలను తలపై పెట్టుకుని ఊరేగింపుగా పెద్దమ్మ గుడికి తరలి వెళ్లారు. పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, పాడి పంట చల్లగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా న్యూ బీసీ కాలనీలో బోనాల ఉత్సవాలు



**రాజంపేట జూలై 13 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని న్యూ బీసీ కాలనీలో ఆదివారం మైసమ్మ, ఎల్లమ్మ అమ్మవార్ల బోనాల ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో జరిగే ఈ ఉత్సవాలు ఈసారి మరింత వైభవంగా సాగాయి. కాలనీలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు, బాలికలు వంటివి తాయారుచేసి అమ్మవార్లకు బోనాలు సమర్పించగా, ప్రత్యేక నైవేద్యం అర్పించారు. చిన్నపెద్ద తేడా లేకుండా వందలాది మంది భక్తులు ఉత్సవాల్లో పాల్గొని, సంబరాలను అంబరాన్ని అంటేలా జరిపారు. పిల్లలు ఆయురారోగ్యాలతో ఉండాలని, పాడి పంటలు సమృద్ధిగా పండాలని కోరి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు, హారతులు సమర్పించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కుంటోళ్ళ యాదయ్య, కార్యదర్శి సుతారి లక్ష్మి ,రాజనరసింహులు, గుర్రాల నారాయణ, బండారి సాయిలు, జలగడుగుల నర్సింలు, సాగర్, తోడంగల కృష్ణ తదితరులు ముఖ్యంగా పాల్గొన్నారు. చివరగా ప్రసాద వితరణతో ఉత్సవాలను ముగించారు.

## ఘనంగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శ్రీ గురుపూజ ఉత్సవం



**రాజంపేట జూలై 13 (ప్రజా జ్యోతి)** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు ఈ సంవత్సరంతో 100 సంవత్సరాలు పూర్తి అవుతున్న సందర్భంగా శత జయంతి ఉత్సవాల ప్రారంభానికి ముందుగా రాజంపేట మండల కేంద్రంలో శ్రీ గురుపూజ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దోమకొండ ఖండ కార్యవాహకులు మోహన్ రెడ్డి, పిట్ల శ్రీను, గుర్రాల రాము, ప్రవీణ్, అవినాష్, లక్ష్మణ్, నర్సింలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. హిందూ బంధువులు, స్వయంసేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాన్ని విజయవంతం చేశారు.

### నిధుల కోసం రాష్ట్ర

## మంత్రిని కలిసిన వినయ్ రెడ్డి

**ఆర్మూర్, జూలై 13 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ను ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి, మర్యాద పూర్వకంగా కలిసి ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఇస్తానని హామీ ఇచ్చారు.



### సతీ సమేతంగా బోనమెత్తిన

## ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి






**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి జూలై 13.** బాన్సువాడ పట్టణ కేంద్రంలోని సంగమేశ్వర కాలనీలో ఆషాఢ మాసం బోనాల పండుగలో సతీసమేతంగా పాల్గొన్న బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి పుష్ప, పోచారం శంభు రెడ్డి ప్రేమల, మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, పోచారం సురేందర్ రెడ్డి, కాసుల రోహిత్ బోనాల పండుగ ఉత్సవాలలో బాన్సువాడ పట్టణ నాయకులు ప్రజా ప్రతినిదులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### మహంకాళి (చాముండేశ్వరి దేవి)కి

## పట్టు వస్త్రాలు సమర్పించిన షబ్బీర్ అలీ




**దోమకొండ జూలై 13. (ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో స్థానిక మహంకాళి (చాముండేశ్వరి దేవి) బోనాల ఉత్సవాలకు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై ఆదివారం అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతర ఆలయ కమిటీ వారు శాలువా కప్పి, అమ్మ అమ్మ వారి జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులతో పాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## విజయ పాల (బిఎంసి) పున ప్రారంభించిన షబ్బీర్ అలీ




**దోమకొండ జూలై 13.(ప్రజా జ్యోతి)** దోమకొండ మండల కేంద్రంలో విజయపాల శీతల కేంద్రం (బి ఎం సి) నీ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం ప్రారంభించారు. గతంలో మూసివేసిన ఈ శీతల కేంద్రంలో మళ్లీ పునరుద్దిస్తు ప్రారంభించినట్లు తెలిపారు. శీతల కేంద్రంలో పరిసరాలలో మొక్కలు నాటి నీరు పోసినారు. ఈ కేంద్రంలో పూర్తిస్థాయిలో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ మరింత అభివృద్ధి చేయడానికి పై స్థాయి అధికారులకు వెల్లడించినట్లు తెలిపారు. పై అధికారులు సైతం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

**దోమకొండకు 11( ఏ ఎం సి) మంజూరు..**

దోమకొండ మండలానికి పాల ఉత్పత్తి గ్రామీణ సమీకరణ 11 (ఏఎంసి) కేంద్రాలను మంజూరుకు పాల ఉత్పత్తి చైర్మన్ తో మాట్లాడి మంజూరు కు ఆమోదించినట్లు తెలిపారు. కామారెడ్డి నియోజకవర్గం దోమకొండలో పాల ఉత్పత్తిని గ్రామీణ స్థాయి నుండి సేకరించి రైతులను మరింత బలోపేతం చేయడానికి సహకరిస్తుందని అన్నారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి పాల ఉత్పత్తిని మరింత మెరుగుపరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ పాల డైరీ అధికారులు, పాలకవర్గం ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, దోమకొండ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బాగిర్తిపల్లిలో మొక్కలు నాటిన షబ్బీర్ అలీ

### – రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ




**బిక్నూర్ జూలై 13.(ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలం బాగిర్తిపల్లి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ ఆదివారం మొక్కలు నాటారు. అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ. ప్రతి గ్రామంలో మొక్కలు నాటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎలాంటి సీజనల్ వ్యాధులు లేకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి పరిసరాలను పరిశుభ్రం తో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి భావితరాలకు పెద్ద వృక్షాలుగా అందించి పర్యావరణ కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ



**ఎల్లారెడ్డి జూలై – 13(ప్రజా జ్యోతి)** విద్యభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తుందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు అన్నారు. ఆదివారం మండలంలో రూ. 3.5 కోట్ల నిధులతో నిర్మిస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ (కేజీబీవీ) నిర్మాణ పనులను ఎమ్మెల్యే స్వయంగా సందర్శించారు. ఈ సందర్భంగా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించారు. నిర్మాణ నాణ్యతపై రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అదేవిధంగా, రూ. 70 కోట్ల నిధులతో నిర్మిస్తున్న అడ్వాన్స్‌డ్ ఇన్ఫర్మేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్ (ఏఐటీసీ) పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురాబోతున్నామని తెలిపారు. ఇది విద్యార్థులు, యువతకు నూతన అవకాశాల ద్వారాన్ని తెరచుతుందన్నారు మరియు రూ. 200 కోట్లతో "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్" ఏర్పాటుకు సంబంధించిన పనులు త్వరలో ప్రారంభమవుతాయని వెల్లడించారు. ఇది విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధికి, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి దోహదపడుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని అనేక ప్రభుత్వ పాఠశాలలకు మరమ్మతులు, వసతుల కల్పన కోసం నిధులు విడుదల చేసినట్లు వివరించారు. ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెరుగుతున్నదని, చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పిస్తున్నారని పేర్కొన్నారు. "విద్యలో సమానత్వాన్ని సాధించేందుకు, ఆధునిక సదుపాయాలతో ప్రభుత్వ పాఠశాలలను మెరుగుపరచడం మా ప్రధాన లక్ష్యం. ప్రతి విద్యార్థి, ప్రతి కుటుంబం నాణ్యమైన విద్య పొందాలి అనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వినోద్ గౌడ్, మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట్ రాంరెడ్డి, పాఠశాల ప్రిన్సిపాల్, కాంగ్రెస్ నాయకులు, మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్లు నాటిన ప్రముఖ శాస్త్రవేత్త

**కామారెడ్డి టౌన్ ప్రజా జ్యోతి జులై 13,** కామారెడ్డి పట్టణ ఆధ్వర్యంలో ఉన్నటువంటి యోగ భవన్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి చెట్లను నాటడం జరిగింది తదనంతరం మాట్లాడుతూ యోగ భవన్ నిర్మించిన తీరును ఉన్నటువంటి పరిసరాలను అక్కడ నిర్వహిస్తున్నటువంటి కార్యకలాపాలను చూసి వారిని ఎంతో అభినందించారు. ఇలాంటి చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణంలో యోగ చేయడం వలన అందరికి ఎంతో ఆరోగ్యాన్ని పొందవచ్చని తెలిపారు. అలాగే చెట్ల యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని చెట్లను నాటడం వలన భూతాపం తగ్గడమే కాకుండా వర్షాలు పెరుగుతాయని మనకు కావాల్సిన ఆక్సిజన్ అందుతుందని తెలియజేశారు. యోగ భవన్ యొక్క అభివృద్ధికి తను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని నిర్వాహకులకు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు యోగారాంరెడ్డి, కార్యదర్శి రఘుకుమార్ కోశాధికారి రమేష్ కుమార్, మాజీ సర్పంచ్ సిద్ధ గౌడ్, రాజకుమార్, సురేందర్,వెంకటేశం పాల్గొన్నారు.



# నిరంతరాయంగా తనిఖీలు

**కామారెడ్డి ప్రజా జ్యోతి ప్రతినిధి జూలై 13:** కామారెడ్డి జిల్లా సిరిసిల్ల రోడ్డు వద్ద నిరంతరాయంగా తనిఖీలు చేపడుతున్న సిఐ నరహరి ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ వాహనదారులకు పలు సూచనలు ఇస్తూ వాహనాలు జాగ్రత్తగా నడపాలని తమ గమ్యస్థానానికి క్షేమంగా వెళ్లాలని ఎటువంటి మత్తు పదార్థాలు తీసుకోవద్దని సూచనలు ఇస్తూ అవగాహన కల్పిస్తున్నారు వాహనదారులు ఎటు పోయి ఎటువంటి మత్తు పదార్థాలకు అలవాటు పడద్దు అని అటువంటి ఏదైనా సమాచారం మాకు తెలిసినచో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు



# ఘోర రోడ్డు ప్రమాదం.. ఒకరి దుర్మరణం

**డిచ్‌పల్లి ప్రజాజ్యోతి జూలై 13** డిచ్‌పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఒకరు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే.. చెన్నై నుంచి గురుగ్రాము వెళ్తున్న ఓ కంటెయినర్ అద్దం పగలడంతో ఆదివారం ఉదయం డిచ్పల్లి వద్ద రహదారి పక్కన ఆపి పరిశీలిస్తున్నాడు. ఈ సమయంలో వెనుక నుంచి వచ్చిన మరో కంటెయినర్ ఢీకొట్టింది. ప్రమాదంలో కంటెయినర్లో ఉన్న క్లీనర్ బయట పడడంతో చక్రాల కింద పడి మృతి చెందాడు. వచ్చిన మరో కంటెయినర్ ఢీకొట్టింది. ప్రమాదంలో కంటెయినర్లో ఉన్న క్లీనర్ బయట పడడంతో చక్రాల కింద పడి మృతి చెందాడు.కాగా.. డ్రైవర్ గాయాలతో బయట పడ్డాడు. దీంతో భారీగా ట్రాఫిక్ జాం అయ్యింది. డిచ్పల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. గాయపడిన డ్రైవర్ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తర లించారు. క్లీనర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.



# ఘనంగా ఆశాఢ మాస బోనాల ఉత్సవాలు

– పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్ గిరిధర్ రెడ్డి
– రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు జ్వల్ రెడ్డి, మాజీ టీజీఐడీసీ చైర్మన్ మహ్మద్ తన్వీర్





**జహీరాబాద్ జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ జహీరాబాద్ పట్టణంలోని గడి విధిలో ఆదివారం జరిగిన ఆశాఢ మాస ఊరడమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొని అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా||సిదంజ్వల్ రెడ్డి, మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్ తన్వీర్‌తో కలిసి దర్శించు కున్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు సిడిసి చైర్మన్ ముబీన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్, మహిపాల్ రెడ్డి, అక్తర్ గోరి, రంగా అరుణ్, కాశీనాథ్, ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు నాగిరెడ్డి, అశ్విన్ పాటిల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, అక్బర్, జావిద్, హఫీజ్, జుబేర్, రాజు నాయక్, మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రతాప్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, కిరణ్ గౌడ్, జగదీశ్వర్ రెడ్డి, నథానెయల్, అక్షయ్ జాడే, విష్ణువర్ధన్ రెడ్డి, నర్సింహా యాదవ్, పాండు యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేద్దాం.. ప్రాణాలను కాపాడుదాం..

– ఎమ్మెల్యే మానిక్ రావు






**జహీరాబాద్, జూలై 13( ప్రజా జ్యోతి న్యూస్ )** నియోజకవర్గ కోహీర్ మండలం భరత్ ఫంక్షన్ హాల్ లో ఇండియన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంపు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా హాజరై, ప్రారంభించిన శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తలస్సేమియా అనే వ్యాధి పసి పిల్లలకు సోకడం విచారకరమణి, 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి అనివర్యం అందుకే వీలైనంత మంది రక్తదానం చేయండి, ప్రాణదాతలు కండి, రక్తదానం కు మనం కేటాయించే సమయం కేవలం 15 నిమిషాలు, మాత్రమే మనం ఇచ్చే రక్తం మరలా కొన్నిరోజల తర్వాత తిరిగి పొందుతాము. కానీ రక్తం పొందిన వారి ఆయుష్షు ఉన్నంత వరకు మనం వారికీ ప్రాణధాతా గా నిలిచి పోతాము, మనిషి శరీరంలో తరగని నిధిగా దేవుడు ఇచ్చిన గొప్ప వరం రక్తం అని అందుకే మనం ప్రతి ఒక్కరం క్రమం తప్పకుండా 90 రోజులకు ఒకసారి నిర్భయంగా రక్తదానం చేస్తు చేయిస్తూ ఆపద సమయంలో వారిని కాపాడుదాం అని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇండియన్ స్కూల్ యజమాని మున్నావర్ ని, వైద్య బృందాన్ని, %ఽ% రక్త దానం చేసిన ప్రతి ఒక్కరికి సర్టిఫికెట్ లను అందజేసి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, మాజీ సర్పంచ్ ఖలీం, సినియర్ నాయకులు నామ రవికిరణ్, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఊరడమ్మ బోనాలు





**రాయికోడ్ జూలై 13 (ప్రజాజ్యోతి)** మండల పరిధిగల రాయికోడ్ గ్రామంలో ఆషాడం మాసం పురస్కరించుకొని గ్రామ దేవత ఊరడమ్మకు గ్రామస్తులు ఆదివారం అంగరంగ వైభవంగా బోనాలను సమర్పించారు. మహిళలు, యువతులు అధిక సంఖ్యలో వచ్చి ప్రత్యేకంగా తయారు చేసిన బోనాలు, అమ్మవారికి ఒడి బియ్యం, నైవేద్యాలు పెట్టి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా డప్పు చప్పులతో పూరవిధుల గుండా ఊరేగింపు, పోతరాజుల విన్యాసాలు, శివసత్తుల పూనకాలు అందర్నీ ఆకర్షించాయి.

# రావి ఆకుపై కోట శ్రీనివాసరావు చిత్ర పత్ర ద్వారా నివాళి



**కల్హేర్. 13.జూలై. (ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలో చెట్ల పత్రాలపై దేశ విదేశా ప్రజ్ఞానశాలిల చిత్రాలను తన చేతులతో అద్భుతమైన చిత్రాలను గీస్తున్న కళాకారుడు సంయుక్త రాష్ట్రాలలో వైవిధ్య భరితమైన పాత్రలతో సినీ ప్రేక్షకుల అభిమానాన్ని చూరగొన్న ప్రముఖ నటులు కోట శ్రీనివాసరావు గారి మరణం చాలా బాధాకరం సుమారుగా నాలుగు దశాబ్దాల పాటు సినీ ,నాటక, రంగాలకు ఆయన చేసిన కళా సేవ ఆయన పోషించిన పాత్రలు చిరస్మరణీయం, విలన్ గా, క్యారెక్టర్ గా ,ఆర్టిస్ట్ గా ఆయన పోషించిన ఎన్నో మధురమైన పాత్రలు తెలుగు ప్రేక్షకుల మదిలో శాశ్వతంగా నిలిచిపోతాయి, ఆయన మృతి తెలుగు సినీ రంగానికి తీరని లోటు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ రావియాకుపై వేసిన చిత్రంతో శ్రద్ధాంజలి ఘటిస్తూ చిత్రపత్ర నివాళి.

# నాణ్యమైన విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలి

– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ (ప్రజాజ్యోతి )13 జూలై:** రైతులకు ఇబ్బంది లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం పాపన్నపేట మండలం పొడిచన్ పల్లి సబ్ స్టేషన్ ను పరిశీలించారు. జిల్లాలో విద్యుత్ ఎంత వినియోగం ఉంది, దానికి తగ్గట్టు శాఖ పరంగా తీసుకుంటున్న చర్యల పై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది లేకుండా ప్రణాళిక బద్ధంగా నిరంతరం విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. విద్యుత్ సరఫరాలో లోటుపాట్లు తలెత్తినా ఎదల యుద్ధ ప్రాతిపదికన సమస్యను పరిష్కరించ దంతోపాటు మళ్లీ సమస్య పునరావృతం కాకుండా ప్రత్యేక బృందాల ద్వారా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఎలాంటి ఓవర్ లోడ్ లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా కు చర్యలు చేపట్టాలని కలెక్టర్ విద్యుత్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ విద్యుత్ అంతరాయం ఏర్పడినా వెంటనే 1912 కు టోల్ ఫ్రీ నెంబర్ కు విద్యుత్ వినియోగదారులు ఫోన్ చేసే విధంగా ప్రజలకు ఈ నెంబర్ తెలిసే విధంగా ప్రచారం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో కలెక్టర్ వెంట విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# రేగోడులో పోలేరు తల్లికి ఆషాడ బోనాలు

ముఖ్యఅతిథిగా పాల్గొన్న పీసీసీ మెంబర్ మున్నూరు కిషన్



**రేగోడ్ (ప్రజా జ్యోతి (జులై)) 13:** మండల కేంద్రమైన రేగోడ్ లో పోలేరమ్మ తల్లికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో బోనాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు నాల్ చెరువు రాధాకిషన్(పిఏసిఎస్ వైస్ చైర్మన్) మాట్లాడుతూ గ్రామంలో అందరూ సుభిక్షంగా ఉండాలని పంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం పోలేరు తల్లికి బోనాలు సమర్పించడం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్నూరు సంఘం సభ్యులు వెన్నెల రాజు, రాములు, లక్ష్మణ్, హనుమంతు, మల్లేశం, కృష్ణ అజయ్ ,శివ రాజ్ ,ప్రశాంత్ ,సాయి, తదితరులు పాల్గొన్నారు

# రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ అత్మీయ భరోసా పథకాలను అమలు చేయాలి

– డీపీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ డిమాండ్



**సిద్దిపేట ప్రజాజ్యోతి :**స్థానిక సంస్థల ఎన్నికల కంటే ముందే రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం లబ్దిదారులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఆదివారం నాడు సిద్దిపేట పట్టణం లోని డిబిఎఫ్ కార్యాలయంలో డిబిఎఫ్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కింద లబ్దిదారులను ఎంపిక చేసి మంత్రివర్గ సమావేశంలో చర్చించి దళిత వారీగా ఆర్థిక సహాయం అందజేస్తామని ఆశలు కల్పించి విస్మరించడం తగదన్నారు. రాష్ట్రంలో 5 లక్షల మందిని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి అర్హులను గుర్తించి కేవలం 83 వేల భూమిలేని ఉ పాధి హామీ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ఆర్థిక సహాయాన్ని మొదటి దశ 6 వేలు అందజేసిన ప్రభుత్వం మిగతా 6వేలను అందజేయాలని కోరారు. సిద్దిపేట జిల్లాలో 16505 మందిని భూమిలేని కూలీలను గుర్తించి కేవలం 7000 మంది కూలీలకు మాత్రమే ఆత్మీయ భరోసా కింద మొదటి విడత ఆర్థిక సహాయాన్ని అందజేశారని అన్నారు. భూమి లేని గుర్తించిన కూలీలందరికి పథకాన్ని అందజేసి ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలోని డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్, జిల్లా అధ్యక్షులు భీమ్ శేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతరాజు శంకర్, జిల్లా కోశాధికారి తిరుపతి పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు
- జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు
- జిల్లాలో పుష్కలంగా యూరియా ఇతర ఫెర్టిలైజర్స్ కలెక్టర్
- ఎరువుల కొరత లేదు – వ్యవసాయ సిబ్బందితో ప్రతిరోజు మానిటరింగ్
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ (ప్రజాజ్యోతి ) జులై 13:** రైతులకు ఎరువులు సకాలంలో అందేలా పటిష్ట చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పాపన్నపేట మండలం లక్ష్మీనగరం గ్రామం ఎరువుల, మరియు పురుగు మందుల దుకాణాన్ని కలెక్టర్ పరిశీలించారు. యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వ, అమ్మకాలు ఈ పాస్ యంత్రంలో నమోదు వివరాలు, దుకాణం, గోదాంలోని ఎరువులు, పురుగు మందుల నిల్వలను పరిశీలించారు. ప్రస్తుతం యూరియా, కాంప్లెక్స్ ఎరువులు, పొటాష్ అందుబాటులో ఉన్నట్లు, యూరియాకు ఎలాంటి ఇబ్బంది లేదని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనిజిల్లాలోని అన్ని గ్రామాలకు ప్రణాళిక బద్ధంగా, వివిధ పంట దశల ఆధారంగా రైతులకు సరిపడా యూరియా మరియు ఎరువులు ప్రభుత్వం నుండి అందజేయ బడుతోందని అన్నారు. జిల్లా మొత్తంలో 4675.89 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు ఉ న్నాయన్నారు. మండలంలోని వివిధ గ్రామాలను, ఎరువుల విక్రయ కేంద్రాలకు మ్యాపింగ్ చేయాలని, వ్యవసాయ సిబ్బందిని ఆదేశించినారు. ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వాహకులు ప్రతిరోజు సమయపాలన పాటించి,వచ్చిన ఎరువులను క్రమ పద్ధతిలో రైతులకు అందించాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బోనాల పండుగలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు దంపతులు

– దేశ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకోలు



**గజ్వేల్ ప్రజాజ్యోతి జులై 13 :** ఊరువాడా జరుపుకునే పండుగ బోనాల పండుగ అని ఆషాడమాస బోనాల పండుగను పురస్కరించుకొని ఆదివారం నాడు భాగ్యనగరంలోని తుర్కయంజాల్ లోని కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు పుష దంపతులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లి మైసమ్మ తల్లి అన్నారు. అమ్మ వారి ఆశీస్సులు అందరిపై ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతు సంతోషంగా ఉ ండాలని కోరారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

– తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**మార్కూక్ జులై 11(ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామంలో ఆదివారం రోజున ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు పంపిణీ చేయడం జరిగింది. పాములపర్తి గ్రామానికి చెందిన ఉప్పరి సత్యనారాయణకు 28500 రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందజేసిన తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్.



# స్వేరో నెట్వర్క్ నూతన జిల్లా కమిటీ ఎన్నిక

**సిద్దిపేట ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా లోని స్వేరో నెట్వర్క్ నూతన కమిటీ ఆదివారం రోజు ఎన్నిక .ఈ సందర్భంగా స్వేరో రాష్ట్ర నాయకులు బుర్ర సురేష్ కుమార్, నూతన జిల్లా అధ్యక్షులు చిన్ని కృష్ణ మాట్లాడుతూ స్వేరో అంటే అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవం విలువలను పెంపొందించుకోవడానికి సామాజిక పట్ల అత్యున్నత సామాజిక వర్గ సేవలు యొక్క ఉద్దేశ్యతోనే ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా కమిటీని ప్రకటించుకోవడం జరిగిందని సూచించారు. జిల్లా ఇన్చార్జి కోదారు. స్వామి,ఉ పాధ్యక్షులు గుడవెల్లి. గణేష్ , చిలుముల. మోహన్, వెలుల. మహేష్, ప్రధాన కార్యదర్శి ,మహేందర్ కోశాధికారి భరత్ తేజ, సంయుక్త కార్యదర్శి చెప్యాల.శ్రీనివాస్ ,అంజయ్య ,రాకేష్, అధికార ప్రతినిధి మహంకాళి గణేష్, సభ్యులు పాల్గొన్నారు.

# సిద్దిపేట రజక సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** సిద్దిపేట రజక సంఘం గౌరవ అధ్యక్షులుగా భూంపల్లి రాజలింగం, భూంపల్లి కనకరాజు ఎన్నికయ్యారు. ఆదివారం సిద్దిపేటలో రజక సంఘం పట్టణ కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా భూంపల్లి లింగస్వామి, ఉ పాధ్యక్షుడిగా చెవిటి శ్యామ్, కార్యదర్శి కోడూరి మల్లికార్జున్, సహాయక కార్యదర్శిగా నారాయణరావుపేట నరేష్,కోశాధికారి అంతగిరి పోచయ్య, డైరెక్టర్లు భూంపల్లి చందు, అల్లీపురం మల్లేశం, చిట్టపురం భిక్షపతి, బోనగిరి శ్రీనివాస్, భూంపల్లి శ్రీహరి, మీడియా అడ్వైజర్ చెవిటి సంతోష్ ఎన్నికయ్యారు. అనంతరం నూతన ఎన్నికైన కార్యవర్గాన్ని నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు భూంపల్లి లింగస్వామి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలుపుతూ సంఘ అభివృద్ధి, సామాజిక సంక్షేమ దిశగా సంఘ సభ్యులతో కలిసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. ఇప్పటికే ఆగిపోయిన కార్యక్రమాలను తిరిగి ప్రారంభించి, సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి శ్రీనివాస్, చెవిటి రాజు, బోనగిరి కనకయ్య, కానిగంటి అంజయ్య, బోనగిరి నందం కోడూరి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ




**కొండపాక, జూలై 13 :** సీఎంఆర్ఎఫ్ పథకాన్ని నిరుపేదలు సద్వినియోగం చేసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్ అన్నారు. కొండపాక మండలం దుద్దెడ గ్రామంలో లబ్ధిదారులకు ఆదివారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుద్దెడ గ్రామానికి చెందిన కోడెల యాదగిరికి 60 వేలు, కూరాటి రాజుకు 55వేలు, జక్కుల బాలయ్యలకు 14 వేల ఐదు వందల రూపాయల చెక్కులను అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు చిక్కుదుబాను, ఎస్సీ సెల్ అధ్యక్షులు కెమ్మసారం శ్యామ్, విద్యార్థి నాయకులు గాదగోని రాకేష్ గౌడ్, కోడెల నరేష్, పిట్ల సంతోష్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

మేకల కనకయ్య ముదిరాజ్



**మర్కూక్ జులై 11(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామానికి చెందిన బొద్దు చిన్న లక్ష్మి నర్సయ్య అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మర్కూక్ మండల్ బి ఆర్ ఎస్ బి సి సెల్ అధ్యక్షుడు మేకల కనకయ్య ముదిరాజ్ ఆదివారం రోజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితోపాటు పాములపర్తి బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్ మేకల దేవిద్ పిట్ల ప్రశాంత్ బైకని వెంకటేష్ తదితరులు ఉన్నారు.

## ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి



**నందిగామ, జూలై 13 (ప్రజా జ్యోతి) :** షాద్ నగర్ పట్టణంలోని మహబూబ్ నగర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ ను మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిట్నెస్ ఉంటేనే శారీరకంగా దృఢంగా ఆరోగ్యంగా ఉంటామని అన్నారు. ఫిట్నెస్ వల్ల శారీరక బలమే కాకుండా మానసిక, బావోద్వేగా ఆరోగ్యాన్ని కూడా పొందవచ్చని అన్నారు. ప్రతి ఒక్కరికి ఫిట్నెస్ ఎంతో అవసరం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, బస్వం, మాజీ జెడ్పిటిసి శ్యామ్ సుందర్ రెడ్డి, సాయి కృష్ణ, రాజేందర్ రెడ్డి, మురళి మోహన్, శేఖర్ గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాయామంతోనే సంపూర్ణ ఆరోగ్యం ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

**– ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవం**

**– ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**నందిగామ, జూలై 13(ప్రజాజ్యోతి) :** ప్రతి ఒక్కరు ఆరోగ్యవంతంగా ఉండాలంటే వ్యాయామాని వారి యొక్క దినచర్యలో భాగంగా అలవర్చుకోవాలని, వ్యాయామంతో ఆరోగ్యాని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం మహబూబ్ నగర్ రోడ్డులో గుండు మహేష్,ఉదయ్ లు ఏర్పాటు చేసిన ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై ఆల్ఫా జిమ్ ప్రారంభహోత్సవంలో పాల్గొని ఆల్ఫా ఫిట్నెస్ సెంటర్ జిమ్ యాజమాన్యాని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఎమ్మెల్సి నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సుధీర్,మధు మరియు యాజమాన్యంతో పాటు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ మేళాను నిరుద్యోగులందరు సద్వినియోగం చేసుకోవాలి

**– అందరికి అన్ని రంగాలలో అవకాశాలు కల్పస్తుంది హైదరాబాద్ నగరం**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :** సనాతన ఎంట్రప్రెన్యూర్ అసోసియేషన్ (ఎస్ఈఏ) ఆధ్వర్యంలో యువజన విభాగం వారు 'యువ ధ్వని 2025 ఉద్యోగ మేళా 'హైటెక్ సిటీ లోని సైబర్ గార్డెన్స్ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ అధికార ప్రతినిధి, శ్రీరంగం ఫౌండేషన్ చైర్మన్, ఎస్ఈఏ జాతీయ అధ్యక్షులు డా.సత్యం శ్రీరంగం హాజరయ్యారు. 40 కంపనీల ప్రతినిధులు స్టాల్స్ ను ఏర్పాటు చేసారు. ఈ ఉద్యోగ మేళాకు దాదాపు 1500 మంది నిరుద్యోగులు హాజరయ్యారు. అన్ని స్టాల్స్ ను పరిశీలించి వివిధ కంపనీల ప్రతినిధులతో మాట్లాడి, ప్రోత్సహించి కొంతమందికి ఉద్యోగాలలో అవకాశం వచ్చినవారికి నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమమంలో సీ వ్యవస్థాపకులు ముళ్లపూడి అమ్రిత్, యువజన విభాగంప్రధాన కార్యదర్శి గౌతమ్ వలివేటి, యువ ధ్వని ప్రతినిధులు యామిని కాళీమాత, చంద్ర కాళీమాత, పవన్ తివారి, సత్య రాయప్రోలు, చంద్ర మౌళి, ప్రసన్న హరి, శరన్ కందాల, ఎస్ఈఏ సభ్యులు, యువజన విభాగం, వివిధ కంపెనీల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆల్విన్ కాలనీలో ఘనంగా బోనాల పండుగ

**హాజరైన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజాజ్యోతి) :** బోనాల పండుగ సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని తులసి నగర్, ఉజ్జయిని మహంకాళి నగర్‌లో నిర్వహించిన బోనాల ఉత్సవాలకు ముఖ్య అతిధిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అమ్మవారి దేవాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్ గౌడ్, మల్లేష్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బోనాల సంబురాలు కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, జూలై 13 (ప్రజాజ్యోతి) :** ఆషాఢ మాసం అమ్మవారి బోనాల సంబురాలు అంబరాన్నంటాయి. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ కాలనీ లోని శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయంలో బోనాల పండుగను పురస్కరించుకుని ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, టెంపుల్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ కళ్యాణం, బోనాల ఉత్సవంలో పాల్గొన్న శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులయ్యారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ మెయిన్ రోడ్డు వద్ద గల శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ప్రజలంతా ఆయురా రోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో వెదజిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.బోనాల పండుగను ప్రశాంతత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మా, డాకయ్య గౌడ్,గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, కే ఎన్ రాములు,శ్రీకాంత్ దేవులపల్లి, తంబి, సైదులుయాదవ్, మహేందర్, దినేష్, ప్రభాకర్, సురేష్, సలీం, సాయి, ఆదర్శ్ నగర్ ఎల్లమ్మ టెంపుల్ కమిటీ మెంబర్స్, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## జావీద్ ఆటో మెకానిక్ షాపును ప్రారంభించిన నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లాల్ మహ్మద్,



**ధారూర్ జూలై 13 (ప్రజా జ్యోతి) :** గ్రామానికి చెందిన మహ్మద్ జావీద్ చిన్ననాటి నుండి మెకానిక్ రంగంలో మంచి అనుభవం ఉంది.దింతో గ్రామంలో స్వంతంగా షాపు ఏర్పాటు చేశారు.ఆదివారం వికారాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ లాల్ మహ్మద్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో యువ నాయకులు వడ్డే ఎల్లప్ప,ఆటో డ్రైవర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలు నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయం

**టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు**



**కుత్బుల్లాపూర్, జులై 13 (ప్రజాజ్యోతి) :** నిరుపేదల నివసించే చోట ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం అభినందనీయమని కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్.కె వలి అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ పరిధిలో గల కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీలో రామ్ రాజ్ హాస్పిటల్ నిర్వాహకులు డా.ధనుంజయ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గునియా, షుగర్, థైరాయిడ్, టిబి, చర్మ వ్యాధులు, కాలేయ సమస్యలు, రక్తపోటు, తలనొప్పి, రక్తహీనత, చాతులనొప్పి, అజీర్ణ సమస్యలు, మూత్రంలో మంట, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, పీడియాట్రిక్స్, ఫల్మోనాలజీ, అనస్తీసియా, గ్యాస్ట్రో ఎంటరాలజీ, నెఫ్రాలజీ, మోటాలజీ, డెర్మటాలజీ, డయాలసిస్, ఆర్థోపెడిక్, గైనకాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, ఇఎన్టి, ప్లాస్టిక్ సర్జరీ, జనరల్ సర్జరీ, ఫిజియోథెరపీ వంటి టెస్టులను నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా కైసర్ నగర్ టు బిహెచ్కె సొసైటీ అధ్యక్షుడు సాదుల వేణు, జనరల్ సెక్రెటరీ ఎస్.కె వలి మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరూ వైద్యులు చెప్పిన విధంగా పాటించి వారి వారి ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి జనరల్ చెకప్ చేపించుకోవాలని, అలా చేపించుకోవడం వలన శరీరంలో ఏఏ వ్యాధులు ఉన్నాయో బయటపడతాయని, వాటి వలన త్వరగా చికిత్స చేయించుకోవచ్చని అన్నారు. వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి ఒకరు తమ తమ ఇండ్లలో తడి చెత్తను పొడి చెత్తను వేరువేరుగా ఉంచి చెత్తబుట్టలో వేయాలని తద్వారా ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డా. సౌజన్య, ఆర్తి, నరేష్, టు బిహెచ్కె సొసైటీ క్యాషియర్ యాదగిరి, కైసర్ నగర్ మహిళా మండలి అధ్యక్షురాలు జె సరిత యాదవ్, సాజిద్, ఖయ్యూం, రాజేష్, సయ్యద్ షఫీ, హర్ష తదితరులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు తాగి మరణించిన, చికిత్స తీసుకుంటున్న కుటుంబాలను పరమర్శించిన సిపిఐఎం మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్



**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి ప్రాంతంలోని హైదర్ నగర్‌లోని షంషిగూడ కల్లు కంపౌండ్ లో కల్తీ కల్లు తాగి ఇప్పటి వరకు 09 మంది మరణించారు. కొంతమంది చికిత్స తీసుకుంటున్నారు. వారి కుటుంబాలను సీపీఎం పార్టీ కూకట్ పల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం పార్టీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్, కూకట్ పల్లి మండల కార్యదర్శి ఎం. శంకర్ లు పాల్గొని కుటుంబాలను పరామర్శించారు. వాళ్ళ మాట్లాడుతు మృతుల కుటుంబాలను ఆదుకోవాలని, ప్రయివేట్ హాస్పిటల్ లలో వైద్యం తీసుకుంటున్న బాధితులకు ఉచితంగా మెరుగైన వైద్యం అదించాలని అన్నారు. ఈ డిమాండ్స్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిస్కారం చెయ్యాలి అన్నారు.

1. కల్తీ కల్లు బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి
2. కల్తీ కల్లు తాగి మరణించిన కుటుంబాలకు కోటి రూపాయలు కల్లు కంపౌండ్ యాజమాన్యం లేదా ప్రభుత్వం ఇవ్వాలి.
3. కల్తీ కల్లు కలిసిన కంపౌండ్ మూడు కంపౌండ్ యాజమాన్యల పై హత్య నేరం కింద కేసు లు నమోదు చెయ్యాలి
4. ఎక్సైజ్ అధికారులపై చర్యలు తీసుకోవాలి
5. తెలంగాణ రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్తీ కల్లు లేకుండా చర్యలు తీసుకోవాలి %ఇ% ఎక్సైజ్ అధికారులు ప్రతిరోజు రెండు పూటలా తనిఖీలు చేయాలి. లేని పక్షం లో బాధితులను సమీకరించి వారికి న్యాయం జరిగే వరకు పోరాటాలు ఉధృతం చేస్తాం అని రాష్ట్ర ప్రభుత్వం నీ హెచ్చరించారు.

# నొప్పుల నివారణకు కప్పింగ్ (హిజామ) థెరపీ...

**షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ చే అన్వర్ హుసైన్ ఆధ్వర్యంలో హిజామ క్యాంప్**









**పరిగి, జులై 13 (ప్రజాజ్యోతి) :** సాంప్రదాయకంగా, హిజామా కండరాల నొప్పి, శ్వాసకోశ సమస్యలు, జీర్ణ రుగ్మతలు చర్మ సమస్యలతో సహా 94 ఆరోగ్య పరిస్థితులకు చికిత్స చేస్తుందని డాక్టర్ ఫసిహ్ అల్ తన్వీర్ అన్నారు. షబ్బీర్ టూర్స్ అండ్ ట్రావెల్స్ చే అన్వర్ హుసైన్ ఆధ్వర్యంలో ఆదివారం పరిగి పట్టణంలోని అప్నా ఈ బైక్ ఎలక్ట్రిక్ బైక్ షోరూమ్ లో అల్ తౌహీద్ క్లినిక్ డాక్టర్ల సమక్షంలో హిజామ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా షబ్బీర్ టూల్స్ అండ్ ట్రావెల్స్ వ్యాపార భాగస్వామి అన్వర్ హుసైన్ మాట్లాడుతూ ఆధునిక వైద్యం హిజామా చికిత్స శరీరంలో నొప్పి, వాపును తగ్గించడం, రక్త ప్రసరణను మెరుగుపరచడం తోపాటు రోగనిరోధక శక్తిని పెంచడంగా గుర్తిస్తుందని అన్నారు. అదేవిధంగా డాక్టర్ ఫసిహ్ అల్ తన్వీర్ మాట్లాడుతూ నొప్పుల నివారణకు కప్పింగ్ థెరపీ వెన్నునొప్పి, మెడ నొప్పి, కండరాల నొప్పి ఇతర రకాల నొప్పులను తగ్గించడంలో సహాయపడుతుందని, రక్త ప్రసరణ మెరుగుదలకు కప్పింగ్ థెరపీ రక్త ప్రవాహాన్ని పెంచుతుందని అన్నారు. ఇది కణజాలాలకు పోషకాలను అందించడంలో వ్యర్థాలను తొలగించడంలో సహాయపడుతుందని, కండరాల విశ్రాంతి కొరకు ఇది కండరాల దృఢత్వాన్ని తగ్గించడంలో కదలికను మెరుగుపరచడంలో సహాయపడుతుంది తెలిపారు. శోథ నివారణలో కప్పింగ్ థెరపీ శోథను తగ్గించడానికి సహాయపడుతుంది, ఇది అనేక ఆరోగ్య పరిస్థితులకు మూలం కావచ్చు అని అన్నారు. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో కప్పింగ్ థెరపీ రోగనిరోధక వ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుందని, ఒత్తిడి తగ్గింపులో ఇది ఒత్తిడి ఆందోళనను తగ్గించడానికి కూడా ఉపయోగపడుతుందని అన్నారు. కప్పింగ్ థెరపీ యొక్క ఇతర ఉపయోగాలు తెలపుతూ తలనొప్పి మైగ్రేన్ చికిత్స, శ్వాసకోశ సమస్యల చికిత్స, జీర్ణ సమస్యల చికిత్స, చర్మ సంబంధిత సమస్యల చికిత్స హిజమ లో వుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అఫ్జల్ హుసైన్, అస్గర్ హుసైన్, అబ్దుల్ బషీర్, నబి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మైసమ్మ బోనాలు

**– శివసత్తుల పూలకాలు పోతురాజుల విన్యాసాలు**





**ధారూర్ జులై 09 (ప్రజా జ్యోతి) :** ఊరుని పంటలను పశువులను ప్రజలను చల్లంగా చూడు మైసమ్మ తల్లి అని బోనాలను సమర్పించారు. మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గ్రామ దేవత మైసమ్మ కు బోనం మెతారు. ఆదివారం గ్రామంలో ప్రతి ఇంటి నుండి బోనం తయారు చేసుకొని మహిళలు ప్రధాన వీధులలో డప్పు వాయిద్యాల మధ్య శివసత్తుల పూనకాలు పోతురాజుల విన్యాసాలు యువకుల కేరింతలా మధ్య బోనాలను ఊరేగించారు. గ్రామస్తులంతా మైసమ్మ తల్లి ఆలయానికి చేరుకొని అమ్మవారికి బోనాలను సమర్పించి వర్షాలు బాగా కురిపించి సుఖ సంతోషాలతో ఉండేలా చూడాలని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి మొక్కులు మొక్కుకున్నారు.ఈ కార్యక్రమంలో ధారూర్ ఎస్ఐ అనిత,గుడి కమిటీ సభ్యులు మాదరి యాదప్ప,వడ్డే ఎల్లప్ప,గొల్ల కనకప్ప.దర్జీ రాజు జంగం దశరథం,గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మహిళలు పాటలు పడుతూ బతుకమ్మ ఆడారు.

## ఘనంగా జరిగిన కట్టమీద మైసమ్మ తల్లికి బోనాలు

**దౌల్తాబాద్ జులై, 13(ప్రజాజ్యోతి) :** దౌల్తాబాద్ మండలంలోని అల్లాపూర్ గ్రామంలో కట్టమీద మైసమ్మ తల్లి అమ్మవారికి ఆషాడ మాస బోనాలను ఘనంగా నిర్వహించిన గ్రామస్తులు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలందరూ ఉదయాన్నే ఇంటి ముందు కల్లాపి చల్లుకొని రకరకాల





నైవేద్యాలతో అమ్మవారికి బోనపు కడవను ఎత్తుకొని ఆటపాటలతో ఊరేగింపుగా కుల మతాల భేదాలు లేకుండా బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. కట్టమీద మైసమ్మ తల్లికి ఒక ప్రత్యేకత ఉంది. గ్రామం మీదుగా ఎవరు వెళ్లిన మైసమ్మ తల్లి దేవాలయం పక్కనుండే వెళ్లాలి అలా వెళ్లే మార్గమధ్యంలో అమ్మవారి ఆశీర్వాదం తీసుకొని వెళ్తే కచ్చితంగా ఆ పని నెరవేరుతుందని ఆ గ్రామస్తుల అపారమైన నమ్మకం. అందుకనే ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో గత నాలుగు సంవత్సరాలుగా బోనాల పండుగ గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా నిర్వహిస్తూనారు.

## మహాలక్ష్మి అంశ బొడ్రాయి పండగ

**– నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారు**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**





**కూకట్ పల్లి, జులై 13 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడలో యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ శీతలంబ బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమానికి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామంలో అరిష్టం ఏర్పడినప్పుడు, కలరా, మశూచి లాంటి వ్యాధులు ఆ ఊర్లోకి ప్రవేశించకుండా గ్రామస్థులు బొడ్రాయి ప్రతిష్ట చేస్తారని, దీనిని మహాలక్ష్మి అంశగా భావిస్తారని ఈ బొడ్రాయి ప్రతిష్టిస్తే ఆ గ్రామానికే చలువ చేకూరుస్తుందని అన్నారు. నూతనంగా ప్రతిష్టించిన బొడ్రాయి ఆధ్యాత్మిక కార్యక్రమాలకు గ్రామదేవతకు ప్రతినిధిగా భావిస్తారని, ఇది గ్రామానికి ధ్వజస్తంభం లాంటిదని, ఈ బొడ్రాయి ప్రతిష్టించే ఆ గ్రామంలోని ప్రజలకు శుభం చేకూరుతుందని పేర్కొన్నారు. అలాగే పెళ్లిళ్లు చేసుకుని వెళ్లి వేరే చోట ఉండే ఇంటి ఆడపడుచులందరినీ పిలిపిస్తారని ఆడపడుచుల ఆశీస్సులు గ్రామానికి కూడా ఉంటాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యుగేందర్ రెడ్డి, బందీగా బాలనరసింహ, ఆకుల నరేందర్, శేఖర్ గజానంద్, ఇమ్ము, రాము గౌడ్, గ్రామ పెద్దలు, అసోసియేషన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయండి

**యాలాల్ జూలై 13 ప్రజా జ్యోతి :** కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంకా నరసింహులు అన్నారు. యాలాల మండల పరిధిలోని రాస్నంగ్రామంలో నేడు జరగబోయే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని విజయవంతం చేయాలని అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని సద్వినియోగం చేయాలని కోరుతున్నామన్నారు. మండల పరిధిలోని ప్రజలందరూ చేసే విధానం చేసుకొని తమ కంటి సమస్యలు దూరం చేసుకోవాలని అన్నారు. ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నమన్నారు.

## ఎంపీటీసీగా అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తా,

**– కొత్తగొల్ల రమేష్ యాదవ్,**



**ధారూర్ జులై 13(ప్రజాజ్యోతి) :** వచ్చే ఎంపీటీసీ ఎన్నికలలో గ్రామం నుండి అధికార పార్టీ నుండి నాగసముందర్ ఎంపీటీసీగా అవకాశం కలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని కొత్తగొల్ల రమేష్ యాదవ్, అన్నారు. స్వరాష్ట్రం తెలంగాణ ఏర్పాటైన తర్వాత 2019, స్థానిక సంస్థల ఎన్నికలలో గ్రామంలో ఆరో వార్డు మెంబర్ గా గెలిచి ఎంతో అభివృద్ధి చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.రాజకీయాలపై యువ నేత కొత్తగొల్ల రమేష్ కి మంచి అనుభవం ఉంది.మంచి విద్యావంతుడు ఎవరు పిలిచిన నేను ఉన్నానంటూ వెళ్లే మంచి మనస్తత్వం ఉన్న ఈ యువ నేతకు గ్రామ ప్రజలు అవకాశం ఇస్తే తప్పకుండా ఎంపిటిసిగా పోటీ చేస్తానని తెలిపారు.

## సిరి పిల్లల ఆసుపత్రి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

మల్లాపూర్ జూలై 13,(ప్రజాజ్యోతి:

మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్‌లో ఆదివారం మెట్‌పల్లికి చెందిన సిరి పిల్లల హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.పిల్లల ప్రత్యేక వైద్య నిపుణులు డాక్టర్ చిలుక చైతన్య 90 మంది పిల్లలకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చిలుక చైతన్య మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వల్ల



ప్రతి ఒక్కరూ అనారోగ్యం బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం చేయవద్దని సూచించారు. ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు పిల్లలకు వైద్య పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన డాక్టర్ చిలుక చైతన్యను వివిధ పార్టీల నాయకులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎల్లాల జలపతి రెడ్డి, మాజీ జడ్పీటీసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, పద్మశాలి మండల అధ్యక్షుడు అయ్యోరి దశరథం, వీడీసీ చైర్మన్ గంగరాజం, నాయకులు పూండ్ర శ్రీనివాస్ రెడ్డి, ముద్దం శరత్ గౌడ్, కోటగిరి ఆనంద్ గౌడ్, లవంగ శివ, సరికెల మహిపాల్, ముద్దం సత్యనారాయణ, ఆర్ఎంపీలు నరేందర్, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

### జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే

జగిత్యాల టౌన్,జులై 13,(ప్రజాజ్యోతి):

పదవ తరగతి వరకు ఒకే చోట విద్యనభ్యసించిన వారంతా దాదాపు 40 ఏళ్ల అనంతరం ఒకే చోట కలిసి ఒకరి యోగక్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. జగిత్యాల ఓల్డ్ హై స్కూల్ పాఠశాల లో 1985-1986 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం రోజున అంబారిపేట గ్రామంలో ని వెంకటేశ్వరా స్వామి ఆలయ సమీపంలో ఒకచోట40 సంవత్సరాలు తరువాత కలిసి



సంబరాలు జరుపుకున్నారు.పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆద్యంతం అలరించింది.సమ్మేళవిద్యార్థులంతా నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుని ఆనంద పరవశంతో గడిపారు. జ్ఞాపకాలు ఎప్పుడూ మధురస్మృతులే అన్నారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ, చదువుతో నేడు వివిధ స్థాయిల్లో స్థిరపడ్డామని అన్నారు.

## గౌతమ బుద్ధుడి విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న డాక్టర్ పేట భాస్కర్

కోరుట్ల జులై 13 ప్రజాజ్యోతి ప్రతినిధి

మహారాష్ట్ర హింగొలి జిల్లా బస్మత్ నియోజకవర్గ కేంద్రంలో అంగరంగవైభవంగా ఏర్పాటు చేసిన తథాగతుడు గౌతమి బుద్దిడి విగ్రహ ఆవిష్కరణలో అక్కడి నాయకుల ఆహ్వానం మేరకు తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్ అతిథిగా పాల్గొన్నారు. ఆదివారం బస్మత్ సిటిలో భారీ ఎత్తున జరిగిన విగ్రహ ఊరేగింపు ర్యాలీతో పాటు ప్రత్యేకంగా నెలకొల్పిన మందిరంలో బుద్ద విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న పేట భాస్కర్ మాట్లాడుతూ బుద్ధం చరణం గచ్చామి సంఘం చరణం గచ్చామి అంటు త్రికరణ శుద్ధి,



జీవ హింస చేయరాదు, సత్యం పలకాలని,అసత్యాన్ని ఆమడ దూరం పెట్టాలని మానవాళికి సమత మమతలు నేర్పిన మానవతా వాది గౌతమ బుద్ధుడు అని అందుకే మహానీయుడు బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ బౌద్ధాన్ని స్వీకరించారని ఆయన ఆశయాల కొనసాంగిపులో భాగంగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనడం అదృష్టంగా బావిస్తున్నానని పేట భాస్కర్ స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో బస్మత్ నియోజకవర్గ ఇంచార్జీ మాదవ్ మోరే, రాజు ఎంగ్డో, రాజలు సత్యనారాయణ, న్యాయవాది బెజ్జరపు ప్రేమ్ సాగర్,బొమ్మేన గోవింద్, తాళ్లపెల్లి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వాలి

జమ్మికుంట, జూలై13( ప్రజాజ్యోతి ):

కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. ఆదివారం వీణవంక మండలానికి చెందిన 19 మంది, ఇల్లందకుంట మండలానికి చెందిన 8 మంది లబ్ధిదారుల కళ్యాణ లక్ష్మి ప్రపోజల్స్ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం1లక్ష 116 రూపాయలతో తులం బంగారం ఈ 27 మందితో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు లబ్ధి పొందిన ప్రతి ఒక్కరికీ అందజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు...



# ఆక్రమణలకు గురి అవుతున్న వరద కాలువ భూమి

- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు
- ఇరు శాఖల సమన్వయ లోపం
- ఇరిగేషన్ శాఖలో ఆ మధ్యవర్తి ఎవరు ??

మల్యాల ,జూలై 13 ,ప్రజా జ్యోతి:

మల్యాల మండలంలోని సర్వపూర్, బల్వంతపూర్ ,ముత్యంపేట గ్రామ శివారులో గల వరద కాలువ భూమి ఆక్రమణలకు గురి అవుతూఉంది. స్థానికంగా ఉన్న క్రషర్ యజమాన్యం రాయిని క్రషర్లకు తరలించడంతో ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలంపై కొంతమంది అక్రమార్కుల కన్ను పడింది. దీంతో గత నెల రోజుల నుండి భూమిని చదును చేసే పనిలో ఆ అక్రమార్కులు ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే భవిష్యత్తులో ఏదైనా ప్రభుత్వ పథకాల అమలుకై భూమి అవసరం పడితే ఆ భూమిని తిరిగి ఇవ్వలేరని, చదును చేసుకొని పంట వేసుకున్న భూమిని ఎలా లాక్కుంటారని వారే ప్రశ్నిస్తారని గ్రామస్తులు వారి భావన వ్యక్తం చేస్తున్నారు . గత ప్రభుత్వం ప్రభుత్వ భూమి లో చెట్లు నాటడం వంటి కార్యక్రమాలను చేపట్టిందని అలా ప్రస్తుతం చదునుగా ఉన్న ప్రభుత్వ భూమిలో చెట్లు నాటించాలని గ్రామస్తులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు ప్రభుత్వ భూమిని కాపాడినట్లయితే భవిష్యత్ తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని గ్రామస్తులు తెలిపారు.

- చోద్యం చూస్తున్న సంబంధిత అధికారులు

వరద కాలువ భూమి ఆక్రమణలకు గురి అవుతున్న సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నట్లు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది. సమాచారం అందిన వెంటనే హడావిడిగా బయలుదేరి పని ఆపిన అధికారులు తరువాత అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. దీనినే అదునుగా భావించిన అక్రమార్కులు అధికారులు వచ్చి వెళ్లిన తర్వాత మళ్లీ పనులు ప్రారంభిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత వ్యక్తిని ప్రశ్నించగా అధికారులు వచ్చి పోతున్నారని, స్థలం ఖాళీగా ఉంటే ఏం వస్తుందని, అధికారుల తీరు మీకు తెలియనిది ఏముందని అనడం గమనార్హం.

- ఇరుశాఖల సమన్వయ లోపం

మండల రెవెన్యూ అలాగే ఇరిగేషన్ శాఖకు వరద కాలువ భూమి ఆక్రమణకు గురికాకుండా చూసుకుని బాధ్యత ఎంతగానో ఉంటుంది. కానీ ఇరుశాఖల సమన్వయ లోపం వల్ల కనబడిన భూమి నల్ల అక్రమార్కులు కబ్జా చేసుకుంటూ వెళుతున్నారు. వరద కాలువ భూమి కబ్జాకు గురి అవుతుందని ఎవరైనా సమాచారం అందించిన ఇరిగేషన్ శాఖ చూసుకుంటుందంటూ రెవెన్యూ శాఖ రెవెన్యూ శాఖ చూసుకుంటుందంటూ ఇరిగేషన్ శాఖ కాలం వెళ్లదీయడం వారి పని నిబద్ధతను చూచిస్తుంది. ఇట్టి విషయంపై ఇరిగేషన్ శాఖ అధికారులను ప్రశ్నించగా జీవో 188 ప్రకారము మండల రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి కబ్జాకు గురి అయినట్లయితే పంచనామా నిర్వహించి కబ్జా చేసిన వ్యక్తి నోటీసులు పంపించి తనపై కేసు నమోదు చేసే అధికారం ఎమ్మార్వోకు ఉంటుందని తెలిపారు. వరద కాలువ భూముల ఆక్రమణలపై రెవెన్యూ శాఖ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

- ఇరిగేషన్ శాఖలో ఆ మధ్యవర్తి ఎవరు?

వరద కాలువ భూ ఆక్రమణలకు అక్రమార్కులతో చేతులు కలిపిన ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ఒక వ్యక్తి కొంతమంది వ్యక్తులకు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ అధికారులను తాను చూసుకుంటానని భూమి చదును చేసుకోవాల్సిందిగా చూసిస్తున్నట్లు గ్రామాలలో జోరుగా చర్చ నడుస్తుంది. తాను అడిగిన మొత్తం చెల్లిస్తే అటువైపు ఏ అధికారి రాకుండా చూసుకుంటాడనే నమ్మకాన్ని కలిగిస్తున్నట్లు సమాచారం. ఆ వ్యక్తి ఎవరు? ఇరిగేషన్ శాఖలో ఏ హోదాలో ఉన్నాడు? తనపై గతంలో ఏవైనా ఫిర్యాదులు వచ్చాయా? అనే కోణంలో వరద కాలువ భూమిని కబ్జా చేసిన వ్యక్తులను గట్టి విచారిస్తే బయటపడే అవకాశం ఉన్నట్లు గ్రామస్తులు తెలిపారు. అట్టి వ్యక్తిని గుర్తించి కబ్జా చేసిన సహకరించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## ఈ దేశంలో స్వేచ్ఛా వాయువుని ఇచ్చిన మహనీయుడు ప్రపంచ మేధావి డా. బి. ఆర్ అంబేద్కర్ స్మరించుకోవడం అదృష్టం

### ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు.

జగిత్యాల టౌన్,జూలై 13,(ప్రజాజ్యోతి)

ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం లో భాగంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్దగల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ పాత్రికేయులు టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ద్యావర సంజీవరాజు మాట్లాడుతూ.డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహనీయుడిని ప్రతినిత్యం స్మరించుకోవడం చాలా గొప్ప నిర్ణయం. డా బాబాసాహెబ్ అంబేద్కర్ భూమిని జాతి చేయాలి అని చెప్పారు, అందరికి ఓటు హక్కు ఇచ్చారు, మహిళా స్వతంత్ర ప్రదాత, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సృష్టికర్త, కార్మిక హక్కుల ప్రధాత ఇలా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ లేకుండా మనిషికి స్వేచ్ఛ జీవిగా బ్రతికేవారు కాదు. అంబేద్కర్ ఒక వర్గానికి చెందిన వారు కారు, భారత దేశం లో ఉన్న సబండ వర్గాలకి చెందిన వారు. డా.బాబాసాహెబ్ తప్ప భారత దేశానికి ఏ ఒకరు కూడా ఇలాంటి అద్భుతమైన రాజ్యాంగాని రచించలేకపోయేవారనీ ప్రపంచ మేధావి అయినా డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 18 డిగ్రీలు చదివి, ప్రపంచంలో ఉన్న 60 దేశాల రాజ్యాంగాలు చదివి మన భారతదేశా పరిస్థితులకు అనుగుణంగా భారత రాజ్యాంగాని లింకించడం వల్లనే ఈరోజు భారత దేశం శాశ్యశాలమంగా ఉంది అని తెలియజేసారు.ప్రతివారం ఇలా భారత రాజ్యాంగ పీఠిక పై ప్రమాణ స్వీకారం చేయించటం భారత రాజ్యాంగ స్పూర్తిని ప్రజలలోకి తీసుకెళ్లడమే అని తెలియజేసారు.జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్ ఎడ్యుకేషన్ సొసైటీ స్థాపించి నేటికీ 80 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా ఆ సంస్థ ముఖ్య ఉదేశ్యం తెలియజేసారు. 1945న పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీని స్థాపించాడు. 'పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ లక్ష్యం కేవలం విద్యను ఇవ్వడమే కాదు, మేధో, నైతిక, సామాజిక ప్రజాస్వామ్యాన్ని ప్రోత్సహించే పద్ధతి. నేడు పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ మహారాష్ట్రలోని ప్రీమియర్ ఎడ్యుకేషనల్ సొసైటీలో ఒకటి, నాణ్యమైన విద్యను అందించే సేవను అందించడానికి కట్టుబడి ఉందనీ సమాజం పట్ల తన నిబద్ధతను కొనసాగించడానికి విద్య, శిక్షణ, పరిశోధనల ద్వారా గ్రామీణ ప్రజానీకానికి సామాజిక పరివర్తన మరియు అభ్యున్నతి కోసం సమాజం తన దృక్పథంతో పనిచేస్తోందనీ, అర్హులైన విద్యార్థులకు స్కాలర్షిప్లను అందజేస్తుందనీ, తద్వారా వారు వారి కలలను వాస్తవంలోకి మార్చగలరనీ, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ టీమ్ స్పిరిట్తో, అంకితభావంతో, చిత్తశుద్ధితో, ఉత్సాహంతో మనల్ని, సమాజాన్ని మొత్తంగా నిర్మించుకోవడానికి అధిక అర్హత కలిగిన అధ్యాపకుల బృందం సహాయంతో పని చేస్తోందనీ, పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ అవసరమైన దానికంటే ఎక్కువ ఇవ్వడం, నిర్వచించిన నిబంధనలకు మించి రాణించడం, అన్ని అంచనాలకు మించి విజయం సాధించడంపై నమ్మకం ఉంచుతుందనీ, జీవితకాలంలో మేధో వికాసాన్ని కొనసాగించడానికి, మారుతున్న సమాజ అవసరాలకు దోహదపడేలా విద్య శిక్షణ సాధనలను విద్యార్థులు అందించారనీ, డా.బాబాసాహెబ్ అంబేద్కర్ పీపుల్స్ ఎడ్యుకేషన్ సొసైటీ 12 విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలను నడుపుతోందనీ, వీటిలో 6 ముంబై విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్నాయి, 5 డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మరాత్వాడా విశ్వవిద్యాలయానికి మరియు ఒకటి పూణే విశ్వవిద్యాలయానికి విశ్వవిద్యాలయ విద్యను అందిస్తున్నాయనీ, 30,000 మంది విద్యార్థులు వీరిలో 15 వేలకు పైగా అండర్ ప్రివిజెడ్ తరగతులకు చెందినవారు. ఇవి కాకుండా, సొసైటీ అనేక ఉన్నత పాఠశాలలు, డిప్లొమా ఇన్స్టిట్యూట్స్ మరియు హాస్టళ్ళను నడుపుతుందనీ సాధారణంగా పేద ప్రజలకు విద్యను అందించడానికి, ముఖ్యంగా భారతీయ జనాభాలోని ఎస్సీ, ఎస్టీ, ఓబిసి బలహీనమైన వర్గాలకు సొసైటీ ఒక శక్తివంతమైన మర్రి చెట్టులా వ్యాపించిందనీ, అనేక రకాల విద్యాసంస్థలు దాని లో ఉన్నాయనీ, ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమం లో నల్ల శ్యామ్, ద్యావర సంజీవరాజు, మేనేని రవిందర్ రావు, రాగం రమేష్, రేగుంట శ్రీనివాస్, నక్క విజయ్, పిప్పరి శ్రీనివాస్, కొప్పుల శ్రీధర్, వేముల కృష్ణకుమార్, మాకు రాజలింగం, ఆనంతుల కాంతారావు, ఖాజా నాయిామొద్దీన్, మాణిక్యం గంగాధర్, ప్రవీణ్, తక్కళ్ళ దేవయ్య, ఎడిటర్, పులి నర్సయ్య, బయ్య శాంతయ్య, బత్తుల రాజేందర్, జవ్వాజి శంకరయ్య, మద్దెల ఆనందరాజు, పల్లె రవి,కమలాకర్, లక్ష్మీరాజాం సంకె మహేష్, దాసరి లచ్చన్న, బొల్లం ప్రభాకర్, తూమ్ వెంకటేష్, బొట్ల విజయ్ రతన్, తోట జగన్, నర్ర రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## న్యాయ వ్యవస్థ పట్ల ప్రజా విశ్వాసం సంరక్షణకు కృషి చేయాలి

- రాష్ట్ర హై కోర్టు జడ్జి & పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్
- ప్రతి పౌరుడికి అందుబాటులో న్యాయ వ్యవస్థ
- పెండింగ్ కేసులు పరిష్కారానికి అందరూ సహకరించాలి
- ఓదెల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర హైకోర్టు జడ్జి

ఓదెల/పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూలై -13:

న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సంరక్షించే దిశగా మనమంతా కృషి చేయాలని రాష్ట్ర హై కోర్టు జడ్జి %ౘ% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ అన్నారు.ఆదివారం ఓదెల మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవిష్కరించేందుకు రాష్ట్ర హై కోర్టు జడ్జి %ౘ% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్, హై కోర్టు జడ్జిలు ఎన్.వి. శ్రావణ్ కుమార్, ఈ.వి.వేణు గోపాల్ , జే. శ్రీనివాస్ రావు లతో కలిసి విచ్చేశారు. రాష్ట్ర హైకోర్టు జడ్జిలకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీతా కుంచాల, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జా, సుల్తానాబాద్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఎం.తిరుపతి రెడ్డిలు స్వాగతం పలకగా, పండితులు వేదమంత్రాల మధ్య పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర హైకోర్టు జడ్జి జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ప్రారంభించి సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. రాష్ట్ర హై కోర్టు జడ్జి %ౘ% పెద్దపెల్లి జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ కే. లక్ష్మణ్ మాట్లాడుతూ, ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు ఏర్పడటం చారిత్రాత్మిక అంశమని, దీని వల్ల ప్రజల సమీపంలో న్యాయం అందే అవకాశాలు మెరుగవుతాయని అన్నారు. పెద్దపల్లి జిల్లాలోని అన్ని కోర్టుల పరిధిలో అనేక కేసులు పెండింగ్ లో ఉన్నాయని, న్యాయవ్యవస్థలో ఉన్న పెండింగ్ కేసుల పరిష్కారానికి మౌలిక వసతుల మెరుగుదల, నూతన కోర్టుల ఏర్పాటు వంటి చర్యలు తీసుకుంటున్నామని , న్యాయవాదులు, ప్రజలు సైతం సహకరించాలని ఆయన కోరారు. న్యాయ వ్యవస్థలో రూల్ ఆఫ్ లా అందరికీ సమానంగా అమలు కావాలని, సమాజంలోని ప్రతి పౌరునికి, వెనుకబడిన వర్గాల ప్రజలకు సమాంతరంగా న్యాయ సేవలు తప్పనిసరిగా అందాలని తెలిపారు. న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఉన్న నమ్మకాన్ని నిలబెట్టుకునే దిశగా మనమంతా సమిష్టిగా పనిచేయాలని, కోర్టులో న్యాయవాదులు, జడ్జిల ప్రవర్తన మార్గదర్శకాలు మేరకు మర్యాద పూర్వకంగా ఉండాలని ఆయన సూచించారు.ఓదెల మండలంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు భవనాన్ని తయారు చేసేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అధికార యంత్రానికి హై కోర్టు జడ్జి అభినందనలు తెలిపారు. అనంతరం స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా బార్ అసోసియేషన్ సభ్యులు రాష్ట్ర హైకోర్టు హైకోర్టు జడ్జి లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అందరూ న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది, జిల్లాలోని అందరు బార్ అసోసియేషన్ సభ్యులు, డిసిపి కరుణాకర్, ఆర్డీవో గంగయ్య, తహసిల్దార్ ధీరజ్, ప్రజా ప్రతినిధులు, న్యాయాధికారులు, న్యాయవాదులు, పోలీస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## తదియ పర్వదినం పురస్కరించుకొని ప్రత్యేక పల్లకి సేవ

జగిత్యాల టౌన్,జులై 13, (ప్రజాజ్యోతి)

ఆదివారం (భానువాసరే ) ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, తదియ పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ.సూర్య భగవానుని విశిష్టత



ఆదివారం %-% సూర్య భగవానుని ప్రత్యేక దినం ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, మరియు ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియజి పర్వదినం పురస్కరించుకొని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగ వానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. యిట్టి కార్యక్రమములో పాల్గొన్న ఫౌండర్ %ౘ%ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, మేనేజింగ్ ట్రస్టి గట్టు రాజేందర్, ఆర్గనైసింగ్ సెక్రటరీ వోడ్నాల శ్రీనివాస, ధర్మకర్త భారతాల రాజసాగర్ శ్రీధర్, పెద్ది శ్రీనివాస్, రాజేష్, సత్యనారయణ, శ్రీనివాస్, సంతోష్, ప్రవీణ్,రమేష్,అర్చకులు చిలకముక్కు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలు కురవాలని శ్రీ లలితా సహస్రనామ పారాయణం

జమ్మికుంట, జూలై13 ( ప్రజాజ్యోతి ):

వర్షాలు సకాలంలో కురవాలని జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ లలిత సహస్రనామ పారాయణం చేశారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం మూడు గంటల వరకు అన్నపూర్ణ దేవికి 15 సార్లు పారాయణం చేసినట్లు ఆలయ అర్చకులు వేణుగోపాల్ శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి, భవానీ భజన మండలి భక్తులు,మహిళలు





పాల్గొన్నారు.. పారాయణం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు ఆలయ నిర్వాహకులు అందజేశారు.

## గడ్డి మందు తాగి యువకుడి ఆత్మహత్య

చొప్పదండి, జూలై 13 ( ప్రజా జ్యోతి):

బలవంతంగా విడాకులు ఇవ్వాలని తన భార్య, బంధువులు బెదిరిస్తూ తప్పుడు కేసులు బనాయిస్తున్నారని ఆవేదన వెలిబుచ్చుతూ సెల్ఫీ తీసుకొని ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నారు. చొప్పదండికి చెందిన కడారి శ్రావణ్ కుమార్ (34) తన భార్య ,బంధువులు విడాకుల కోసం వేధిస్తున్నారని ఈనెల 7న గడ్డి మందు తాగాడు. పోలీసులతో కలిసి అక్రమ కేసులు పెట్టిస్తున్నారని ఆవేదనతో సెల్ఫీ తీసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేయడంతో ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కందాళ

నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి :

పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్రెడ్డి ఆదివారం పలు గ్రామాలలో పర్యటించి పలువురును పరామర్శించారు. ఆరెగూడెం, గువ్వలగూడెం గ్రామాలలో ఇటీవల మృతి చెందిన




పలు కుటుంబాలను పరామర్శించి వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పలువురు కార్యకర్తలను కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, షేక్ హుస్సేన్. శాఖమూరి సతీష్, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, లింగం యలమంద, దాసరి ఉదయ్. మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం.

నేలకొండపల్లి, జూలై 13 ప్రజా జ్యోతి:

కాంగ్రెస్ తోనే బీసీలకు న్యాయం జరుగుతుందని మండల కాంగ్రెస్ నాయకులు మారగాని అంజయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు... బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కట్టుబడి హామీ అమలు చేస్తుందని అన్నారు. మండలం, జిల్లా, రాష్ట్రం యూనిట్ల గా బీసీ రిజర్వేషన్ చేసేందుకు ప్రభుత్వం ఆర్టినెన్స్ తీసుకరానున్నదని అన్నారు. బీసీలకు ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటుందని అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వలన బీసీలకు అన్ని అవకాశాలు వస్తాయని అన్నారు. ప్రభుత్వం నిర్ణయం ను స్వాగతిస్తూ చేపట్టనున్న సంబురాలలో నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ కు భారీ మెజార్టీ అందించాలని కోరారు.



## గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలి

నేలకొండపల్లి, జులై 13 ప్రజా జ్యోతి:

క్రీడలలో యువత గ్రామీణ స్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు ఎదగాలని కాంగ్రెస్ గిరిజన విభాగం జిల్లా నాయకులు ధీరావత్ రాధాకృష్ణమూర్తి సూచించారు. మండలం లోని



మంగాపురంతండా లో మంత్రి శ్రీనివాసరెడ్డి క్రికెట్ కిట్ లను ఆదివారం క్రీడాకారులకు అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు... కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడలకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. క్రీడాకారులను వెలికి తీసేందుకు మంత్రి శ్రీనివాసరెడ్డి గ్రామాలలో క్రీడల నిర్వహణ కు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. వారిలో దాగి ఉన్న క్రీడా స్ఫూర్తిని గుర్తించి ప్రోత్సాహిస్తున్నారని అన్నారు. యువత చెడు మార్గాల వైపు పయనించకుండా క్రీడల వైపు దూసుకెళ్లాలని సూచించారు. క్రీడాకారులు గా మంచి గుర్తింపు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూక్యా సీత్యానాయక్, గోబ్రియా, ధీరావత్ రాధాకృష్ణమూర్తి,కోటేశ్వరరావు, భూక్యా చీనా తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:

పట్టణంలోని 14 నెంబర్ బస్తిలోని మొహాల్ల నెంబర్ 16 పాఠశాలలో 1982లో 7వ తరగతి విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం అపూర్వ సమ్మేళనం నిర్వహించారు. అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 43 ఏళ్ల తర్వాత స్నేహితులు ఒకే వేదికపై కలిసి సంతోషంగా గడిపారు. ముందుగా తమకు విద్య నేర్పిన గురువులు, తమతో పాటు చదువుకోని మృతి చెందిన తోటి స్నేహితులకు సంతాపం తెలిపారు.



## పంచాయతీ కార్మికులే పల్లెల ప్రగతికి పట్టు గొమ్మలు.

### సమస్యల పరిష్కారానికి పోరాటాల శరణ్యం.. జాజిరి శ్రీనివాస్.

సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి).

చెమటోడ్చి శ్రమించే శ్రామికవర్గం తమ సమస్యల పరిష్కారం కోసం పాలకుల



విధానాలపై, కార్పోరేట్ శక్తులపై పోరాటాలు చేయడమే శరణ్యమని అప్పుడే సమస్యలు పరిష్కారం చేసుకొని హక్కులను రక్షించుకోవచ్చని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటి సభ్యులు జాజిరి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం పట్టణంలోని విశ్వశాంతి పాఠశాలలో వనపర్తి మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సీఐటీయూ అనుబంధ తెలంగాణా గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల జనరల్ బాడీ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు నిరంతరం నిర్వహిస్తున్న పోరాటాల ఫలితంగానే,గ్రామ పంచాయతీ కార్మికుల 04 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ గ్రామ పంచాయతీ కార్మికుల డ్యూటీ చార్ట్ లో పొందుపరిచిన మల్టీ పర్పస్ విధానాన్ని ఎత్తి వేసి పనిలో వున్న వారందరిని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర గడుస్తున్న అమలు చేయకపోవడం దుర్మార్గమని అన్నారు.పంచాయతీలలో పాలకవర్గాలు మారినా పనిలో ఉన్న పాత వారినే కొనసాగించాలని,అధికారుల వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సింగపోగు రమణ,నునుగొండ చెన్నారావు,లంకా మారేష్,గార్లపాటి విజయమ్మ, భయ్యా రమేష్,భాస్కరరావు,ప్రభాకర్,వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కువ్వారపు లక్ష్మణ్,మారేశ్వరరావు, కేసపోగు కామేశ్వరరావు, రావు,ప్రజానాట్యమండలి నాయకులు ఐనంపూడి సనందనరావు,కండె సత్యం,భాస్కర్, కొండ వెంకటేశ్వరరావు,ఎండి అన్వర్ లతో పాటు 11 గ్రామాలకు చెందిన 36 మంది గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాల

- **శ్రీకాంతా చారి తల్లి కాసోజు శంకరమ్మ**
- **ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ (టీ యూజేఏసీ) రాష్ట్ర నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. హైద్రాబాద్ లోని అసెంబ్లీ ఎదుట ఉన్న అమర వీరుల స్థూపం వద్ద నూతన కమిటీతో తెలంగాణ ఉ ద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల సోమయ్య ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కమిటీకి గౌరవ సలహాదారులుగా తెలంగాణ సీనియర్ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్, తొలి అమరుడు శ్రీకాంతా చారి తల్లి కసోజు శంకరమ్మ, అన్వర్ పటేల్ లను సలహాదారులుగా నియమించారు. ఈ రాష్ట్ర కమిటీ ఛైర్మెన్ గా సుల్తాన్ యాదగిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బత్తుల సోమయ్య, మరొక ప్రధాన కార్యదర్శిగా సంగిశెట్టి క్రిస్టాఫర్,వర్కింగ్ ప్రెసిడెంట్ గా సయ్యద్ రసీద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఆర్.రాజేంద్రప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ గా పాలకుర్తి కృష్ణ, కోయ వెంకట నారాయణ, తునికిపాటి చారి,అన్నిజిల్లాల నుంచి మరో పది మందిని ఎన్నుకున్నారు. మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలిగా కోతి మాధవి రెడ్డి, సాంస్కృతిక విభాగం రాష్ట్ర అధ్యక్షుడిగా డోలక్ యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా షేక్ పక్రుద్దీన్, కార్యదర్శులుగా అంబాల రామారావు, అంగిడి బిక్షం, కొత్త వెంకట రెడ్డి, ఉల్లంగి పద్మ,షేక్.అబ్జల్, ఉల్లోజు వెంకన్న, రామాంజనేయులు, జంపని అంజయ్య, బొల్లికొండ పాపయ్య,కుక్క సత్యం, వడిత్యా రాజేష్ నాయక్, చెరుకూరి శ్రీలక్ష్మి, కాలింగ్ గురువయ్య, మందడి వెంకటేశ్వర్లు,కుర్రి ముత్తయ్య తదితరులను రాష్ట్ర కమిటీకి తీసుకున్నారు.అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల సోమయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో వీరులు బలయ్యారని, ప్రాణత్యాగాలు పాలకులకు కానరావడం లేదా అని అన్నారు.చేతికందిన బిడ్డలు ప్రాణాలు కోల్పోయి.. దిక్కులేని స్థితిలో ఉ న్న తల్లిదండ్రులకు పట్టెడు మెతుకులు దొరకడం లేదనీ సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టిన స్వతంత్ర



సమరయోధులను సత్కరించుకున్న దేశం మనదని,స్వరాష్ట్ర సాధన కోసం చేసిన ప్రాణ త్యాగాలు సరిపోవా అని సాధించుకున్న తెలంగాణలో కూడా ఇంకా ప్రాణ త్యాగాలు చేయాలా అని ప్రశ్నించారు. కత్తి మనవాడి చేతిలో ఉ ంటది కానీ ఆంధ్రా వాడు వచ్చి పొడిచిపోతాడు అన్న చందంగా మిగులు బడ్జెట్ ఉన్న మన రాష్ట్రాన్ని కేసీఆర్ ఆగం చేసిండని, కాళేశ్వరం సంగతి కూడా అంతే జరిగిందని, డబ్బు మనదైతే.., ఆంధ్రా కాంట్రాక్టర్ వచ్చి మొత్తం కూలిపోయేలా కట్టి పోయారని సోమయ్య ఆరోపించారు. కెసిఆర్ పైన వచ్చిన వ్యతిరేకత కారణంగా కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే.., రేవంత్ రెడ్డి వచ్చి తెలంగాణ తల్లి విగ్రహం రూపురేఖలను మార్చేశారని,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ముక్కలు చెక్కలు చేశారని,రానున్నరోజుల్లో ముసి సుందరీకరణ కోసం చేయనున్న పనులను ఆంధ్రా కాంట్రాక్టర్లకు ఇచ్చి ఆగం చేయదని గ్యారంటీ ఉందా? అని బత్తుల సోమయ్య ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా.., తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. పక్కనే ఉన్న జార• ండ్ రాష్ట్రంలో పోరాడిన కుటుంబాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేశారని, స్వరాష్ట్రం సాధించుకుని 12 ఏళ్లు కావస్తున్నా ఉద్యమకారుల కన్నీళ్లు తుడిచిన పాపాన పోలేదని సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు.అమరవీరుల తల్లిదండ్రుల ఆక్రందన పాలకులకు వినిపించడం లేదా? అని ప్రశ్నించారు. మేము మీ ఆస్థులేమన్నా అడుగుతున్నామా మా హక్కులే కదా అడిగేది అని బత్తుల అన్నారు.మీరు వృథా చేస్తున్న ప్రజాధనంతో పోల్చుకుంటే.. మాకు కేటాయించాల్సిన బడ్జెట్ ఎంత అని అన్నారు. ఉద్యమ కారులంటే ఎంత చులకనగా చూస్తున్నారని,గడ్డిపోచల్లా తీసిపారేయకండని గడ్డిపోచలన్నీ ఏకమైతే.. ఏం జరుగుతుందో చూపిస్తామని ఈ సందర్భంగా సోమయ్య హెచ్చరించారు.సామరస్యంగా,సౌమ్యంగా అడుగుతున్నాం.ఇప్పటికైనా ఓ ప్రకటన చేయాలని, ఇప్పటిదాకా సంయమనం పాటించామని, తెలంగాణ ప్రజల ఓపిక నశిస్తే ఏమి జరిగిందో ఎలా తిరుగుబాటు చేశారో.. ఒక్కసారి గుర్తు చేసుకోవాలని బత్తుల సోమయ్యా హితవుపలికారు.

## బోనమెత్తిన శివశక్తి దండు సారయ్య

ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:

నిత్యం ప్రజా సేవలో ఉంటూ వారికి కష్టం వస్తే నేనున్నానని అండగా ఉండే పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీ 13వ వార్డుకు చెందిన శివశక్తి దండు సారయ్య (సారిక) ఆదివారం సికింద్రాబాద్ మహంకాళి అమ్మ వారికి తొలి భోనం సమర్పించారు. ప్రతి ఏటా మొదటి సారి శివశక్తి దండు సారయ్య (సారిక) బోనమెత్తడం జరుగుతుంది. ఇల్లందు పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆ అమ్మవారిని మొక్కుకున్నట్లు శివశక్తి దండు సారయ్య (సారిక) తెలిపారు.



## సంజీవ్ నాయక్ ను కలిసిన బిఆర్ఎస్ శ్రేణులు



ఇల్లందు, జులై 13, ప్రజాజ్యోతి:

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు భూక్యా సంజీవ్ ను కోదాడలోని ఆయన స్వగృహంలో ఆదివారం ఇల్లందు బిఆర్ఎస్ శ్రేణులు కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలు, త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల గురించి బిఆర్ఎస్ శ్రేణులు చర్చించారు. రానున్న ఎన్నికల్లో కేసీఆర్ నాయకత్వంలో ఇల్లందు నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ శ్రేణులకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానని సంజీవ్ నాయక్ తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ నభి, లలిత్ కుమార్ పాసి, చీమల సత్యనారాయణ, నారపాక వసంత్, సన రాజేష్, ఇమ్రాన్, ఉపేందర్, సుందరగిరిజన శ్రీను, రఫీ, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.



## సోమిరెడ్డి ను పరామర్శించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి,జూలై13(ప్రజా జ్యోతి).

వేంసూరు మండల పరిధిలోని వెంకటాపురం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత,జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి ఇటీవల పాము కాటుకు గురై,అనారోగ్యం పాలయ్యారు. విషయం



తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి ఆయనను పరామర్శించి ధైర్యంగా ఉండాలని వాళ్లు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,చల్లగుళ్ళ నరసింహారావు, వెల్ది జగన్మోహన్ రావు,తక్కెళ్లపాటి శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

## గడపగడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు అందాలి... ఎమ్మెల్యే రాగమయి.

సత్తుపల్లి జూలై13(ప్రజా జ్యోతి).

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పడి రెండు సంవత్సరాలు దగ్గర పడుతుండటంతో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం ముఖ్య నాయకులకు పలు సలహాలు,సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి పట్టణ స్థాయి వరకు గడపగడపకు సంక్షేమం పథకం అందేలా చర్యలు చేపట్టాలని, సంక్షేమ పథకం అందని వారికి



కచ్చితంగా అందించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని, గ్రామంలో ఎంతమందికి ఎన్ని సంక్షేమ పథకాలు అందుతున్నాయో, వివరాలు తీసుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి పథకం ప్రతి ఒక్కరికి వివరించాలని అన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలు ఉ ంటే నా దృష్టికి గాని, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చి పూర్తిగా పరిష్కరించాలని తెలియజేశారు. సోమవారం నుండి మూడు రోజుల్లో గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీలు వేసుకొని ఆ కమిటీ వివరాలను స్థానిక శాసన సభ్యులు లేదా రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ తెలియజే యాలని అన్నారు. ఈ విషయాలను మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గరుండి పరిశీలించాలని కోరారు.

## శ్రావణ నక్షత్రం సందర్భంగా శ్రీ బాలాజీ ఆలయంలో సుదర్శన హెూమం ఘనంగా

అన్నపురెడ్డిపల్లి, జూలై 13, ప్రజా జ్యోతి:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఆదివారం శ్రావణ నక్షత్రము సందర్భంగా భక్తిశ్రద్ధలతో సుదర్శన హెూమం నిర్వహించారు. ఆలయ మేనేజర్ పి.వి. రమణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ పుణ్యకార్యక్రమంలో ఆలయ పురోహితులు





ధార్మిక విధానాల మేరకు హెూమం నిర్వహించారు.

శ్రావణ నక్షత్రము ప్రతి నెలలో ఒకసారి వస్తుండటంతో, స్వామివారి జన్మనక్షత్రంగా భావించే ఈ సందర్భంగా ప్రతినెలా ఆలయంలో సుదర్శన హెూమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. హెూమ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. స్వామివారి దర్శనంతో పాటు హెూమ దర్శనం కలగడంతో భక్తులు ఆనందోత్సాహాలతో పాల్గొన్నారు.

అంతటితో ముగించకుండా, అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ప్రాంగణమంతా ధూపధూపాల వాసనలతో, వేదఘోషలతో పవిత్రత చిమ్మింది. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని పుణ్యఫలాన్ని పొందారు.

# ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు..

మొదటిపేజీ తరువాయి..

ఏం సంబంధం..? మీకు మాకు ఏమైనా కంచం పొత్తా అంటూ మల్లన్న వ్యాఖ్యానించారు. మేం రిజర్వేషన్లు అమలు చేస్తుంటే.. మీరు పండగచేసుకోవడం ఏంటో అర్థం కావడంలేదంటూ మల్లన్న ప్రసంగించారు. ఎమ్మెల్సీ మల్లన్న వ్యాఖ్యలపై భగ్గుమన్న జాగృతి శ్రేణులు.. ఆయన ఆఫీస్‌పై దాడి చేశారు. దీంతో ఆ ప్రాంతంలో హైటెన్షన్ కొనసాగుతోంది. కాగా మహిళలను అవమానించేలా మాట్లాడిన తీన్మార్ మల్లన్నను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళా




నాయకులు డిమాండ్ చేశారు. “బీసీ బిడ్డ అని ఏది పడితే అది మాట్లాడితే కుదరదు. మీరు మాట్లాడిన ఆవేశంలోనే ప్రజలు మీ ఆఫీసుకు వచ్చారు. కానీ మీరు గన్‌మెన్‌తో కాల్పులు జరిపించారు. ఇది ఎంతమాత్రం సరికాదు. ఒక ఆడపిల్లను లక్ష్యంగా చేసి ఈ స్థాయిలో మాట్లాడకూడదు. ఇది ప్రజాస్వామ్యం,” అని వారు మండిపడ్డారు.

ఈ నేపథ్యంలో %మీాజ% కవిత మీడియాతో మాట్లాడుతూ “తెలంగాణ జాగృతిలో బీసీ ఉద్యమాలకు మేము కృషి చేశాం. ఇప్పుడు నన్ను టార్గెట్ చేయడం వెనుక ఏదో కుట్ర ఉంది. మల్లన్న చేసిన వ్యాఖ్యలు పూర్తిగా బాధాకరమైనవి. రేపు మేము ఉమెన్స్ కమిషన్‌ను కలవబోతున్నాం. మల్లన్నను వెంటనే సస్పెండ్ చేయాలి. ప్రజాస్వామ్యంలో అలా ఎవరు మాట్లాడినా మేము ఊరుకోం. మల్లన్నను వ్యక్తిగతంగా నేను ఎప్పుడూ టార్గెట్ చేయలేదు. కానీ ఆయన మాత్రం నన్ను తిట్టడానికి ప్రయత్నిస్తున్నారు. ఆడబిడ్డలను గౌరవించడం నేర్చుకోవాలి. ఎవరి దెబ్బలు వెనుక ఎవరు ఉన్నారో స్పష్టంగా తెలుస్తోంది” అని విమర్శలు గుప్పించారు. శాసన మండలి చైర్మన్‌ను కలసి మల్లన్నను సస్పెండ్ చేయాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు.

## ప్లాస్టిక్ వద్దు.. పేపర్ బ్యాగే ముద్దు

భూమిలో త్వరగా కరిగిపోయే పేపర్ బ్యాగ్‌ల పేరు మీద ఓ దినోత్సవాన్ని జరిపే పరిస్థితులు ఈ రోజుల్లో ఉన్నాయి. కారణం కాలుష్యం. ఇందుకు సంబంధించి కొన్ని కఠిన వాస్తవాలు తెలుసుకోవాలి. ప్రతి సంవత్సరం జులై 12న ప్రపంచ దేశాలన్నీ పేపర్ బ్యాగ్ దినోత్సవాన్ని జరుపు తున్నాయి. తెల్లారితే చాలు... మనం ఏ షాపుకి వెళ్లినా... కూరగాయల కోసం, టిఫిన్ల కోసం వెళ్లినా ..ప్లాస్టిక్ లేదా పాలిథిన్ కవర్లలోనే ఐటెమ్స్ ఇస్తుంటారు. వాడి పారేశాక... అవి భూమిలో కరగవు. కొన్ని వేలు, లక్షల సంవత్సరాలు కరగకుండా అలాగే ఉంటాయి. ఫలితంగా సముద్రాలు, నదులు, డ్రైనేజీల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు పెరిగిపోతున్నాయి. చివరకు సముద్రాల్లో చేపల కంటే ప్లాస్టిక్ కవర్లే ఎక్కువనే రోజులు వచ్చేలా ఉ



న్నాయి. ఈ పాలిథిన్ కవర్ల బదులు మనమే పేపర్ బ్యాగులు వాడితే బాగుంటుందనే ప్రచారం మొదలైంది. వీటి వల్ల పర్యావరణానికి కాలుష్యం పెద్దగా ఉండదు. పైగా... ఇవి భూమిలో త్వరగా కరిగిపోతాయి. ప్రతి సంవత్సరం ఈ రోజున స్కూళ్లు, కాలేజీలు, యూనివర్శిటీల్లో పేపర్ బ్యాగుల వాడకం పై అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తారు. అలాగే




పాలిథిన్ కవర్ల వల్ల కలిగే నష్టాలను వివరిస్తారు. అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రజలను పేపర్ బ్యాగులు వాడమని ప్రోత్సహిస్తాయి. ఇందుకోసం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తాయి.అమెరికాకి చెందిన ఫ్రాన్సిస్ వోల్లే మొదటిసారి పేపర్ బ్యాగ్ యంత్రాన్ని తయారుచేశారు. ఓ రకమైన కలపతో ఈ బ్యాగులను తయారుచేస్తారు. 1871లో మార్గరెట్ నైట్... మరో యంత్రం చేశారు. అది ఫ్లాట్ బాటమ్ పేపర్ బ్యాగ్స్ తయారుచేసింది. ఆమెను గ్రాసరీ బ్యాగ్ మాతృమూర్తిగా పిలుస్తారు. ఇలా కాలక్రమంలో రకరకాల యంత్రాలు వచ్చి... మంచి పేపర్ బ్యాగులు తయారవుతున్నాయి.పేపర్ బ్యాగులు పర్యావరణానికి హాని చెయ్యవు. వీటిని వాడటం చాలా ఈజీ. వీటిలో ప్యాకింగ్ తేలిగ్గానే ఉంటుంది. ఇవి చూసేందుకు చాలా అందంగా ఉంటాయి. ఇవి భూమిలో విష వ్యర్థాలను వదలవు. వీటిని వాడేశాక... న్యూస్ పేపర్లు, మేగజైన్లు, పుస్తకాలుగా రీసైక్లింగ్ చెయ్యవచ్చు.గతేడాది 2022 నాటికి యూజ్ అండ్ త్రో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలంటూ 2017లో ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ ఆచరణలో అది అమలు కావడం లేదు. మన దగ్గర మార్కెట్‌లోకి వస్తున్న ప్లాస్టిక్‌లో 80 శాతం తిరిగి సముద్రంలోకి చేరుతుంది. ప్లాస్టిక్ నియంత్రణ, డిస్పోజల్‌కు సరైన పద్ధతులు అమలు చేయకపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతోంది.

# ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు..

మొదటిపేజీ తరువాయి..

మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర ఆబ్కారీ, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి- జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర సమాచార సాంకేతిక, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ - ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి, కనీస వేతన బోర్డు చైర్మన్ జనక్ ప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రుల ఏర్పాటు, నవీకరణ కార్యక్రమాలను చేపట్టింది. ఇందులో భాగంగా లక్షెట్టిపేట మండల కేంద్రంలో 8 కోట్ల 50 లక్షల రూపాయల ప్రభుత్వ నిధి, 1 కోటి రూపాయల సింగరేణి నిధులతో సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించడం కొరకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.లక్షెట్టిపేట మండల కేంద్రంలో 10 కోట్ల 20 లక్షల రూపాయల సి.ఎస్.ఆర్., డి.ఎం.ఎఫ్.టి. నిధులతో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఏర్పాటు చేశాం. తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాం. డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి నూతన మెనూ ఖచ్చితంగా అమలు చేస్తూ విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాం. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ఉపాధ్యాయుల నియామకం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నాం.మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తున్నాం. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం రెబ్బెనపల్లి గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా మహిళలకు చేయూతనిస్తూ దండేపల్లి మండలం అందుగులపేట (వెల్గనూర్) గ్రామంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 3 కోట్ల రూపాయల వ్యయంతో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేశాం. 90 శాతం బ్యాంకు రుణం, 10 శాతం గ్రామ సంఘాల వాటాతో రోజుకు సుమారు 4 వేల 500 నుండి 5 వేల యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి జరిగి సంవత్సరానికి దాదాపు 51 లక్షల రూపాయల రాబడి వస్తుంది. నర్సింగాపూర్ గ్రామంలో 1 కోటి 63 లక్షల రూపాయల సి. ఎస్. ఆర్. నిధులతో 2/200 కి.మీ. నుండి 3/100 కి. మీ. కొరకు 900 మీటర్ల మేర సి.సి. రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. 80 లక్షల రూపాయల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో 4 గ్రామపంచాయతీ భవనాలు, 48 లక్షల రూపాయలతో 4 అంగన్వాడి భవనాల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని తెలిపారు. లక్షెట్టిపేట మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 1 కోటి రూపాయలతో ఎస్.సి.ఎస్.డి.ఎఫ్. క్రింద సి. సి. రోడ్లు, మురుగు కాలువల నిర్మాణం చేపట్టారు. హాజీపూర్ మండలం చిన్న గోపాల్ పూర్, ర్యాలీ గ్రామాలలో 2 కోట్ల 50 లక్షల రూపాయల ఎస్.టి.ఎస్.డి.ఎఫ్., ఎస్.సి.ఎస్.డి.ఎఫ్ నిధులతో నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వేంపల్లి, పోచంపహాడ్ శివారులలో 212 ఎకరాల భూమి విస్తీర్ణంలో 30 కోట్ల రపాయల వ్యయంతో అత్యాధునిక సదుపాయాలతో ఐ. టి./ ఇండస్ట్రియల్ పార్క్ ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల బలోపేతానికి ప్రభుత్వం కృషి చేస్తుందని, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని లక్ష్యంగా ఆర్థిక అభివృద్ధి కోసం సంవత్సరానికి 20వేల కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణంగా అందించేందుకు చర్యలు తీసుకుంటాం. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు అందించామని తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆర్. టి. సి. బస్సులు నడిపించేందుకు 600 బస్సుల ప్రతిపాదనలో 150 బస్సులను ఇవ్వడం జరిగిందని, త్వరలో 450 బస్సులను ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెరటి కోళ్ల పెంపకం, పాల డైరీ, పెట్రోలు బంకుల నిర్వహణ, మహిళా శక్తి భవనాల ఏర్పాటు, చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా 70 లక్షల రైతు కుటుంబాలకు రైతు భరోసా క్రింద 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల పెట్టుబడి సహాయం అందించామని భట్టి విక్రమార్క అన్నారు. 21 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేయడంతో పాటు పంట నష్టపరిహారం అందించాం. 29 లక్షల పంప్ సెట్లను 17 వేల కట్ల రూపాయలతో ఏర్పాటు చేశామన్నారు. 93 లక్షల కుటుంబాలకు సన్న బియ్యం అందించడం జరిగిందని, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని 10 లక్షల రూపాయలకు పెంచినట్లు తెలిపారు.అర్హులైన లబ్ధిదారులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను 22 వేల 500 కోట్ల రూపాయలతో లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందిస్తున్నాం. పేదింటి ఆడపిల్లల వివాహానికి కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ పథకం ద్వారా డబ్బులు ఇస్తున్నట్లు తెలిపారు. ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి మొదలు పెడతామని, రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కొరకు ఆర్థిక చేయూత అందిస్తాం.. ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా 6 లక్షల 70 వేల ఎకరాలకు సోలార్ పంపుసెట్లను అమర్చుతున్నాం. ప్రజల కోసమే ప్రతి రూపాయి ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ నెల 12వ తేదీ నుండి 20వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని తెలిపారు.జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. లక్షెట్టిపేట మండల కేంద్రంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలలను ప్రారంభించాం, ప్రారంభించిన అతి తక్కువ కాలంలో విద్యార్థుల సంఖ్య రెట్టింపు అయిందని తెలిపారు. విద్యారంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రైవేట్ పాఠశాలల నుండి విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థిక చేయూతను అందించేందుకు ఇందిరా మహిళా శక్తి సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం, ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు కొరకు హాజీపూర్ మండలం వేంపల్లి లో భూ సేకరణ ప్రక్రియ పూర్తి చేసి పార్క్ ఏర్పాటుకు శంకుస్థాపన చేయడం జిల్లా అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని అన్నారు.జిల్లాలోని 863 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 80 కోట్ల రూపాయల చెక్కులు అందజేశారు. 8 మంది ప్రమాద బీమా లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 10 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. రుణ బీమా సంబంధించి 73 లక్షల 37 వేల రూపాయలను 83 మంది సభ్యులకు అందజేశారు. వడ్డీ లేని రుణాలు 8 వేల 750 మందికి 17 కోట్ల 78 లక్షల రూపాయలు ఇచ్చామని తెలిపారు.

అనంతరం హాజీపూర్ మండలం వేంపల్లి గ్రామ శివారులో 212 ఎకరాలలో 30 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ఇండస్ట్రియల్ పార్క్, ఆటోనగర్ ఏర్పాటు కొరకు భూమి పూజ నిర్వహించారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు ద్వారా రాబోయే రోజులలో 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని, పెద్ద మొత్తంలో పరిశ్రమలు ఏర్పాటు అవుతాయని తెలిపారు. అటవీ శాఖ సంబంధించిన నూతన వాహనాలను ప్రారంభించి వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు.






## భారత్‌లో మరో ‘బ్రహ్మోస్’ పరీక్షా కేంద్రం

మొదటిపేజీ తరువాయి..

ఆయన ఆవిష్కరించారు.భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చంద్రభాను గుప్తా కీలక పాత్ర పోషించారని రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. అధికారం అంటే పదవులు, హోదాలు మాత్రమే కాదని, బాధ్యత, త్యాగం, ప్రజా ప్రయోజనాల పరిరక్షణ అందులో కీలక భాగాలనే సందేశాన్ని ఇచ్చేలా చంద్రభాను గుప్తా జీవించారని కొనియాడారు. రాజకీయ విభేదాలు ఉండొచ్చు కానీ, శత్రుత్వాలు ఉండొద్దనే గొప్ప సందేశాన్ని ఆయన అందించారని రక్షణమంత్రి పేర్కొన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి పెద్ద రాష్ట్రానికి మూడుసార్లు సీఎంగా సేవలు అందించినా, జాతీయ ఎజెండాతోనే చంద్రభాను గుప్తా ముందుకు సాగారని గుర్తు చేశారు. ఈక్రమంలోనే 1963లో ‘కామరాజ్ ప్లాన్’ కారణంగా సీఎం పదవికి ఆయన రాజీనామా చేశారని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. ప్రజల మద్దతుతో సీఎం అయిన ఒక నేత, కేవలం




కొంతమంది అయిష్టత కారణంగా గద్దె దిగిపోవడం ఆనాడు ఎలా జరిగి ఉంటుందో మనం ఊహించుకోవచ్చన్నారు. సీనియర్ నేతలంతా మంత్రి పదవులను వదులుకొని, కాంగ్రెస్ పార్టీ బాధ్యతలను చేపట్టాలని 1963లో నెహ్రూకు మద్రాస్ మాజీ సీఎం కె.కామరాజ్ సిఫారసు చేశారు. దీన్నే ‘కామరాజ్ ప్లాన్’ అంటారు. దీనికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ) ఆనాడు ఆమోదముద్ర వేసింది. రెండు నెలల్లోనే కామరాజ్ ప్లాన్‌ను అమల్లోకి తెచ్చారు. ఇందులో భాగంగా ఆరు రాష్ట్రాల సీఎంలు, ఆరుగురు కేంద్ర మంత్రులు రాజీనామా చేశారు. ఆనాడు అకస్మాత్తుగా పదవులు కోల్పోయిన ఆరు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలలో చంద్రభాను గుప్తా ఒకరు. మరోవైపు 1963 అక్టోబరు 9న కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కామరాజ్ ఎన్నికయ్యారు.స్వాతంత్ర్య ఉద్యమ కాలం నాటి ‘కాకోరీ ఘటన’ శతాబ్ది ఉత్సవాలను లఖ్‌నవూలో ఘనంగా నిర్వహిస్తామని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ప్రకటించారు. లఖ్‌నవూకు సమీపంలోని కాకోరీ రైల్వే స్టేషన్‌లో ఆనాడు చోటుచేసుకున్న ఘటన నేటికీ అందరికీ గుర్తుందన్నారు. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల్లోనూ ఈ ఉత్సవాలను జరుపుతామని తెలిపారు. 1925 ఆగస్టు 9న కాకోరీ గ్రామం వద్ద ఓ రైలు నుంచి బ్రిటీష్ ప్రభుత్వపు నిధులను హిందుస్తాన్ రిపబ్లికన్ అసోసియేషన్ విప్లవ యోధులు స్వాధీనం చేసుకున్నారని ఆయన చెప్పారు. విప్లవ పోరాటానికి అవసరమైన ఆయుధాల కొనుగోలు కోసమే బ్రిటీష్ నిధులను ఆనాడు తీసుకున్నారన్నారు.









Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLI CATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A,